

19వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 01-03-2026 పేజీలు: 29


# పేదలకు ఒక న్యాయం... బడా బాబులకు మరో న్యాయమా?

● చివరి కౌన్సిల్ లో ఆసక్తికర చర్చ ● కేసులతో జీవీఎంసీ ఉక్కిరిబిక్కిరి ● 68 అజెండా అంశాలకు ఆమోదం ● పేదలపై పన్నుల పిడుగులు ● కార్పొరేటర్ల ఆగ్రహం - కేసులతో భారీ నష్టం ● నిర్మాణాలపై ఆరోపణలు ● పిపిపి, టిడిఆర్‌లపై సందేహాలు ● జీవీఎంసీ లో ఇదే చివరి కౌన్సిల్ సమావేశం





2

## ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ మైలురాయి

● ప్రకటనలకే పరిమితం కాకుండా పరిశ్రమల గ్రౌండింగ్ కు ప్రాధాన్యత ● బ్లూ జెట్ ద్వారా రూ.2,300 కోట్ల పెట్టుబడి, 2వేల మందికి ఉద్యోగాల కల్పన ● ఎకనామిక్ హబ్ గా ఉత్తరాంధ్ర ● దేశంలో ప్రముఖ ఔషధ తయారీ రాష్ట్రాలలో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దుతాం ● అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు శంస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్



4వ పేజీలో

## పేదలకు ఆసరా కూటమి ప్రభుత్వ ధ్యేయం

### : విజనగరంజిల్లా పర్యటనలో.. సీఎం

- అసెంబ్లీకి రారు ప్రతిపక్ష హోదా కావాలి - రాష్ట్రంలో రౌడీలకు చోటు లేదు

5 లో

## స్పోర్ట్స్ వద్దు.. టూర్ ముద్దు..!



2వ పేజీలో

# విశాఖ వన్‌టౌన్‌లో దారుణం?

3వ పేజీలో

★ ఓ కుటుంబంపై హత్యాయత్నం..! ★ నడి రోడ్డుపై కర్రలతో, రాళ్లతో దాడి - అర్ధరాత్రి అలజడి - అపారస్మారక స్థితిలో బాధితులు ★ కోమాలో మరొకరు



# పేదలకు ఒక న్యాయం... బడా బాబులకు మరో న్యాయమా?

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** (జీవీఎంసీ) ఆఖరి కౌన్సిల్ సమావేశం శనివారం ఉత్సాహభరితంగా జరిగింది. మేయర్ ్రావవశ్రీఖ ాతీఊఅఊఋఖయి ఘశీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై తీవ్ర చర్చ జరిగింది. ప్రధాన అజెండాలోని 37 అంశాలతో పాటు టేబుల్ అజెండాలో చేర్చిన 31 అంశాలు కలిపి మొత్తం 68 అంశాలను సభ ఆమోదించింది.

జీవీఎంసీలో రాజకీయ పెద్దలకు, బడా బాబులకు రాయితీలు ఇస్తూ పేదలపై మాత్రం నిబంధనల పేరుతో పన్నుల భారాన్ని మోపుతున్నారని పలువురు కార్పొరేటర్లు మండిపడ్డారు. స్టాండింగ్ కౌన్సిల్ పనితీరుపై జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## - కేసులతో భారీ నష్టం

టౌన్ ప్లానింగ్ విభాగంలోనే 1515 రిట్ పిటిషన్ కేసులు నమోదయ్యాయని, హైకోర్టులో 1306 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని సభ్యులు వెల్లడించారు. అనేక కేసుల్లో వకల్తాలు సకాలంలో వేయకపోవడం వల్ల జీవీఎంసీకి కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని విమర్శించారు. సరైన న్యాయ నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఫ్లోర్ లీడర్ ఏ.జే. స్టాలిన్ మాట్లాడుతూ జ్ఞానాపురంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యాజమాన్యం జీవీఎంసీకి రూ.5 కోట్లు చెల్లించకుండా కోర్టుకు వెళ్లిందని తెలిపారు. అలాగే సుబ్బలక్ష్మి కళ్యాణమండపం కేసు కారణంగా ఆదాయ నష్టం జరిగినట్లు చెప్పారు.

## - నిర్మాణాలపై ఆరోపణలు

ఇనార్బిట్ మాల్ నిర్మాణ అనుమతుల్లో లోసుగులు ఉన్నాయని, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ ప్రక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చాయి. బీచ్ రోడ్డులో వరుణ్ మల్టీప్లెక్స్ ఆసుపత్రికి వీఎల్టీ పన్ను లేకుండా 26 అంతస్తుల అనుమతి ఎలా ఇచ్చారంటూ ప్రశ్నలు లేవనెత్తారు. కూర్మన్నపాలెం ఎంవీవీ-ఎంకే ప్రాజెక్ట్‌లో నాలా పన్ను, ఇతర ఫీజుల వసూళ్లలో నిర్లక్ష్యం జరిగిందని పేర్కొన్నారు.

## - పిపిపి, టిడిఆర్‌లపై సందేహాలు

వేలంపేట మురికివాడ అభివృద్ధిలో 4 రెట్లు పేరుతో టిడిఆర్‌ల జారీపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. పిపిపి ముసుగులో విలువైన స్థలాలను ప్రైవేట్ సంస్థలకు కేటాయిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు.

## -కమిషనర్ వివరణ

కమిషనర్ వివరణ ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పట్టణ పురపాలక శాఖకు ఒకే ఎంఎస్పీ ఉండటంతో కేసుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ పెండింగ్ కేసులపై వేగవంతమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేసులు, ఫీజుల వసూళ్లలో అవకతవకలు, భూముల కబ్జాలు వంటి అంశాలపై తీవ్ర చర్చల నడుమ కౌన్సిల్ సమావేశం ముగిసింది. నగరాభివృద్ధి, ఆదాయ వనరుల పరిరక్షణ, పారదర్శక పరిపాలనపై దృష్టి సారించాలని సభ్యులు కోరారు.



# స్పోర్ట్స్ వద్దు.. టూర్ ముద్దు...!

**- మరో ట్రిప్ కావాలంటున్న మహిళా కార్పొరేటర్లు - కుదరదన్న మేయర్ పీలా - మేయర్ పోడియాన్ని చుట్టిముట్టి మహిళా సభ్యులు - అనంతరం కమిషనర్ చుట్టూ చేరి డిమాండ్ - ముగిసిన చివరి కౌన్సిల్ సమావేశం**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ చివరి కౌన్సిల్ సమావేశంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. పదవీ కాలం ముగుస్తుండడంతో మరో విలాసాల ట్రిప్‌కు తీసుకువెళ్లాలని పట్టుబట్టారు. మహిళలందరి కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ మీట్ పెట్టాలని నిర్ణయించినట్లు మేయర్ చెప్పగా.. వారు నిర్ద్వందంగా తిరస్కరించారు. తమకు ఏ స్పోర్ట్స్ మీట్ అవసరం లేదని.. టూర్‌కు తీసుకువెళ్లాలని మహిళా కార్పొరేటర్లందరూ ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. అది కుదరదని మేయర్ పీలా శ్రీనివాసరావు చెప్పడంతో.. అన్ని పార్టీల మహిళా సభ్యులందరూ ఏకమై మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. అలాగే కమిషనర్ కేతన్ గార్గ్ వద్దకు వెళ్లి కూడా పట్టుబట్టారు. దీంతో అక్కడున్న పురుష కార్పొరేటర్లు విస్తుపోయారు. జీవీఎంసీ పాలకవర్గ పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో చివరి కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన అజెండాలో 37, టేబుల్ అజెండాలో 30 అంశాలపై చర్చించారు. - ఆమోదముద్ర వేశారు.



## - మహిళా కార్పొరేటర్ల పట్టు

పాలకవర్గ సమయం ముగుస్తుండడంతో మూడు రోజుల పాటు స్పోర్ట్స్



మీట్ ఏర్పాటు అంశాన్ని టేబుల్ అజెండాలో చేర్చారు. ఇంతలో జీరో అవర్ నడుస్తుండగా.. ఐదేళ్లు తమకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు మహిళా కార్పొరేటర్లు ధన్యవాదాలు తెలుపుతున్న సమయంలో మేయర్ కల్పించుకున్నారు. త్వరలో జరిగే స్పోర్ట్స్ మీట్‌లో ధన్యవాదాలు తెలపవచ్చని, ప్రస్తుతం అజెండాపై చర్చించాలని కోరారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు మహిళా కార్పొరేటర్లు అందుకు తిరస్కరించారు. దీంతో నిన్న మొన్నటి వరకు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్న కూటమి, వైసీపీ మహిళా కార్పొరేటర్లు ఈ వ్యవహారంలో ఒక్కటయ్యారు. చిరునవ్వులు చిందిస్తూనే తమకు స్పోర్ట్స్ మీట్ వద్దని, విదేశాలకు టూర్ వేయాలని డిమాండ్ చేశారు. లే దంటే దేశంలో మంచి టూరిస్ట్ స్పాట్స్‌కి ట్రిప్ వేసేలా నిర్ణయం తీసుకోవాలని పట్టుబట్టారు. ఈ సమయంలో టూర్‌కు అవకాశం లేదని మేయర్ పీలా శ్రీనివాసరావు ససేమిరా అన్నారు. దీంతో అన్ని పార్టీల మహిళా కార్పొరేటర్లు మేయర్ పీలా శ్రీనివాస్ పోడియం చుట్టుముట్టారు. కమిషనర్ కేతన్ గార్గ్‌ను కూడా కలిసి స్పోర్ట్స్ మీట్ కాకుండా ట్రిప్ ప్లాన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఇతర కార్పొరేటర్లందరూ షాక్ అయ్యారు.

## - భర్తలకు ధన్యవాదాలు

జీవీఎంసీ పరిధిలో ఆయా వార్డుల్లో తమకు ఓట్లేసిన ప్రజల సంగతి అటుంచితే.. తాము ఈ హాల్‌లో ఇలా కూర్చోవడం.. పెద్దలు, చదువుకున్న వాళ్ళ ముందు ఇలా మాట్లాడే అవకాశం రావడం వెనుక తమ భర్తల సహకారం మరువలేనిదని కొనియాడుతూ వచ్చారు. దీంతో అందరూ కొద్దిసేపు నవ్వుకున్నారు. తొలుత 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత ఈ భర్తల ప్రస్తావన తెచ్చినప్పటికీ ఆ తర్వాత మాట్లాడిన ఒకరిద్దరు మహిళా కార్పొరేటర్లు కూడా తమ భర్తలకు ధన్యవాదాలంటూ ముగించారు. ఆ తర్వాత బాగోదనుకున్నారో ఏమో అందరికీ ధన్యవాదాలు అని కూడా చెప్పుకున్నారు.

# స్పోర్ట్స్ హబ్‌గా విశాఖ ఎమ్మెల్యే గంటా

**- కొమ్మాదిలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, దివ్యాంగుల స్టేడియం - తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గంటా**




**మధురవాడ, ఫిబ్రవరి 28,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కు విశేషమైన ప్రాధాన్యాన్ని ఇస్తోందని.. విశాఖను స్పోర్ట్స్ హబ్ గా తీర్చి దిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మధురవాడ ఏసీఏ - వీడీసీఏ స్టేడియంలో తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ను శనివారం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థులు, క్రీడాకారులకు ఇవ్వాలన్న నిర్వాహకుల ఆలోచనను అభినందించారు. మ్యాచ్ లు వీక్షించడానికి ఎలాంటి టికెట్ లేకుండా ఉచిత పాసులను ఇస్తున్నారన్నారు. సినీ, టీవీ నటుల టీంలు నాలుగు.. పోలీస్, బ్యూరోక్రాట్స్, ప్రజా ప్రతినిధుల టీంలు ఒక్కొక్కటి మొత్తం 7 టీంలు లీగ్ లో పాల్గొంటున్నాయని చెప్పారు. విశాఖ స్టేడియం మ్యాచ్ తర్వాతే ధోనీకి పాపులారిటీ పెరిగిందన్నారు. ప్రతిభ చూపించిన క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగం, ఇంటి స్థలం, నగదు ప్రోత్సాహకాలు అందజేయడంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని పేర్కొన్నారు. కొమ్మాదిలో 25 ఎకరాల్లో హైదరాబాద్ గచ్చిబౌలి వంటి ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ రానుందని.. దివ్యాంగుల ప్రత్యేక స్టేడియం కూడా ఆ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వివరించారు. ఆటగాళ్లను గంటా పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. క్రికెట్ ట్రోఫీని.. ఆటగాళ్ల జెర్సీ లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, శాప్ చైర్మన్ రవినాయుడు, సినీ హీరో శ్రీకాంత్, సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ, నిర్వాహకులు రాంబాబు, కాశీ, ఏసీపీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువతి ప్రాణాలు కాపాడిన త్రీటౌన్ పోలీసులు..

**- ఆవేదనలో యువతి బీచ్‌లో ఆత్మహత్యయత్నం**

**- రక్షించిన పోలీసులు, తల్లిదండ్రులకు అప్పగింత**



**విశాఖ క్రైం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** కుటుంబంలో జరిగిన చిన్న మాటామాటా ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో చూపించిన సంఘటన నగరంలో వెలుగుచూసింది. సమయానికి స్పందించిన పోలీసుల అప్రమత్తతతో ఓ యువతి ప్రాణాపాయం నుంచి బయటపడింది. మద్రిపాలెం జ్యోతినగర్‌కు చెందిన తలాడ దివ్య (27) ఏయూ లో దూరవిద్యలో బి.ఏ చదువుతోంది. కుటుంబ సభ్యులతో జరిగిన వాగ్వాదం అనంతరం తీవ్ర ఆవేదనకు గురైన ఆమె, ఉదయం సుమారు 10 గంటల సమయంలో బీచ్ రోడ్డులోని ఎంజిఎం పార్క్ వెనుక భాగంలో ఉన్న లైట్ హౌస్ బీచ్ వద్దకు వెళ్లింది. అక్కడి నుంచి తన తల్లికి ఆందోళన కలిగించే వీడియో పంపింది. దీనితో కంగారుపడిన ఆమె తల్లి వెంటనే ఎయిర్ పోర్టు పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే త్రి టౌన్ సీఐ పైడయ్యకు తెలియజేశారు. ఆయన ఆదేశాల మేరకు ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చర్యలు ప్రారంభించారు. త్రీటౌన్ కానిస్టేబుల్ బి. పోలరాజు మరియు జివిఎంసి బీచ్ లైఫ్ గార్డ్ టీ. పోలారావు సంయుక్తంగా లైట్ హౌస్ ప్రాంతానికి చేరుకుని సముద్రతీరంలోకి వెళ్తున్న యువతిని గుర్తించారు. వెంటనే అప్రమత్తంగా స్పందించి, ధైర్యసాహసాలతో ఆమెను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. తరువాత యువతిని కౌన్సెలింగ్ చేసి, ఆమె తల్లి నిమ్మాదేవికి అప్పగించారు. సమయానికి స్పందించి యువతి ప్రాణాలను కాపాడిన పోలీసు సిబ్బంది, లైఫ్ గార్డ్‌లను స్థానికులు అభినందించారు. సమస్యలకు పరిష్కారం ఉంది... తొందరపాటు నిర్ణయాలకు కాదు కుటుంబ సమస్యలు తాత్కాలికమని, ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు శాశ్వత నష్టాన్ని కలిగిస్తాయని పోలీసులు సూచించారు. ఏ సమస్య వచ్చినా కుటుంబ సభ్యులు, మిత్రులు లేదా పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# విశాఖ వన్ టౌన్ లో దారుణం...?

**- పోలీసులకు ఫిర్యాదు - కేసు నమోదు చేసిన పోలీసులు.. - క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టిన వన్ టౌన్ సీఐ..!**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

విశాఖలో దారుణం చోటు చేసుకుంది. ఓ కుటుంబం పై కొందరు వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో ఆ కుటుంబ సభ్యులు తీవ్ర గాయాల పాలయ్యారు. అందులో ఒకరు కోమాలో ఉన్నారు. విశాఖ వన్ టౌన్ ప్రాంతంలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆ కుటుంబాన్ని ఇంటి నుంచి బయటకు తీసుకొచ్చి నడి రోడ్డుపై కర్రలు, రాళ్లతో దాడి చేయడం స్థానికులను భయానికి గురి చేసింది!! బహిరంగంగా అంత జరుగుతున్నప్పటికీ సమయానికి పోలీసులెవరు స్పందించకపోవడం పట్ల పలువురు మండిపడుతున్నారు! అయితే ఇదివరకే బాధితులు తమపై దాడి జరిగే అవకాశం ఉంది అంటూ నిందితులపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అప్పుడే పోలీసులు సీరియస్ గా స్పందించి సరైన చర్యలు తీసుకుంటే నేడు ఆ కుటుంబం ప్రాణాపాయ స్థితిలో ఉండేది కాదని పలువురు అంటున్నారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. వన్ టౌన్ ప్రాంతం బుక్కా వీధి ప్రాంతానికి చెందిన మైలపల్లి సాగర్ (25) రెండు సంవత్సరాల నుంచి తన కుటుంబంతో అదే ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. గత ఆరు నెలల నుంచి విసిటీపీఎల్ లో క్రేన్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు.గతంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్నటువంటి ఫుడ్ కోర్ట్ లో హెల్పర్ గా సమయంలో రెండు సంవత్సరాల ముందు అక్కడ పనిచేసే యజ్జాల నీలవేణి అనే ఆమెతో పరిచయం అయింది. అప్పటికే ఆమెకు వివాహమై ఇద్దరు కొడుకులు కూడా ఉన్నారు.ఆ పరిచయం కొద్దీ వారిద్దరూ సన్నిహితంగా ఉంటూ వస్తున్నారు!! ఇదే అదునుగా చూసుకొని నీలవేణి తనతో నేను శారీరకంగా ఉన్నాను అని బయట చెప్తాను అని లక్ష రూపాయలు ఇస్తే ఈ విషయం ఎవరికీ చెప్పను అంటూ అతనిని బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించింది. తను అడిగిన డబ్బులు ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తానని, పరువు తీస్తానని, సాగర్ తో పాటు అతని కుటుంబ సభ్యులను కూడా ఆమె బెదిరించింది. అందుకు భయపడిన సాగర్ ఫిబ్రవరిలోఫోన్ పే ద్వారా రూ.50 వేలు పంపించడం జరిగింది.మిగతా డబ్బులు రూ.10,000 ల చొప్పున ఐదు దఫాలుగా ఇస్తానని ఆమెతో ఒప్పందం చేసుకున్నాడు. చెప్పిన ప్రకారం ఐదు దఫాలుగా డబ్బులు ఇవ్వకపోతే ఇంటికి వచ్చి పరువు తీస్తానని ఆమె బెదిరించడం జరిగింది.ఆమె వేదింపులు భరించలేక అతను విషయం అంతా కుటుంబ సభ్యులతో చెప్పాడు.ఫిబ్రవరి 27న వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో తన కుటుంబ సభ్యులతో వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.నీలవేణి , ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి పోలీసులు కౌన్సెలిశీగ్ ఇచ్చారు. ఈ కోపాన్ని ఆమె మనసులో పెట్టుకొని అదే రోజున రాత్రి అనగా ఫిబ్రవరి 28న తెల్లవారు జాము స సమయంలో నీలవేణి,ఆమె సోదరి గండేటి లక్ష్మి అలియాస్ చిన్నారి,ఆమె పెద్ద కొడుకు వాసుదేవ, చిన్న కొడుకు తరుణ్ కుమార్ అందరూ కలిసి రెండు బైక్ ల మీద సాగర్ ఇంటి వచ్చి, ఇంట్లో చొరపడి, ఇంట్లో ఉన్న అతనిని అలాగే అతని సోదరుడిని రోడ్డు మీదకి బలవంతంగా తీసుకువచ్చి ముందే వారు తెచ్చుకున్నటువంటి కర్రలతో, విచక్షణ రహితంగా కొడుతూ పిడిగుద్దులు గుద్ది క్రింద పడేశారు.వారిపై దాడి చేయాలంటూ గట్టిగా చెప్పడంతో సాగర్ అతని సోదరుని బుక్కా వీధి చివర వున్న బీచ్ రోడ్డు మీదకి లాక్కుని వచ్చి అక్కడ కూడా రాళ్లతో, కర్రలతో దాడి చేశారు. అంతలో సాగర్ తల్లిదండ్రులు అక్కడికి వచ్చి వారిని అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ కూడా నీలవేణి కుటుంబ సభ్యులు సాగర్ తల్లిదండ్రులపై తీవ్రంగా దాడి చేశారు.అక్కడితో ఆగకుండా యజ్జాల వాసుదేవ అనే వ్యక్తి పక్కనే ఉన్నటువంటి కాలువలు తుడుచుకునే పార తీసి సాగర్ అతని సోదరుని మీద విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అక్కడితో ఆగకుండా సాగర్ కుటుంబ సభ్యుల వాహనాలను కూడా ధ్వంసం చేశారు. తీవ్రంగా గాయపడి సాగర్ కుటుంబ సభ్యులు అపస్మారస్థితిలో కింద పడి ఉండటంతో వారు చనిపోయారని భావించి నీలవేణి, ఆమె కుటుంబ సభ్యులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. స్థానికులు 108 కి ఫోన్ చేసి అత్యవసర చికిత్స కోసం ఆ నలుగురుని కేజీహెచ్ కు తరలించారు. తీవ్రంగా గాయపడిన సాగర్ సోదరుడు కోమాలలోకి వెళ్లిపోయాడు.

**- నీలవేణి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలి..!!**

తమ కుటుంబ సభ్యులపై విచక్షణ రహితంగా దాడి చేసి, రక్తాలు వచ్చేటట్టు గాయపరిచి, తమను హత్యయత్నం చేసేందుకు ప్రయత్నించిన నీలవేణి,ఆమె కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు సాగర్ పోలీసులను కోరారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. తమ ఇంట్లోకి చొరబడి, తనను,తన సోదరుడిని వీధిలోనికి లాక్కొని వచ్చి, దాడి చేయడమే కాకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించిన తల్లిదండ్రుపై కూడా తీవ్రంగా దాడి చేశారని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమను చంపాలనే ఉద్దేశంతో కర్రలతో, పారతో, రాళ్లతో కొట్టి గాయపరిచారని ఆరోపించారు.

**- పోలీసుల తీరుపై విమర్శలు..!!**

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలను నియంత్రించడంలో స్థానిక పోలీసులు విఫలమయ్యారని అక్కడ ప్రజలు చెబుతున్నారు. పోలీస్ కమిషనర్ నిక్కచ్చిగా పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ,నేరాల నియంత్రణకు గట్టిగా కృషి చేస్తుంటే, వివిధ పోలీస్ స్టేషన్లలో సిబ్బంది , తమ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలపై దృష్టి సారించడం లేదని ఆరోపిస్తున్నారు. సాగర్ కుటుంబ సభ్యులను నడి రోడ్డుపై బహిరంగంగా దాడి చేస్తుంటే, స్థానిక పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. బాధితులు ముందే నిందితులపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు దీనిపై సీరియస్ గా దృష్టి సారించకపోవడం వల్ల ఈ దాడి జరిగిందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కేసు నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పెందుర్తిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**- ధృవపత్రాలు లేని 14 వాహనాలు స్వాధీనం**





**పెందుర్తి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** విశాఖ లో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు విశాఖ నగర పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీలలో భాగంగా పోలీసు సిబ్బంది ప్రతి ఇంటిని, అనుమానాస్పద ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. వాహనాల పత్రాలను పరిశీలించిన సందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 14 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు తరచూ కొనసాగుతాయని పేర్కొన్నారు.ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## చంద్రన్న పాలనలో పేదల ఇంట పించన్ల పండుగ

**- జెడ్పీటిసి గాడు వెంకటప్పుడు**



**భీమిలి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అదికారం చేపట్టిన తరువాత ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న యన్టిఆర్ భరోసా పించన్ల పంపిణీ పండుగ శని వారం నాడు భీమిలి నియోజకవర్గం ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో జెడ్పీటిసి గాడు వెంకటప్పుడు ఆద్వర్యంలో సింగనబంద పంచాయతీ లో నిర్వహించారు.వెంకటప్పుడు గడప గడప కు వెళ్ళి ప్రజలతో మమేకమై అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ పించన్ లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో బాగంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1 సెలవు దినం కావడంతో ఫిబ్రవరి 28 రోజు నాడే ఠంచన్ గా పించన్ పంపిణీ చేయడం వలన ప్రతీ పేదవాడి ఇంటిలో పండుగ వాతావరణం నెలకొంది అని అన్నారు.ఈ పించన్లు వారి జీవితాల్లో కొండంత ఆసరా గా ఉంటుందని అన్నారు.పేదవాడి కళ్ళళ్ళో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని పెర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సింగనబంద పంచాయతీ సర్పంచ్ గాడు వెంకట నారాయణ,యంపిటిసి తుపాకుల పైడిరాజు,తేదేపా నాయకుడు గాడు వెంకట్రావు.సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ మైలురాయి

- ప్రకటనలకే పరిమితం కాకుండా పరిశ్రమల గ్రౌండింగ్ కు ప్రాధాన్యత
- బ్లూ జెట్ ద్వారా రూ.2,300 కోట్ల పెట్టుబడి, 2వేల మందికి ఉద్యోగాల కల్పన
- ఎకనామిక్ హబ్ గా ఉత్తరాంధ్ర
- దేశంలో ప్రముఖ ఔషధ తయారీ రాష్ట్రాలలో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దుతాం
- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు శంస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్






**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమ ఏర్పాటు మైలురాయి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం వద్ద ఇండస్ట్రియల్ పార్క్ లో ప్రముఖ ఫార్మా సంస్థ బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన చేసిన చేసిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో బ్లూ జెట్ హెల్త్‌కేర్ గ్రీన్‌ఫీల్డ్ ఔషధ తయారీ యూనిట్‌కు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తూ ఆధునిక ఫార్మాస్యూటికల్ తయారీలో ఆంధ్రప్రదేశ్‌ను కీలక గమ్యస్థానంగా మరింత బలపరుస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు పెట్టుబడులు పెట్టాలో మూడు బలమైన కారణాలు ఉన్నాయి. మొదటిది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఒక్కసారి మాతో ఒప్పందం చేసుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా సొంత ప్రాజెక్ట్ గా భావిస్తాం. పెట్టుబడిదారులను బయటి వ్యక్తులుగా కాదు, అభివృద్ధి భాగస్వాములుగా చూస్తాం అన్నారు మంత్రి నారా లోకేష్. పరిశ్రమ గురించి మాట్లాడు తు బ్లూ జెట్ ద్వారా రూ.2,300 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉద్యోగాల కల్పన. బ్లూ జెట్ హెల్త్ కేర్ సంస్థ రూ.2,300 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 1,750 మందికి ప్రత్యక్ష, 250 మందికి పరోక్ష ఉద్యోగాలను కల్పించనుంది. 2,000 కిలోలీటర్ల సామర్థ్యంతో భారీ ఏ పి ఐ, ఇంటర్మీడియేట్స్ తయారీ యూనిట్ అభివృద్ధి చేస్తుంది. జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థలు, సుస్థిర వ్యర్థజల శు ద్ధి విధానాలు వంటి ఆధునిక పర్యావరణ రక్షణ చర్యలు చేపడుతుంది. బాధ్యతాయుత పారిశ్రామికీకరణకు ఇది నిదర్శనం. దేశానికి వచ్చే ప్రతిపాదిత పెట్టుబడుల్లో రాష్ట్రానికి 25.3% రావడం గర్వకారణం. ప్రతి వంద రూపాయల్లో 25 రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ఎంచుకుంటున్నారు. లిఎకనామిక్ హబ్ గా ఉత్తరాంధ్ర ఉత్తరాంధ్రను ఎకనామిక్ హబ్ గా తీర్చిదిద్దుతాం. విశాఖ ఎకనామిక్ రీజియన్ ను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తాం. గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, టీసీఎస్, కాగ్నిజెంట్ ఐటీ పెట్టుబడులు వంటి ప్రధాన ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర ప్రధాన పెట్టుబడి గమ్యస్థానంగా మారుతోంది. విశాఖపట్నం పోర్ట్ ద్వారా బలమైన కనెక్టివిటీ, విస్తారమైన భూమి లభ్యత, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉత్తరాంధ్ర ప్రాంతానికి బలంగా ఉన్నాయి. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌ను ఫార్మాస్యూటికల్స్, మెడికల్ ఉపకరణాలు, పెట్రోకెమికల్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్, ఐటీ ఓ ఎలక్ట్రానిక్స్ రంగాల కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాం. భారీ పెట్టుబడులకు రాంబిల్లి ఇండస్ట్రియల్ పార్క్ ను వ్యూహాత్మకంగా అభివృద్ధి చేయడం జరుగుతుంది. దేశంలో ప్రముఖ ఔషధ తయారీ రాష్ట్రాలలో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దుతాం. క్లస్టర్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఈవీలు, టెక్స్ టైల్స్, ఐటీ అండ్ డిజిటల్ సర్వీసెస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక శక్తి, ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. బ్లూ జెట్ ప్రాజెక్టు ఉత్తరాంధ్రలో బలమైన ఫార్మాస్యూటికల్ క్లస్టర్ అభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తయ్యేలా అన్ని విధాల అండగా నిలుస్తాం. దేశంలో ప్రముఖ ఔషధ తయారీ రాష్ట్రాలలో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ఏకైక అజెండా 2024 ఎన్నికల్లో 94శాతం సీట్లు సాధించాం. ఇదో చరిత్ర. 50శాతం ఎమ్మెల్యేలు మొదటిసారి ఎన్నికయ్యారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. రాష్ట్రాభివృద్ధికి కసితో పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ఏకైక అజెండా. బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ తమ విస్తరణ కోసం ఏపీని ఎంచుకున్నందుకు సంస్థ యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. బ్లూ జెట్ కు వాట్సాప్ మెసేజ్ దూరంలోనే ఉన్నాను. అన్ని విధాల అండగా నిలుస్తాం. ఈ పెట్టుబడి మా పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, ఔషధ తయారీ సామర్థ్యాన్ని పెంచుతూ, పెట్టుబడిదారుల నమ్మకాన్ని మరింత బలపరుస్తుంది. ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని, సమయానికి పూర్తికావాలని, బ్లూ జెట్ హెల్త్‌కేర్‌తో దీర్ఘకాల భాగస్వామ్యం కొనసాగాలని ఆశిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ.. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ యువ రాష్ట్రంగా ఉంది. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వేగంగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోంది. పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్, యలమంచిలి నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఏపీఆర్డీసీ ఛైర్మన్ పి.నాగేశ్వరరావు, బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అక్షయ్ అరోరా, మేనేజింగ్ డైరెక్టర్ శివెన్ అరోరా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వేణుబాబు, సహ వ్యవస్థాపకులు ఓ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరేష్ షా, కలెక్టర్ విజయ కృష్ణన్ తో పాటు బ్లూ జెట్ హెల్త్‌కేర్ బృంద సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఏపీఐఐసీ, వివిధ శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రవరం కాలనీలో రోడ్డు లేని వీధులు

**- ప్రైవేట్ లేఔట్‌కు పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు - వర్షం పడితే చెరువుల మారుతున్న కాలనీలు - కాలనీకి వేయవలసిన సిసి రోడ్లు ప్రైవేటు లేఔట్లకు వేస్తున్న కూటమి నాయకులు**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో ప్రభుత్వ నిధుల వినియోగంపై తీవ్ర వివాదం చెలరేగింది. గ్రామంలో పలు కాలనీలు వర్షం పడితే పూర్తిగా మట్టి చెరువుల్లా మారుతున్నాయి. ప్రజలు ఇళ్లకు వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది. అయితే, ఈ పరిస్థితుల్లో కాలనీల సమస్యలను పక్కన పెట్టి గ్రామంలో ఉన్న ఒక ప్రైవేట్ లేఔట్‌కు సీసీ రోడ్డు వేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, కాలనీల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వర్షం పడినప్పుడు నీరు నిలిచిపోవడంతో చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావడం కష్టమవుతోంది. అత్యవసర సేవలు కూడా కాలనీల్లోకి చేరలేని పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజ్ సదుపాయం లేకపోవడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది.ఇలాంటి సమయంలో ప్రజల అత్యవసర అవసరాలను పక్కనబెట్టి ప్రైవేట్ లేఔట్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం సరైందా? అనే ప్రశ్న గ్రామంలో గట్టిగా వినిపిస్తోంది. ప్రజా నిధులు ప్రజల అవసరాలకు వినియోగించాల్సినప్పుడు, ప్రత్యేక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తులు అధికారులను నిలదీస్తూ,ముందుగా కాలనీల్లో సీసీ రోడ్లు వేయాలని శాశ్వత డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిధుల వినియోగంపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ అభివృద్ధి అంటే అందరికీ సమాన న్యాయం జరగాలని, ప్రజా నిధులు ప్రజల సమస్యల పరిష్కారానికే వినియోగించాలనే డిమాండ్ ఎర్రవరం గ్రామంలో రోజురోజుకీ బలపడుతోంది.

## రచ్చకెక్కిన కూటమి విభేదాలు

**- వాగ్వాదం చేస్తున్న నాయకులు - గ్రామకంఠంపై వివాదం - బీసీ మహిళా సర్పంచ్ను నిర్బంధించిన టీడీపీ నాయకులు ! - బీజేపీ, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం - నునపర్తిలో ఉద్రిక్తత**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** కూటమిలో కుమ్ములాటలు తార స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం నునపర్తి గ్రామంలో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో పాటు పలువురు నిరసన వ్యక్తం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నునపర్తి పంచాయతీలో శుక్రవారం పలు అంశాలపై చర్చించేందుకు పంచాయతీ కార్యదర్శి మధు స్థానిక సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల రెండున్నర సెంట్ల గ్రామ కంఠం భూమిపై టీడీపీ, బీజేపీ నాయకుల మధ్య వివాదం జరిగింది. గ్రామ కంఠం అంశంపై హైకోర్టులో కేసు నడుస్తుం డడంతో గ్రామ సభ అజెండాలో ఎలా పెడతారని, వెంటనే ఈ అంశాన్ని తొలగించాలని స్థానిక టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. దానికి పంచాయతీ కార్యదర్శి స్పష్టత ఇవ్వకుండా గ్రామ సభ రద్దు సర్పంచ్ వాగ్వాదం సచివాలయం వద్ద నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో ఆయన తీరుపై టీడీపీ నాయకులు ఆగ్రహించి, నిరసన వ్యక్తం చేశారు. కార్యదర్శి ఈ విషయాన్ని సర్పంచ్ చుక్కా అనూరాధ (బీజేపీ) తెలియజేయడంతో ఆమె సమా వేశం ప్రదేశానికి వచ్చారు. ఆమెను కూడా టీడీపీ నాయకులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. అయితే బీజేపీకి చెందిన బీసీ మహిళా సర్పంచ్ చుక్కా అనూరాధ, కార్యదర్శి మధును టీడీపీ నేతలు నిర్బంధించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. తాము గ్రామ కంఠం గురించి ప్రశ్నించామే తప్ప ఎవరీ నిర్బంధించలేదని టీడీపీ నాయకులు చెప్పారు. ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ టీడీపీ నాయకులు వంటావార్పు చేశారు. ఈ వివాదం అర్ధరాత్రి వరకూ కొనసాగింది ఇంతజరగుతున్నా అక్కడే ఉన్న పోలీసులు, ఎంపీ డీవో చూసీచూడనట్టు వ్యవహరించారు.




# మహిళల భద్రత.. పేదలకు ఆసరా కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– అసెంబ్లీకి రారు ప్రతిపక్ష హోదా కావాలి – భగవంతుడి పవిత్రతను భంగం కలిగించే విధంగా వ్యవహరించారు – రాష్ట్రంలో రౌడీలకు చోటు లేదు**







**చీపురుపల్లి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మహిళల భద్రత, పేదలకు ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే ప్రతీ నెలా 1 తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 67 లక్షల మందికి ఏడాదికి రూ.33 వేల కోట్లను పెన్షన్ రూపంలో పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. గతంలో ఒక్క నెల పెన్షన్ తీసుకోకపోయినా తీసేశారు కానీ ఇప్పుడు మూడు నెలలది ఒకేసారి తీసుకునేలా వెసులుబాటు ఇచ్చామన్నారు. గత పాలనలో రౌడీయిజం పరాకాష్టకు చేరింది, అకారణంగా తనను జైల్లో పెట్టారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి, వాళ్లు అరెస్టు చేసి జైల్లో పెట్టినా తాను కుంగిపోలేదు, ప్రజా పోరాటంలో ఎక్కడా అలసి పోలేదన్నారు.

రాష్ట్రాన్ని బాగుచేయడానికే పవన్ కల్యాణ్, బీజేపీలతో కలిసి కూటమిగా ఏర్పడి సుపరిపాలన సాగిస్తూనట్టు వివరించారు. ప్రజలు ఇచ్చిన నిర్ణయంతోనే వెంటిలేటర్ పై ఉన్న ఆర్థిక వ్యవస్థను కేంద్రం సహకారంతో తిరిగి గాడిన పెట్టామన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, లాంటి సంస్థలు ఉత్తరాంధ్రకు వస్తున్నాయి, భోగాపురం విమానాశ్రయం కూడా విజయనగరంలో పూర్తి కావొస్తోందని చెప్పారు. దీంతో ఉమ్మడి 3 జిల్లాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. గిరిజన యూనివర్సిటీని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. ఫ్యాక్టరీలు వస్తే ఇక్కడే యువతకు ఉద్యోగాలు వస్తాయిని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో భూ రికార్డులు తారుమారు చేశారు అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రీసర్వే చేస్తున్నామని, క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్ల తో పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నట్టు చెప్పారు.

2019–24 మధ్య తిరుమల లడ్డూలకు, ఇప్పటి తిరుమల లడ్డూలకు తేడా గమనించారా అంటూ చంద్రబాబు అడిగారు. దేవుడి పవిత్రతను దెబ్బతీయడానికి గత పాలకులు తీవ్రంగా ప్రయత్నించారని, కెమికల్‌తో నెయ్యి తయారు చేసి దేవుడికి నైవేద్యం పెట్టారంటే ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అర్థ చేసుకోవాలన్నారు. చేసిన తప్పును ఎదుటి వారిపై వేసి తప్పించుకోవాలని చూశారని అందుకే దీనిని ప్రస్తావించాల్సి వస్తోందన్నారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీకి రారు, 10శాతం సీట్లు కూడా రాకుండా ప్రతిపక్ష హోదా ఎలా వస్తుంది, ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామంటున్నారని పరోక్షంగా వైసీపీ నాయకులకు చురకలు అంటించారు. అడ్డదారుల్లో మాట్లాడటంతో పాటు దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రౌడీలకు చోటు లేదు, గంజాయి బ్యాచ్ ను కూడా తీవ్రంగా హెచ్చరిస్తున్నామని స్పష్టం చేశారు. రౌడీయిజం చేయాలని ప్రయత్నిస్తే గట్టి సమాధానం చెప్పాల్సి వస్తుందని, ఇతర రాష్ట్రాలకు పోయి తలదాచుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని ప్రజా వేదికవద్ద నుంచి చంద్రబాబు హెచ్చరించారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని ఆయా కుటుంబాల్లోని వ్యక్తులకు చదివించడం ద్వారా వారు ఉన్నత స్థితికి చేరి మరి కొందరికి మార్గదర్శకులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పీ4 కార్యక్రమంలో భాగంగా సాయిరాజ్ దత్తత తీసుకున్న హారిక, ఆమె చెల్లెలని బీఎస్సీ కంప్యూటర్స్ చదివిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ప్రభుత్వం తరుపున హారిక సిస్టర్స్ ఇరువురికి చెరో రూ.మూడు లక్షలు డిపాజిట్ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. భవిష్యత్తు అవసరాలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావేదిక వద్ద మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, సెర్ప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తలారి అచ్చియమ్మ పేరంటాలు తీర్థం





**లక్క వరపు కోట, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎల్.కోట తలారి గ్రామంలో గల గ్రామ దేవత అచ్చి యమ్మ పేరంటాలు తీర్థ మహోత్సవం శనివారం 3 వ రోజు వైభవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అమ్మ వారికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధ లతో నిర్వహించడం జరిగింది వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఎడ్ల బండి పరుగు పందెం పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది మూడవ రోజు జరిగిన పండగలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాజీ జడ్పీ కరెడ్ల ఈశ్వర రావు మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లు నాయుడు శ్రీ నాదు పెదబాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఎడ్ల బండి పోటీలలో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతులు మీదగా బహుమతులు అందజేశారు అలాగే మహిళలు ప్రదర్శించిన గ్రామీణ పాటలతో కూడిన డాన్స్ ను ఎమ్మెల్యే ఇతర నాయకులు తిలకించారు పండగ తొలి రోజు గురువారం అమ్మ వారి ఘటాల ఊరేగింపు తో ప్రారంభం అయ్యి శనివారం తో ముగిసింది చుట్టు ప్రక్కల గ్రామాలకి ఇదే పెద్ద తీర్థం కావడం తో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ఈ తీర్థము పి ఏ సి ఎస్ చైర్మన్ మారొతి రామారావు సర్పంచ్ గుమ్మడి జ్యోతి రత్నం ప్రసాద్ దంపతులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతుంది.

# పింఛనర్ల భరోసా కూటమి ప్రభుత్వానిదే

**– గుడివాడలో పింఛన్లను అందజేసిన ఎమ్మెల్యే మాధవి**



**భోగాపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** మాట తప్పని ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కేవలం కూటమి ప్రభుత్వమేనని నెల్లిమర్ల నియోజక వర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. శనివారం భోగాపురం మండలం గుడివాడ గ్రామంలో ఆమె పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన విన్నపాలకు తక్షణ స్పందనతో అర్హులైన వారికి స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేయించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతర సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా పథకాలు అందించడమే తమ లక్ష్యం అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూపారాణి, పోలిపల్లి రైతు సహకార సేవా సంఘం డైరెక్టర్ పతివాడ బంగార్రాజు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కర్రోతు శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతోందని సర్పంచ్ ప్రతినిధి కూనిశెట్టి గోవిందరావు అన్నారు. మండలంలోని కన్వర్టర్ పంచాయతీ పరిధిలో గల కనిమెట్ట, గుండపరెడ్డి పేట గ్రామాలలో అధికార సిబ్బంది తో కలిసి సర్పంచ్ ప్రతినిధి గోవిందరావు శనివారం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవిందరావు లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మార్చి 1 సెలవు దినం కావడంతో ఒక్కరోజు ముందుగానే పింఛన్లను అందిస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్లతోపాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న విషయాన్ని గోవిందరావు గుర్తు చేశారు.

# పోలీసు సిబ్బందికి ఘన వీడ్కోలు..

## - కమిషనర్ కార్యాలయంలో సత్కారం






**విశాఖ క్రైం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** నగర పోలీసు శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ముగ్గురు సిబ్బందిని ఈ శనివారం ఘనంగా సత్కరించారు. కమిషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, స్వయంగా వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వారు: ఎస్. అప్పన్న ఏఆర్ఎస్ఐ, కే. శ్రీనివాసరావు హెడ్ కానిస్టేబుల్, బి. అప్పారావు హోం గార్డ్ కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు మాట్లాడుతూ, పోలీసు శాఖలో 40 ఏళ్లకు పైగా అంకితభావంతో సేవలందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి శాఖకు మన్ననలు తెచ్చిన సిబ్బందిని అభినందించారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ వీరికి ఘన వీడ్కోలు పలికారు.

# పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆర్థిక భరోసా కలుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పెందుర్తి జోన్ జోన్ 96 వ వార్డు పరిధిలోని యాతపేట లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలతో పాటు దారిద్యరేఖకు దిగువున ఉన్న వారికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు చంద్రబాబు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతినెల 1న అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందిస్తున్నారని, మార్చి నెల కు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఒక్కరోజు ముందుగా యాతపాలెం లోని అర్హులైన వారికి ఫిబ్రవరి 28న అందించడం జరిగిందని తెలిపారు. సామాజిక పింఛన్ల పెంపు అనేది తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏపీడి గంగాధర్, శానిటరీ ఇన్స్పెక్టర్,సచివాలయం సిబ్బంది, 96 వ వార్డు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ జితేంద్ర, చిన్ని , అప్పారావు, మౌళి, పైడ్రాజు, శ్రీను, 96 వ వార్డు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో ప్రభుత్వ విప్ గణబాబు

## - వార్డులలో ఒక రోజు ముందుగానే ఇంటి వద్దకే ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ



**పెద గంట్యాడ, మేజర్‌న్యూస్:** లబ్ధిదారుల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుంటూ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు గారు 56వ వార్డు పరిధిలో ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మార్చి నెలకు సంబంధించిన పెన్షన్లను లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఒక రోజు ముందుగానే అందజేయడం విశేషం. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు డయాలసిస్ రోగుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్ నగదును పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం పేదల పక్షపాతాన్ని మరోసారి చాటిచెప్పింది. 56వ వార్డు పరిధిలోని పోస్టాఫీసు వీధి, దుర్గానగర్, పల్లి వీధి, గోకుల్ నగర్, మలసూరి వీధి, తోట వీధి, గొల్ల కంచరపాలెం ప్రాంతాల్లో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులతో మాట్లాడిన గణబాబు గారు వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ముఖ్యమంత్రి గారి మార్గదర్శకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, ఎటువంటి జాప్యం లేకుండా ప్రభుత్వ ఫలాలు అందేలా కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబుకు సత్కారం

## - బి.హెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో



**ఆరిలోవ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10 వవార్డు పరిధిలో గల రాధాకృష్ణ కళ్యాణమండపంలో తోట గరువు స్కూల్ కాంప్లెక్స్ సెంటర్ సెక్రెటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి హెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో చినగదిలి మండల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చినగదిలి మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రవీంద్రబాబు, పి ఆర్ టి యు యూనియన్ నాయకులు గోవింద్ నాయుడు, లక్ష్మణ్ రావు, ఏ పి టి ఎఫ్ ప్రవీణ్ దయానిధి, యు టి ఎఫ్ పద్మావతి పలువురు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ మండలం విద్యాశాఖ అధికారిగా అవార్డు గ్రహీత సిహెచ్ రవీంద్రబాబును చిన గదిలి మండలం ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఎం ఈ ఓ అనురాధ అధ్యక్షత వహించగా బి హెచ్ రామకృష్ణ ప్రార్ధన గీతంతో ప్రారంభించారు. ఈ కళ్యాణమండపానికి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర టిడిపి నాయకులు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గీతం షోర్ ఫెస్ట్ లో సింగర్ పృథ్వి







**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** యువతలో ప్రతిభను వెలికితీయడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహించే తీరప్రాంత ఉత్సవం "షోర్‌ఫెస్ట"లో సింగర్ పృథ్వి గానంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. శనివారం గీతం క్రికెట్ ప్రాంగణంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు ముఖ్యఅతిధిగా హజరై పాల్గున్నారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, విధ్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాశానికి దోహదపడతాయన్నారు. స్టార్టప్ ఆలోచనలపై విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరి దృష్టి ఆకర్షించింది. కార్యక్రమంలో వివిధ కళాశాలలో విద్యార్థులను ఆహ్వానిస్తూ సంప్రదాయ గీతాలు, నృత్యాలతో పాటు లఘుచిత్రప్రదర్శన సాంకేతిక పోటీలు, వకృ?తత్వ, వ్యాసరచన, క్రీడా పోటీలను ఈ తీర ప్రాంత ఉత్సవంలో భాగంగా నిర్వహించనున్నట్లు గీతం కేంపస్ లైఫ్ సహయ డీన్ అరుణ్‌కార్తిక్ తెలిపారు. కార్యక్రమంలో గీతం కేంపస్ సెక్యూరిటి డైరక్టర్ కె.మధు, వివిధ కళాశాలల డీన్‌లు, డైరక్టర్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు. మార్చి 1వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ వేడూకులకు రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో రెండు వ రోజైన శనివారంనాడు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హజరయ్యారు. గీతంలోని వివిధ వేధికలపై సంగీత, నృత్య కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నగరంలోఎమ్మెల్యే శంకర్ క్షేత్రస్థాయి విస్తృత పర్యటన



**శ్రీకాకుళం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** :కృష్ణ పార్క్ పరిసర కాలువల పరిశీలన నాలుగు దశాబ్దాలుగా ఉన్న సమస్యను పరిష్కరించి కృష్ణా పార్క్ దరి మెయిన్ రోడ్డు కల్వర్టు నిర్మాణం దీర్ఘకాలిక మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం గత పాలకుల అశ్రద్ధే ప్రధాన కారణం కూటమి ప్రభుత్వం వచ్చాక యాట కాల్వలలో పూడికతీత చర్యలు పేరుకుపోయిన పూడికను తొలగించుటలో నిర్లక్ష్యంపై శానిటేషన్ ఇన్స్పెక్టర్, స్వర్ణ అవార్డు శానిటేషన్ కార్యదర్శి లపై ఎమ్మెల్యే ఆగ్రహం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో నగరంలో విస్తృతంగా పూడికతీత, కాలువల అభివృద్ధి, రహదారుల నిర్మాణం పరిసరాల పరిశుభ్రత పై నిరంతరం పర్యవేక్షణధర్మాన 15 ఏళ్ల పాలనలో నగరంలో మురుగు కాలువల్లో పూడిక తీత, కాలువల ఆధునికీకరణ, మంచినీటి పైప్ లైన్లు మరమ్మతులు చేశారా..!!? గత పాలకుల నిర్లక్ష్యమే నేడు నగరంలో ప్రధాన మురుగు సమస్యకు కారణం రెండేళ్లలో 20 కోట్లు వెచ్చించి కాలువలు ఆధునికరం చేశాం ఎన్నడూ లేని అభివృద్ధి చేస్తుంటే . ప్రజల్లో భయాందోళన కలిగించడం సరికాదు నగరంలో డయేరియా అదుపులోనే ఉంది .. అసత్య ప్రచారాలు మానుకోండప్రజలందరి సహకారంతో నగరభివృద్ధికి అధికార యంత్రాంగంతో కలిసి నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాంవాస్తవాలు ప్రజలు గమనిస్తున్నారు మంచినీటి పైప్లైన్లు, మురుగు కాలువల పరిశీలన కొరకు జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, మున్సిపల్ అధికారులు విస్తృత పర్యటనశ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్శ్రీకాకుళం నగరంలో గడచిన కొన్ని దశాబ్దాలుగా మురుగులూరు కాలువల ఆధునికీకరణ, మంచినీటి పైపుల నిర్వహణపై పూర్తిగా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మురుగు సమస్య వచ్చిందని శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ప్రజలందరి సహకారంతో అందరూ రెండేళ్ల లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నగరంలో నిర్వహించమని, ముఖ్యంగా కాలువల ఆధునికీకరణ, కొత్త కాలువల నిర్మాణం, నూతన రహదారుల నిర్మాణం, నిరంతరం శానిటేషన్ పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని కేవలం 30 శాతం పనులు మాత్రమే చేయగలిగామనీ, ఇంకా 70% పనులు చేయడానికి ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నగరంలో శనివారం ఎమ్మెల్యే శంకర్ కలెక్టర్ తో కలిసి విస్తృతంగా పర్యటించి మురుగు కాలువలను పరిశీలించారు. కృష్ణ పార్కు ప్రధాన కాలువలు, టూ టౌన్ బ్యాక్ సైడ్ నెహ్రూ రోడ్డు, పెట్రోమాక్స్ వీధి, చిన్న బజార్ రోడ్లను పరిశీలించారు. కాలువలలో పేరుకుపోయిన మురుగులు వెంటనే తొలగించాలని, నిరంతరం శానిటేషన్ నిర్వహించాలని సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు, కాలువలలో మంచినీటి పైప్లైన్లు లేకుండా చర్యలు తీసుకోవాలని, పైప్లైన్లలో లీకేజీ ఉంటే వెంటనే నూతన పైపులైన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మాన పాలనలో 15 ఏళ్ళు నగరంలో పూర్తిగా అభివృద్ధి పడిందని దాని కారణంగానే నేటికీ మురుగునీరు సమస్య నగరంలో ఉందని, మంచినీటి పైప్లైన్లు కొన్ని దశాబ్దాలుగా పరిశీలించకపోవడంతో నేడు ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో, రాష్ట్ర ఆరోగ్య అధికారులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ అధికారులు, పబ్లిక్ హెల్త్ సీనియర్ అధికారులు నిరంతర పర్యవేక్షణలో నగరం అంతా పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలందరి సంపూర్ణ సహకారంతో నగరంలో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, సమస్యలను తెలియజేయండి అందరము సమిష్టిగా విపత్తు సమయంలో కృషి చేద్దామని అన్నారు. అసత్య ప్రసారాలు ప్రతిపక్షాలు మానుకోవాలని, వీలైతే సలహాలు ఇవ్వండి అనుభవజ్ఞులైన మీరు అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో భయాందోళనలు ప్రేరేపించే విధానాలను మానుకోవాలని సూచించారు. కేంద్ర పథకం అమృత టు భాగంలో 75 కోట్ల నిధులలో 25 కోట్లు మంచినీటి కొళాయిల మరమ్మతులకు కేటాయిస్తున్నామని, మిగిలిన నిధులు మురుగునీరు సుది చేసే ప్లాంట్ నిర్మాణానికి కేటాయించామని,, ఇటీవల పౌరపాలక శాఖ మంత్రి పి నారాయణ పర్యటించి తక్షణం 12 కోట్లు నిధులు కేటాయించారని వాటి ద్వారా డయేరియా ప్రభావిత ప్రాంతాలలో పైప్ లైన్లను కాలువలను ఆధునికరం చేస్తామని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. శానిటేషన్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేసి కాలువలో మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే విధానం పర్యవేక్షించాలని లేనిపక్షంలో చర్యలు .తీసు.కుంటామని శానిటేషన్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. డయేరియా పూర్తిగా అదుపులో ఉందని ప్రజలు ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా జీవించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దయచేసి చెత్తను చెత్త సేకరణ వాహనాలకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యుద్ధ ప్రాతిపదికన నగరంలో మురికి కాలువలో మన చెత్తను తొలగిస్తున్నామని, మంచినీటి పైప్లైన్లను లీకైన ప్రాంతాలలో మరమతులు చేస్తూ నూతన పైపులు అమరుస్తున్నామని పేర్కొన్నారు. శాశ్వతంగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ నగరంలో వివిధ ప్రాంతాలలో నీటి శాంపిల్స్ సేకరించామని, ఆరోగ్య రక్షణకు ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, మున్సిపల్ ట్యాంకుల ద్వారా నీటిని అందిస్తున్నామని, ప్రజలు ఆరోగ్య సూచనలు పాటించాలని పేర్కొన్నారు. మున్సిపల్ నీటి సంరక్షణ అధికారి, మున్సిపల్ హెల్త్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, పట్టణ వర్తకులు, తదితరులు పాల్గొన్నారు




# స్వచ్ఛ గ్రామాల దిశగా చర్యలు..




**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** :గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచి స్వచ్ఛ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు.శనివారం నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చెత్త సేకరణ మరియు పారిశుధ్య నిర్వహణ కోసం 13 ట్రై సైకిళ్లు, ఒక ట్రక్ మరియు రెండు ట్రాక్టర్లను గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. గ్రామాల పరిశుభ్రత ప్రజల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని తెలిపారు.గ్రామాల్లో చెత్తను సమయానికి సేకరించి, సరైన విధంగా నిర్వహించడం ద్వారా వ్యాధులను నివారించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించవచ్చన్నారు.ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఈ వాహనాలు ఆ దిశగా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.పంచాయతీలకు అందజేసిన ట్రై సైకిళ్లు, ట్రక్కులు, ట్రాక్టర్లను సద్వినియోగం చేసుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు కూడా పారిశుధ్యం పట్ల అవగాహన పెంచుకుని గ్రామాలను స్వచ్ఛంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి పరిశుభ్రతతోనే ప్రారంభమవుతుందని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు పారిశుధ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



**శ్రీకాకుళం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** :శ్రీకాకుళం నగర పరిధిలోని పురుషుల ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరై విగ్రహావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరస్వతి దేవి జ్ఞానానికి ప్రతీక అని, విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని, కళాశాలలు విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ మరియు విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలవాలని అన్నారు.పురుషుల ఆర్ట్స్ కాలేజీకి మంచి చరిత్ర ఉందని, ఈ కళాశాలలో చదువుకున్న అనేక మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకుని తమ తల్లిదండ్రులకు, కళాశాలకు మరియు సమాజానికి గౌరవం తీసుకురావాలని సూచించారు.కళాశాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే నవ సమాజ నిర్మాణం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో పరిశోధనా జిజ్ఞాసను పెంపొందించేలా పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక శ్రీ సాయి విద్యా మందిర్ స్మార్ట్ స్కూల్‌లో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 500 మంది విద్యార్థులు రూపొందించిన 175 వినూత్న ప్రాజెక్టులను ఆయన పరిశీలించి, విద్యార్థుల మేధోసంపత్తిని అభినందించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ రహిత తొలి పాఠశాలగా ఈ సంస్థ నిలవడం అభినందనీయమన్నారు. డిప్యూటీ ఈఓ విజయకుమారి, ఎంఈఓలు సుజాత, ఎం.కృష్ణారావు హాజరై సర్ సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన వ్యర్థ జలాల శుద్ధి, ఆటోమేటిక్ ఫైర్ మిషన్, కార్బన్ ప్యూరిఫికేషన్, గూగుల్ రోబోట్, కంపోస్ట్ విద్యుత్, ప్రకృతి వ్యవసాయం, నాగావళి నది పరిరక్షణ, చంద్రయాన్ రహస్యాలు, భూకంప హెచ్చరికల నమూనాలు ఆహుతులను కట్టిపడేశాయి. చిన్నారులు ప్రదర్శించిన గ్రహణాల శాస్త్రీయ నిరూపణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపల్ బి. లక్ష్మణరావు మాట్లాడుతూ, రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా గత 25 ఏళ్లుగా తమ పాఠశాలలో ఈ సైన్స్ పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో చిన్నతనం నుంచే శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మి, పాఠశాల సెక్రటరీ సీపాన లక్ష్మి, క్యాంపస్ ఇంచార్జ్ పి. సీతామహాలక్ష్మి, హైస్కూల్ ఇన్చార్జి జి.కోటేశ్వరరావు, ఎలిమెంటరీ ఇన్చార్జి ఎస్. తవిటిరాజు, లీడ్ కోఆర్డినేటర్ కె. రాజేశ్వరి చౌదరి పాల్గొన్నారు. అలాగే సైన్స్ ఉపాధ్యాయులు యు. మోహనరావు, కె. ఇందుమతి, జి. అరుణ, గణిత ఉపాధ్యాయురాలు కె. అరుణతో పాటు ఇతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## రవీంద్ర భారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక రవీంద్రభారతి పాఠ శాలలో సైన్స్ ఎక్స్పో సంబరాలు అంబరాన్ని తాకిన రీతిలో నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రంలోని వివిధ అంశాలను నమూనాల రూపంలో ప్రదర్శించడానికి వేదికను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, వాక్పటిమ పెరుగుతాయని ముఖ్య అతిథి ఉప విద్యాశాఖ అధికారి పి. కృష్ణమూర్తి అన్నారు. ప్రాజెక్టుల పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల అవగాహన పెరిగి మిగిలిన విద్యార్థులకు ప్రేరణ కలుగుతుందని గౌరవ అతిథి ఖ. సోంబాబు తెలిపారు. శోధన, ప్రయోగాలు, విశ్లేషణ ద్వారా విజ్ఞాన శాస్త్ర మెళకువలు తెలుసుకుని విద్యార్థులు దేశ ప్రఖ్యాతిని ఇనుమడింపజేయాలని చైర్మన్ ఎంఎస్ మణి ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రంలో రాణించడం ద్వారా దేశానికి కీర్తి లభిస్తుందని నార్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎన్ వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి సుబ్రమణ్యం, డివిజనల్ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా, పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

## ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి





**సీతానగరం, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడించారు. శనివారం సీతానగరం మండలం జోగింపేటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన వసతులు, నిబంధనల అమలు తీరును స్వయంగా పరిశీలించిన ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలను జారీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా సిసి కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించాలని, ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

వేసవి దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా గదుల్లో వెలుతురు, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం నిరంతరం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట రెవెన్యూ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ మరియు పరీక్షా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర







**పార్వతీపురం, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం పట్టణంలోని 14 వార్డు గొల్ల వీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను శనివారం ఉదయం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఏ అవసరమొచ్చిన ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతినెల మొదటి తేదీన పెన్షన్లు పంపిణీ చేయడం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన పెన్షన్లు లబ్ధిదారుకు చాలీ చాలక పోవడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్ మొత్తాన్ని పెంచి తూచా తప్పకుండా అందిస్తున్నారని స్పష్టం చేశారు.

ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే పింఛను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్





**బలిజిపేట, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే పింఛను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. బలిజిపేట మండలం పెదపెంకి గ్రామంలో శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు వారి నివాసాల వద్దకే కలెక్టర్ వెళ్లి నేరుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పింఛనుదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ పింఛను మీకు, మీ కుటుంబానికి ఒక ఆర్థిక భరోసాను ఇస్తుందని అన్నారు. మీ అవసరాలతో పాటు ఇతర ఖర్చులను చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ వంద శాతం పూర్తి కావాలని సిబ్బందిని ఆదేశించామని అన్నారు. ఒకటవ తేదీ సెలవు అయితే ముందు రోజునే ప్రభుత్వం పింఛన్లను అందిస్తున్న సంగతిని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. సామాజిక భద్రత కింద లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నేరుగా వారి చేతుల్లోనే నగదు పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ అందుకోవడంలో ఎవరికైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది సేవా దృక్పథంతో పనిచేయాలని, ముఖ్యంగా నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇచ్చి ఉదయమే వారి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**లబ్ధిదారుల హర్షం :** కలెక్టర్ స్వయంగా తమ ఇంటికి వచ్చి పింఛన్ అందించడం పట్ల పెదపెంకి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సాయం తమకు ఆసరాగా నిలుస్తోందని వారు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధా రాణి, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పార్వతీపురంలో పింక్ టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన





**పార్వతీపురం,ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో జీఎస్టీ నిధులతో పింక్ టాయిలెట్ నిర్మాణానికి ఏపీ జిఎస్టి కమిషనర్ పి. ఆనంద్ కుమార్, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు అధికారులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ జీఎస్టీ కమిషనర్ గా దేశవ్యాప్తంగా సేవలందించిన ఆనందకుమార్ రాష్ట్రానికి అనేక పథకాలు తీసుకొచ్చారని తెలిపారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించిన ప్రధాన నరేంద్ర మోడీ తన సొంత రాష్ట్రం గుజరాత్ తీసుకెళ్లి అనేక కీలక ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నారని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ వీరాభిమాని అయిన ఆనంద్ కుమార్ ఇప్పటికి ఆయన పాటలు పాడుతూ సంతృప్తి చెందుతారని వెల్లడించారు. రోజుకు 14 కిలోమీటర్ల పరుగులు పెడుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటున్నారని వెల్లడించారు. సొంత ప్రాంతం తెనాలికి రాష్ట్రంలో తొలిసారి లిఫ్ట్ ప్రాజెక్ట్ తెచ్చుకున్నారని గుర్తు చేశారు. పార్వతీపురం నియోజకవర్గానికి తొలిసారిగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో నిధులు కేటాయించడం గర్వకారణమని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా కేంద్ర సర్వీసులో పనిచేస్తున్న ఆనందకుమార్ రాష్ట్రానికి అనేక కీలక ప్రాజెక్టులు తెచ్చారని వెల్లడించారు. పార్వతీపురానికి మరిన్ని విధులు కేటాయించడానికి సంసిద్ధత వ్యక్తం చేయడం హర్షదాయకమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఎన్డీఏ కూటమిలో తెలుగుదేశం పార్టీ కూడా భాగస్వామి అని, ప్రాజెక్టుల మంజూరులో ఆంధ్రప్రదేశ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పార్వతీపురంలో అనేక ప్రాజెక్టులు నిధులు కోసం ఎదురుచూస్తున్నాయని వాటికి తగు నిధులు మంజూరు చేయాలని ఆనంద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. నమో అంటే నారా చంద్రబాబు నాయుడు నరేంద్రమోడీ అని స్పష్టం చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర, అటు దేశం ఇటు రాష్ట్రం అభివృద్ధికి వారు ఎంతగానో పాటుపడుతున్నారని పేర్కొన్నారు. జీఎస్టీ కమిషనర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ నిధులతో రాష్ట్రానికి భారీ ప్రాజెక్టులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ సంకల్పంతో చేపడుతున్న అనేక కార్యక్రమాలు దేశ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలకు ఆర్థిక భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు



**బాడంగి, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని 25 పంచాయతీల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం భీమవరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, కార్మికులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు వంటి బలహీన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నెల అర్హులైన లబ్ధిదారులందరికీ రూ.4,000 చొప్పున, అలాగే ఇతర అర్హతల ఆధారంగా మరింత ఎక్కువ మొత్తంలో పెన్షన్ అందజేస్తూ వారి జీవితాల్లో నమ్మకం, భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నెల పెన్షన్‌ను ఒక రోజు ముందుగానే పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మంది పెన్షన్ దారులకు ప్రతి నెల 1వ తేదీన రూ.2,743.99 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యజ్జల లక్ష్మి, వైస్ ఎంపీపీలు పాలవలస గౌరు, సింగిరెడ్డి భాస్కరరావు, ఎంపీడీవో ఎస్. రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు లచ్చుపతుల తిరుపతి నాయుడు, పార్టీ నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన దేవేరుల కల్యాణాలు

## ఆలయ ప్రాంగణంలో సుదర్శన చక్ర, శాంతి హోమాలు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** చంపావతి నది తీరాన ఉన్న కుమిలి ద్వాదశ దేవాలయంలో దేవేరుల కల్యాణాలు కనులు పండువ గా సాగాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారికి, శ్రీ ఛాయాపద్మనీ సమేత సూర్యనారాయణ మూర్తి స్వామి వారికి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి, శ్రీ సీత రాములవారికి, శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారికి ఒకే వేదికపై ఉత్సవమూర్తులకు కళ్యాణాలను వేద పండితుల నడుమ శాస్త్రోక్తంగా కనుల పండువగ్గా నిర్వహించారు. భక్తజనం దేవేరుల కళ్యాణాలను తిలకించి తన్మయత్వం చెందారు. శనివారం ఉదయం నుంచి లోక కళ్యాణార్థం అగ్ని ప్రతిష్ట శాంతిహోమాలతో పాటు సుదర్శన చక్ర యాగాన్ని కూడా నిర్వహించారు. ఆరు దేవతామూర్తులకు సహస్ర నామార్చనలతో పాటు వేద పారాయణం, రాత్రి దీవెనలకు ఏకాంత సేవతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ముగిసాయి. ఈ కార్యక్రమం దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి వెంకటరమణ పర్యవేక్షణలో జరిగాయి.



# వితంతువులు కోర్టును ఆశ్రయించారు.. తిరిగి పింఛన్లు సాధించారు



**గుర్ల, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం నేతలు రాజకీయ కక్ష సాధింపు వలన అర్హులైన్ వితంతువులకు పింఛన్లు ఆపడంతో కూటమి పాలన కు నిదర్శనమనీ మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసి నాయుడు, జెడ్పీ టీసీ శీర అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పాలవలస, పున్నపురెడ్డిపేట, గుజ్జింగివలస, చోడవరం గ్రామాల్లో అర్హులైన 7గురు వితంతువులకు పింఛన్లు నిలిపివేయడంతో హైకోర్టును ఆశ్రయించడంతో వితంతు పింఛన్లు తిరిగి పునరుద్ధరించామని తెలిపారు. శనివారం ఆయా లబ్ధిదారులుకు పింఛన్లు అందజేయడంతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారనీ వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరాలు గడుస్తున్న కొత్త పింఛన్లు మంజూరు చేసిన పాపాన పోలేదని వారు విమర్శించారు. ఎంతో మంది పింఛన్లు కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. అభివృద్ధి పేరుతో వైసీపీ కుటుంబాలపై కక్ష సాధింపు చేయడమే తప్ప ప్రజా పరిపాలన అందించడంలో విఫల మయ్యారని దుయ్యబట్టారు. వైసిపి హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కు తుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు రెడ్డి అప్పల నరసయ్య, రాగోలు రామకృష్ణ తదితరులు,లబ్ది దారులు పాల్గొన్నారు.

# నర్సింగరావు మనసు మెరిసెన్

## భోగాపురం వన్ పాఠశాల అభివృద్ధికి రూ.20వేలు అందజేసిన బొడ్డ నర్సింగరావు



**భోగాపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ దీటుగా వెళ్లాలంటే ఇటు ఉపాధ్యాయులు అటు సమాజ సేవకుల దాతృత్వ సేవా గుణాలే కారణమని మండల విద్యాధికారులు రమణమూర్తి, చంద్రమౌళి అన్నారు. భోగాపురం వన్ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహావిష్కరణలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామానికి చెందిన శ్రీకృష్ణ జూనియర్, డిగ్రీ కళాశాల చైర్మన్ బొడ్డ నర్సింగరావు పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహానికి పెయింటింగ్స్, పీఠం, టైల్స్, రేకుల షెడ్ నిర్మాణానికి రూ.20వేలను ఇచ్చి ఈ వసతులను ఏర్పాటు చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలనే కాకుండా ఇలా నేనున్నానంటూ ముందుకు వచ్చే వారి ద్వారానే పాఠశాలలు మరింత అభివృద్ధి పథంలో నడుస్తాయని వారు ఎంఈఓ లు పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.మహాలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల చదువుల్లో కూడా మంచి ఫలితాలు రావడం పై ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా నర్సింగరావును ఉపాధ్యాయ సిబ్బందితోపాటు గ్రామ పెద్దలు అతన్ని ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది.



# ఎస్‌విఆర్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు



**బాడంగి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** బాడంగి ఎస్‌విఆర్ స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ డే కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరెస్పాండెంట్ బి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని రేకెత్తించింది. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ తెలుగు పండిట్ ఏబీసీహెచ్ సూర్యనారాయణ మాస్టర్ పాల్గొని శాస్త్ర విజ్ఞానం ఆధునిక సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొ న్నారు. విద్యార్థులు సృజనాత్మకతతో ముందుకు సాగి శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవరుచుకోవాలని సూచించారు. రిటైర్డ్ సైన్స్ టీచర్ గుల్ల లక్ష్మణరావు మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థిలో పెంపొందాల్సిన అత్యవసర గుణమని తెలిపారు. ప్రశ్నించే స్వభావం, పరిశీలన, పరిశోధనాత్మక ఆలోచనలే శాస్త్ర అభివృద్ధికి మూలస్తంభాలని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, ఆవిష్కరణలు, ప్రయోగాల ప్రదర్శ నలు ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక విజ్ఞానం, ఆరోగ్య సంరక్షణ వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ బలగ లక్ష్మణరావు తెలిపారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కొవ్వాడలో బీటీ రోడ్డు కోసం రీ సర్వే

## మాధవమ్మ ఆశీస్సులతో రూ.2 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణానికి శ్రీకారం



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** కొవ్వాడ కోట్ల ఇలాకాలో మరో బీటీ రోడ్డు నిర్మాణానికి నోచుకోనుంది. ఇప్పటికే తన సొంత పంచాయతీ అయిన కొవ్వాడ నుంచి పరిసర గ్రామాలకు రహదారులను అనుసంధానిస్తూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన జనసేన నాయకుడు, సర్పంచ్ కోట్ల రఘు తాజాగా కొవ్వాడ నుంచి హరిజన స్మశాన వాటిక మీదగా చూడమ్మా అగ్రహారం జాతీయ రహదారికి అనుసంధానిస్తూ బిటి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ కోట్ల రఘు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా రహదారి నిర్మాణానికి రీసర్వే కార్యక్రమాన్ని శనివారం దగ్గరుండి నిర్వహించారు. ఇప్పటికే గ్రావెల్ రోడ్డు గా ఉన్న ఈ రహదారికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయడంతో 40 అడుగుల వెడల్పుతో 1.5 కిలోమీటర్ల మేర డిటి రోడ్డును నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను కల్పించనున్నట్లు సర్పంచ్ కోట్ల రఘు పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**కొత్తవలస. ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కంటకాపల్లి గ్రామ సచివాలయం పరిధిలో కొత్త సుంకరపాలెం గ్రామంలో శనివారం ఉదయం మహిళా పోలీస్ శోభారాలతో కలిసి గ్రామ కార్యదర్శి ప్రియాంక వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇంటింటికి వెళ్లి 1వ తారీకు ఆదివారం కావడంతో ముందు రోజు 28వ తారీఖున పించిన పంపిణీ చేశారు కంటకాపల్లి పంచాయతీలో 375 మంది పింఛన్లు పంపిణీ జరిగిందని కార్యదర్శి ప్రియాంక తెలిపారు.

## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం



**చీపురుపల్లి ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చీపురుపల్లి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రారంభించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు వి.అనిత, కె.శ్రీనివాసరావు, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, కూటమి నేతలు, జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి విద్యార్థినులతో ముచ్చటించారు. హెచ్‌పివి వ్యాక్సినేషన్ వల్ల క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని విద్యార్థినులకు వివరించారు. సీఎం సమక్షంలో 14 ఏళ్ల లోపు విద్యార్థినులకు వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేసారు. హెచ్‌పీవీ వల్ల ఉపయోగాల గురించి విద్యార్థినులకు సీఎం చంద్రబాబు తెలిపారు. క్యాన్సర్ రాకుండా రక్షణ కోసం ఈ వ్యాక్సినేషన్ ఇస్తున్నామన్నారు. సంజీవని కార్యక్రమంలో భాగంగా డిజిటల్ హెల్త్ రికార్డుల్లోనూ వ్యాక్సినేషన్ డేటా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణం పరిశు భ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలన్నారు. ఆసుపత్రికి అడ్వైజరీ కమిటీని కూడా నియమించాలని అధికారులకు తనాయకులకు సూచించారు. ఆసుపత్రి వార్డుల్లో రోగులను పరామర్శించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి





**రామభద్రపురం మేజర్ న్యూస్ :** విద్యార్థులు ప్రాథమిక స్థాయినుండే శాస్త్రీయ దృక్పథం, విజ్ఞానం పెంపొందించుకోవాలని తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని నాయుడు వలస ప్రాథమికోన్నత పాఠశాల ఆంగ్ల భాష బోధనోపాధ్యాయులు జెసి రాజు అన్నారు. పాఠశాల హెచ్ ఎమ్ అర్ వెనుకేఆద్వర్యంలో పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహిం చారు. ముందుగా ఉపాధ్యాయులు ,విద్యార్థులు సర్ సివి రామన్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యా యిని జగదీశ్వరి పర్యవేక్షణలో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్ట్ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. డ్రిప్ ఇరిగేషన్,ఆటో మేటిక్ వీధి దీపాలు, భూమి రాత్రి ,పగలు ఏర్పడటం తదితర నమూనాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ నమూనాలను ఎంపిక చేసి విద్యార్థు లకు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యా యులు సైన్స్ ఉపాధ్యాయిని ని ఘనంగా సత్కరించారు.అనంతరం వేణు మాట్లాడుతూ సైన్స్ మరింతగా వృద్ధిచెందాలంటే విద్యార్థులకు లాబ్ సౌకర్యాలు పంచాలి, ప్రజల్లో సైన్స్ పట్ల అవగాహన కల్పించాలి. నేటి సమాజంలో మూఢ నమ్మకాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. సైన్స్‌తో ఆ మూఢ త్వాన్ని జయించటమే మనముందున్న పెద్ద సవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు రాజమ్మ, కృష్ణంనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను పంపిణీచేసిన వైస్ ఎంపీపీ పాలవలస గౌరు



**బాడంగి, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ ఎరుకల పాకల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు ఇంటి వద్దేకే వైస్ ఎంపీపీ పాలవలస గౌరు, సర్పంచ్ పాలవలస పార్వతిలు వెళ్లి వారు ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పింఛన్ల మొత్తాన్ని పెంచడంతో పాటు ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి నగదు అందజే స్తోందన్నారు. మార్చి 1వ తేదీన ఆదివారం కావడంతో ఈ నెల పింఛన్లను ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 28న పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారని వైస్ ఎంపీపీ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మెన్ బంగార్రాజు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజు కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి 7వ వార్డులో ఇంటింటికి వెళ్లి శనివారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా సామాజిక పింఛన్ల పైకాన్ని రెట్టింపు చేశామని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని పేద, బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు.

పింఛన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా ప్రభుత్వ భరోసాకు ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే సచివాలయాల్లో తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ ప్రతినిధి గేదెల రాజారావు, టిడిపి నగరపంచాయతీ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు, జిల్లా కార్యదర్శి చందక గౌరి, నాయకులు ఆల్తి శ్రీనువాసరావు, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, కమిషనర్ ఎస్.జనార్ధన్ రావు, కాళ్ల రాజశేఖర్, కలిశెట్టి కన్నంనాయుడు, చందక శంకరరావు, తదితరలు పాల్గొన్నారు.

### పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా..

# పోలిపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కర్రోతు



**భోగాపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెదేపా ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని పోలిపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా తాము కృషి చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాలలో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు.

ప్రజలతో సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కూడా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యన్నారాయణ గారు, ఎఫ్.ఎస్. సీ.ఎస్ ప్రెసిడెంట్ రామునాయుడు, పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కర్రోతు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు పతివాడ పెద్ద శంకర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకం.. భరోసా.. కూటమి లక్ష్యం..

### - విజయనగరం పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి



**భోగాపురం, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భోగాపురం మండలం జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉండడం అభినందనీయమని విజయనగరం పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నీలాపు అప్పల రామిరెడ్డి అన్నారు. భోగాపురం మండలం దిబ్బలపాలెం గ్రామంలో శనివారం ఇంటింటికీ వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా సంక్షేమ పథకాలను నేరుగా వారి గడపకు చేరుస్తూ సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్రతి నెల అర్హులైన లబ్ధిదారులందరికీ రూ.4వేల చొప్పున అలాగే ఇతర అర్హతల ఆధారంగా మరింత ఎక్కువ మొత్తంలో పింఛన్లను అందజేస్తూ వారి జీవితాల్లో నమ్మకం, భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మంది పెన్షన్ దారులకు ప్రతి నెల 1వ తేదీన రూ.2,743.99 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా ప్రధాన కార్యదర్శి గాబు ఆదినారాయణ, నీలాపు లక్ష్మణ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఈశ్వర్ రావు, లైన్ మ్యాన్ రాంప్రసాద్, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో సైన్స్ అండ్ టెక్నాలజీకి అరకొరకేటాయింపులు : ఎంఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ సన్యాసి రాజు




**నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** బడ్జెట్ లో సైన్స్ అండ్ టెక్నాలజీకి అరకొర కేటాయింపులు చేయడం వల్ల భారత్ నోబెల్ ప్రైజ్ కి దూరమైందని ఎంఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఎస్ సన్యాసిరాజు పేర్కొన్నారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజులు పాటు నిర్వహించిన జాతీయ సైన్స్ దినో త్సవం శనివారం ముగిసింది. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన సన్యాసి రాజు మాట్లాడుతూ రామన్ ఎఫెక్టు వచ్చిన తరువాత 98 సంత్సరాలు అయినా కూడా ఒక నోబెల్ ప్రైజ్ కూడా మన దేశానికి రాకపోవడం శోచనీయమన్నారు. బడ్జెట్ లో అరకొర కేటాయింపుల వల్లే శాస్త్రవేత్తలు వచ్చినా నోబుల్ ప్రైజ్ స్థాయికి మనదేశం చేరుకోలేకపోతుందన్నారు. భవిష్యత్తులో ఆదిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శాస్త్రీయ దృక్పథం, ఆవశ్యకత- యువత పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు రాజగోపాల్, ఉపాధ్యక్షులు చీకటి దివాకర్, రమన్ ప్రభాత్ హాజరయ్యారు. మూఢనమ్మకాల సీక్రెట్స్ ను చూపించి అవి శాస్త్రీయ దృక్పథంతో కూడుకున్నవని వాటిని గుడ్డిగా నమ్మకూడదని శాస్త్రీయ దృక్పథంతోనే చూస్తే పరిష్కారాలు లభ్యమవుతాయని వారు తెలియపరిచారు. రెండో రోజు విద్యార్థుల మధ్య పి.పి.టి పోటీలు నిర్వహించారు. వికసిత్ భారత్ మహిళా శాస్త్రవేత్తలు అనే అంశంపై విద్యార్థులు అనేక పి.పి.టి లు తయారు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.అప్పారావు అకాడమిక్ కోఆర్డినేటర్ పి. రూప వాణి, ఐ.క్యూ.ఎ.స్సి కోఆర్డినేటర్ జయపాల్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

## ఘనంగా అభయ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



**కొత్తవలస ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని అర్ధాన్న పాలెం సమీపంలో గల అభయ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు రామనాయుడు సతీమణి అచ్చి అమ్మ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి స్వామివారికి ధూపదీప నైవేద్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు . కొత్తవలస ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ. మాజీ ఎంపీపీ గొరపల్లి శివ బి కృష్ణ మరికొంతమంది భక్తులు స్వామివారికీ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం భారీ అన్న సమారాధన సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## బోరా నాగరాజు నూతన గృహప్రవేశంలో సిరమ్మ



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** ఉమ్మడి విజయనగరం జిల్లా భీమిలి నియోజకవర్గం 3వ వార్డులో బోరా నాగరాజు నూతన గృహప్రవేశోత్సవం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ శుభప్రద కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ప్రత్యేక ఆహ్వానంతో పాల్గొని, కుటుంబ సభ్యులతో కలిసి శుభాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి షణ్ముఖరావు (జీవీఎంసీ 3వ వార్డు ఇంచార్జ్), అల్లిపిల్లి నర్సింగరావు (జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు), ప్రజాప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు అందరూ హాజరై, ఘనంగా ఆశీర్వదించారు.

## ఘనంగా టైలర్స్ దినోత్సవం




**రామభద్రపురం, ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఆరికతోట గ్రామంలో శనివారం టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏటా ఫిబ్రవరి 28న టైలర్స్ డేగా ప్రకటిం చడంతో వీరంతా సమావేశమవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా టైలర్స్ సంఘం నాయకులు పెంకి రాము, సీరావు భాస్కరరావు ఆధ్వర్యంలో ఈ దినోత్సవం విశిష్టతను వివరించారు. అలాగే టైలర్స్ సంఘంప్రతినిధి సీహెచ్. కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ ఆధునిక ప్రపంచంలో రెడీమేడ్ వస్త్రాలు రావడం వల్ల టైలర్స్కు ఉపాధిలేక ఎన్నో ఇబ్బందులు పడుత న్నారని అన్నారు. దీనివలన చాలా మంది టైలర్స్ పొట్టకూటికోసం వలసలు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలంటే అతని వస్త్రాలం కరణే ప్రధానమని అన్నారు. తాము ధరించిన వస్త్రంబట్టి అతినికి సమాజంలో విలువ ఉంటుందని అన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టైలర్ల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే టైలర్స్కు బ్యాంకు రుణాలు, పక్క ఇళ్లు, ప్రత్యేకంగా పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే టైలర్స్ ఐకమత్యంతో ఉండడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ సంఘం నాయకులు నారాయణరావు, వెంకటరావు, శంకర్, బసవ సతీష్, తిప్పాన పంచముఖి, కున్నాన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

### – ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు





**కొత్తవలస (మేజర్ న్యూస్) :** మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం ఆయా ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు చింతల దిమ్మ సమీపంలో గల చెంచురియన్ పాఠశాల ప్రిన్సిపల్ బి రమణ ఆధ్వర్యంలో సైన్స్ డే నిర్వహించగ్రూపు-4 రాకెట్లు, వాల్కనోస్, ఫారెస్ట్ సంరక్షణ కోసం మరియు వేస్ట్ మెటీరియల్ నుంచి బొమ్మలు తయారు చేయటం, రీసైకిల్ చేయటము మరియు చాలా రకాల ప్రాజెక్ట్స్ చేసారు .అర్ధానపాలెం సమీపంలో గల ఆదర్శ పాఠశాలల్లో ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులకు ఈజీ రైటింగ్ సైన్స్ ప్రాజెక్ట్ సైన్స్ రంగోలి తదితర వాటిపై పోటీలో నిర్వహించారు ఈ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశాంత పత్రాలను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, ఆవిష్కరణలు, ప్రయోగాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 1 శ్రీదేవి. 2. శ్రీనివాస రావు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ కొత్తవలస ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను తిలకించి ప్రతి విద్యార్థికి సైన్స్ పై అవగాహన ఉండాలని వారన్నారు. మెరుగైన భవిష్యత్తు కోసం విద్యార్థులు విద్య పైనే ఏకాగ్రత ఉంచాలని సైన్స్ ను పర్యావరణ పరిరక్షణ కోసం ఉపయోగించాలనితెలిపారు. ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతతో ముందుకు సాగి శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవరుచుకోవాలని విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సైన్స్ టీచింగ్ స్టాఫ్ సిహెచ్ శ్రీనివాసరావు బి రత్నకుమార్ టి ఆర్ పారిజాతం జి శ్రీ లిఖిత పిఎవిఎస్ గణేష్. ఎస్కే ప్రవీణ్ బేగం . శివప్రసాద్ .అనురాధ అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పారసాం ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** మండలంలో పారసాం ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైన్సు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో 60 సైన్స్ ప్రాజెక్టులు పైగా విద్యార్థులు ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా నెల్లిమర్ల ఎంఈఓ 2 సిద్ధాంతం త్రినాధరావు హాజరయ్యారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ రాంబాబు పర్యవేక్షణలో సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్సు ఉపాధ్యాయులు వై హిమమణి, టి గోవిందరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైన్స్ అండ్ టెక్నాలజీ జీవితానికి దిశానిర్దేశం : హెచ్ఎం గోపాలనాయుడు




**రామభద్రపురం మేజర్.న్యూస్ 28.పిబ్రవరి :** సైన్స్ అండ్ టెక్నాలజీ మానవ జీవితాలకు దిశానిర్దేశం చేసే మార్గాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలనాయుడు అన్నారు. పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రపంచాన్ని శాసిస్తుంటాయని, విజ్ఞానవంతమైన ప్రపంచం రానుందన్నారు. ఈ సందర్భంగా వంద ప్రయోగాలు, ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ముఖ్యంగా రాకెట్ ప్రయోగాలు, సౌర విద్యుత్ తదితర ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుక ఎన్నాయి. అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం శనివారం పదవీవిరమణ చేస్తున్న సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రముఖ కలవి, కార్టూనిస్టు కిలవర్తి దాలినాయుడు (దానా)ను దుస్సాలువతో సత్కరించారు.

అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఎస్.రామారావు, కే.రామారావు, స్టాఫ్ సెక్రటరీ జీసీహెచ్.శర్మ, ఉపాధ్యాయులు ప్రభాకరరావు, దమయంతి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సీవి.రామన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ప్రతి ఒక్కరూ మెడిటేషన్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడతాయి: బ్రహ్మా కుమారీష్



**బొబ్బిలి, ఫిబ్రవరి 28: మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ మెడిటేషన్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఎంతో మేలు చేకూరు తుందని బ్రహ్మ కుమారీష్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు విజయనగరం జిల్లా బొబ్బిలి లో శనివారం ప్రజా పిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం నూతన భవన ప్రారంభోత్సవాలలో భాగంగా మెడిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. బొబ్బిలి యుద్ధ స్తంభం దగ్గర టీచర్స్ కాలనీ లో ప్రజా పిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం యొక్క పరమాత్మ అనుభూతి ధామ్‌లో వరల్డ్ హెడ్ క్వార్టర్ మౌంట్ అబూ రాజస్థాన్ నుంచి ముఖ్య అతిదిగా వచ్చిన రాజయోగి చోటే లాల్ భాయ్ జీ రాజయోగిని అన్నపూర్ణ అక్కయ్య విజయనగరం, రాజయోగిని శశి కళ అక్కయ్య విశాఖపట్నం బి.కె.జ్ఞాన రత్నం అక్కయ్య పార్వతీపురం రాజయోగిని రాజేశ్వరి అక్కయ్య బొబ్బిలి కేంద్ర ఇన్చార్జి , ఈ జ్ఞాన యోగిల ద్వారా జ్ఞాన అమృతం వినిపించి ఆత్మ తో పరమాత్మ ను జోడించే రాజయోగ మెడిటేషన్ గురించి చెప్పి పరమ్ పిత పరమాత్మను పొందే అనుభూతి కలిగించారు. ప్రతి ఒక్కరూ దుఃఖాన్ని దూరం చేసుకొని సుఖం శాంతి ఆనందం పొందే అద్భుత రాజయోగ మెడిటేషన్ చెప్పి 5 నిమశాల్లో చేయించి ఆనందాన్ని కలిగించారు. అందరూ రాజయోగ మెడిటేషన్ నేర్చుకొని సుఖ శాంతులు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 6 మండలాలు నుంచి ఆధ్యాత్మిక సోదర్లు హాజరైయ్యారు . ఈ భవనములో 250 మందికి రాజయోగ మెడిటేషన్ శిక్షణ ఇచ్చే సౌకర్యం కలదు . ఎవరైనా సరే కుల మత భేదం లేకుండా ఈ రాజయోగ మెడిటేషన్ నేర్చుకోవాటానికి ఈ నంబరు కు 9381238329 సంప్రదించండి. వైఎస్ఆర్సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ శంబంగి వేణుగోపాల నాయుడు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

# ఎస్సైని ఘనంగా సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

### శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి, మీ సేవలు చిరస్మరణీయం : జిల్లా ఎస్పీ

### ఉద్యోగ విరమణ అనేది వృత్తికే గాని శరీరానికి కాదు : జిల్లా ఎస్పీ



**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** పోలీస్ శాఖలో 36 సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు ఉత్తమ సేవలు అందించి ఎన్నో సమస్యలను ఎదురొడ్డి, కష్ట నష్టాలు ఓర్చి ఆరోగ్యంగా, ఆనందంగా పదవీ విరమణ చెందటం అదృష్టమని, అలా ఆనందంగా, ఆరోగ్యంగా పదవీ విరమణ చేస్తున్న మీకు పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక శుభాకాంక్షలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, తెలిపారు. శని వారం జిల్లా పోలీస్ శాఖ లో దోనుభాయి ఎస్సై గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చెందిన షేక్ మస్తాన్ ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడి శాలువా, పూలదండలతో సత్కరించి, జ్ఞాపికను,బహుమతిని వారికి అందజేసి పదవీ విరమణ శు భాకాంక్షలు తెలియజేశి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూలి.... పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ప్రవేశించి సుమారు 36 సంవత్సరాల పాటు ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేసి, విశేష సేవలు అందించి పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు.

సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ చెందిన వారి కుటుంబ సభ్యుల వివరాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆనందంగా గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి కలవవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్ లను అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పదవీ విరమణ పొందిన దోనుభాయి ఎస్సై షేక్ మస్తాన్ మాట్లాడుతూ మమ్మల్ని ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలకడం, సత్కరించడం మా జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సిఐ రమణమూర్తి, సోషల్ మీడియా సిఐ శ్రీనివాసరావు, ఏఆర్ ఆర్ఐ లు నాయుడు,రాంబాబు, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది, పదవీ విరమణ పొందిన దోనుభాయి ఎస్సై షేక్ మస్తాన్ గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఫైలేరియా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

### పెదపెంకిలో ఫైలేరియా బాధితురాలిని పరామర్శించిన కలెక్టర్



**బలిజిపేట, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** జిల్లాలో ఫైలేరియా (బోదకాలు) వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి ఆదేశించారు. శనివారం బలిజిపేట మండలం పెదపెంకి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, గ్రామానికి చెందిన ఫైలేరియా బాధితురాలు బోనుమద్ది ఈశ్వరమ్మ ఇంటికి వెళ్లిన కలెక్టర్, ఆమె ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వ్యాధి తీవ్రత, ప్రస్తుతం ఆమెకు అందుతున్న వైద్య సేవలు, మందుల సరఫరా తీరుపై ఆరా తీశారు.



ప్రభుత్వం అందిస్తున్న మందులను క్రమం తప్పకుండా వాడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకుంటూ, ఆమెకు ధైర్యం చెప్పారు.

**అధికారులకు కీలక ఆదేశాలు :** ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని ఫైలేరియా బాధితులందరికీ ఎటువంటి అంతరాయం లేకుండా అవసరమైన మందులను నిరంతరం సరఫరా చేయాలన్నారు. దోమల నివారణకు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫైలేరియా వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాను ఫైలేరియా రహితంగా తీర్చిదిద్దేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి, స్థానిక వైద్య అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పెదపెంకి గ్రామ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు : కలెక్టర్



**బలిజిపేట, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** పెదపెంకి గ్రామ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం బలిజిపేట మండలంలోని పెదపెంకి గ్రామంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని ప్రతి వీధిని సందర్శించి, స్థానిక ప్రజలతో ముఖా ముఖి మాట్లాడి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో సిసి రోడ్లు లేకపోవడం వల్ల వర్షపు నీరు నిల్వ ఉండి, దోమల వ్యాప్తితో ప్రజలు ఫైలేరియా బారిన పడుతున్నారని కలెక్టర్ గుర్తించారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, గ్రామంలో సిసి రోడ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే దోమల నిర్మూలనకు గ్రామమంతా ఆయిల్ బాల్స్ వేయాలని మరియు పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరగాలని, ప్రతి ఇంటికీ తాగునీరు అందాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం తక్షణమే సర్వే నిర్వహించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే, అవసరమైన చోట్ల నూతన విద్యుత్ స్తంభాలను మంజూరు చేయాలని సూచించారు. వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు రాకుండా ఉండేందుకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని,మురుగునీటి కాలువల్లో నీరు నిల్వలు లేకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం జరగకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో పిడి డిఆర్డిఏ ఎం.సుధారాణి, జిల్లా ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, జిల్లా పంచా యతీ అధికారి టి.కొండలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి రమేష్ రామన్, జిల్లా మలేరియా నియంత్రణ అధికారి వై.మణి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# చంద్ర గ్రహణం కారణంగా శంబర పోలమాంబ ఆలయం మూసివేత..

### ఈనెల 3వ తేదీన ఉదయం అమ్మవారి భోగం అనంతరం మూసివేత



**మక్కువ, ఫిబ్రవరి 28, (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో ప్రఖ్యాత గాంచిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా మూసివేస్తున్నట్టు చీఫ్ ఫెస్టివల్ అధికారి ఎస్ రాజారావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 3వ తేదీ ఆరవ మంగళవారాన్ని పురస్కరించుకొని భక్తులు ఎవ్వరు కూడా అమ్మవారి దర్శనానికి రావద్దని ఈ సంద ర్భంగా వారు తమ ప్రకటనలో తెలిపారు. ఈనెల మూడవ తేదీ మంగళ వారం ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ గ్రస్తోదయ చంద్ర గ్రహణం పురస్కరించుకొని ఆ రోజు ఉదయం నిత్య కార్యక్రమములు , అమ్మవారికి భోగం నివేదించి, ఆలయం తలుపులు మూసి వేయడం జరుగునని చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్ రాజారావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ తెలియజేశారు. మరుచటి రోజు నాల్గవ తేదీ బుధవారం ఉదయం నుండి శ్రీ పోలమాంబ అమ్మవారి దర్శనం యధావిధిగా పునః ప్రారంభం జరుగునని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. భక్తులు ఈ విషయం గమనించాలని ఈ సందర్భంగా వారు తమ ప్రకటనలో తెలియజేశారు.

# రావుపల్లి గ్రామానికి కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ

### – పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ బొంతాడ మహేష్

### – పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లను మం జూరు చేయడం జరుగు తుందని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వ రరావు (మహేష్) అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామానికి చెందిన గుంట్రెడ్డి సరోజిని,నారంశెట్టి లక్ష్మి లకు నూతనంగా మంజూరైన వితంతు పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమా వేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ మాట్లాడుతూ పేదల ముఖంలో ఆనందం చూడ డమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొ న్నారు. పింఛన్లు పంపిణీ కేవలం సంక్షేమము మాత్రమే కాదని ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలి పారు. ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లు పంపిణీ చేస్తున్నప్పటికీ నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. గ్రామ పంచా యతీ సర్పంచ్ ఉరిటి నిర్మల మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభు త్వం పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ మాస్టారుతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రయాణ భద్రతే ముఖ్యం



**పాలకొండ,మేజర్ న్యూస్ :** విద్యార్థుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీ పురం ఏఎస్పీ మనీషా రెడ్డి ఉత్తర్వులతో పాలకొండలో స్కూల్ బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ తంగి వేణుగోపాలరావు మరియు పట్టణ పోలీసులు పాల్గొని డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై దిశానిర్దేశం చేశారు. వాహనం నడిపేటప్పుడు అతివేగం పనికిరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు వాడకూడదని, వాహన ఫిట్నెస్ తనిఖీలతో పాటు బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యాలు డ్రైవర్లకు ప్రతిరోజూ బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల భద్రత కోసం అందరూ సమన్వ యంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ

**రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు**
**సంతోషపురంలో పింఛన్ల పంపిణీ చేసిన అంబటి రాంబాబు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మార్చి నెలకు సంబంధించి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఎన్ టి ఆర్ భరోసా ఫించన్ లను డబ్బులను ఒకరోజు ముందే పంపిణీ చేయడం జరిగిందని మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) అన్నారు.మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీలో శనివారం పేదల సేవలలో భాగముగా ఎన్ టి ఆర్ భరోసా ఫించన్‌లను రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు మాట్లాడుతూ పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.పింఛన్లు పంపిణీ కేవలం సంక్షేమము మాత్రమే కాదని ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలి పారు.ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లు పంపిణీ చేస్తున్నప్పటికీ మార్చి 1 ఆదివారం కావడంతో ఈ సందర్భంగా ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని సర్పంచ్ అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు దత్తి పరిశినాయుడు, నగిరెడ్డి వెంకట నాయుడు, కిల్లాడ తిరుపతిరావు, గాడి వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో బాల్య వివాహ రహిత మన్యం జిల్లాగా తీర్చిదిద్దాలి

**– లీగల్ ప్రొబేషన్ ఆఫీసర్ పి.శ్రీధర్**



**సీతానగరం, ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** సమష్టి కృషితో బాల్య వివాహ రహిత మన్యం జిల్లాగా పార్వతీపురంను తీర్చిదిద్దాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ ప్రొబేషన్ ఆఫీసర్ పి.శ్రీధర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సీతానగరం మండలంలోని గాదెలవలస, ఆర్.వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ ప్రొబేషన్ ఆఫీసర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, “బాల్య వివాహ రహిత మన్యం జిల్లా”గా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ‘మంచి స్పర్శ – చెడు స్పర్శ’ గురించి అవగాహన కల్పించారు. టీనేజ్ గర్భం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు సామాజిక నష్టాల గురించి వివరించారు. పోలీస్ సేవలు, మహిళలపై వేధింపుల నివారణకు అందుబాటులో ఉన్న వన్ స్టాప్ సెంటర్ సేవలు మరియు మిషన్ వాత్సల్య పథకం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరితో కలిసి “బాల్య వివాహ రహిత మన్యం జిల్లా–ఆంధ్రప్రదేశ్” కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ జి.తవిటినాయుడు, ఔట్రీచ్ వర్కర్ ఆర్.హరికృష్ణ, మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు. అలాగే వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ పల్లవి, కేసు వర్కర్ గౌరీశ్వరితో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సదస్సులో సుమారు 275 మంది విద్యార్థినీ విద్యార్థులు చురుగ్గా పాల్గొని అవగాహన పొందారు.

# వాతావరణ మార్పులతో ఆరోగ్యంపై ప్రభావం

**– వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ – వాతావరణ మార్పులు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన**
**– సీజన్ మారినప్పుడల్లా ఆరోగ్యంపై ప్రభావం చూపడం సహజం – అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది..డాక్టర్ తిరుమలప్రసాద్**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ఆరోగ్య పరిరక్షణలో తినే తిండి,చేసే వ్యాయామం, జీవనశైలి ఎంత ప్రాముఖ్యమో...వాతావరణ ముది కూడా అంతే కీలక భూమిక... సీజన్ మారినప్పుడల్లా ఆరోగ్యంపై ప్రభావం పడటం సహజం.మారు తున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు.

ఈమేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా తీసు కోవలసిన జాగ్రత్తలపై వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ సూచించారు.గ్రామ పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బంది ఆధ్వర్యం లో వాతావరణ మార్పులు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కాలానుగుణంగా మారు తున్న వాతావరణ పరిస్థితులకు తగ్గట్టుగా తగు జాగ్రత్తలు పాటిం చాలని, లేకపోతే అనారోగ్య సమ స్యలు తలెత్తుతాయని తెలిపారు. వేసవి కాలం ప్రారంభం కానున్న నేపధ్యంలో వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని,వేడి సంబంధిత వ్యాధులకు గురికా కుండా కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీహైడ్రేషన్ చెందకుండా వీలైనప్పుడల్లా తగి నంత నీరు త్రాగాలి, ప్రయాణాల్లో వెంట నీటిని తీసుకెళ్లాలి, ఓఆర్ ఎస్,నిమ్మరసం,మజ్జిగ,మొదలగు ఇంట్లో తయారు చేసిన పానీయాలు సిద్ధం చేసుకోవాలని, శాఖాహారం, నీటి పరిమాణం కలిగి ఉండే పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. సూర్యరశ్మికి నేరుగా బహిర్గతం కాకుండా గొడుగు,టోపీ,టవల్ లేదా ఇతర సంప్రదాయ తలపాగాను ఉపయోగించాలన్నారు. వాతావరణ శాఖ సూచనలు తెలుసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, పలు శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామ న్నారు.దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూ అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.గ్రామ పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వాతావరణ మార్పులు ఆరోగ్య జాగ్రత్తలపై మరింత అవగాహన కల్పించాల్సి ఉందని డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.

# ఆయుర్వేదంతో మెరుగైన ఆరోగ్యం : డాక్టర్ హేమాక్షి






**జియ్యమ్మవలస (పార్వతీపురం) ఫిబ్రవరి28 మేజర్ న్యూస్:** గ్రామీణ స్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఆయుర్వేద వైద్య సేవలతో పాటు,ఆయుర్వేద వైద్యం ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్నామని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. మారుమూల గ్రామమైన వనజ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలువురికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా వాత వ్యాదులు, దగ్గు, పడిశము, ఆస్తమా, ఇతర శ్వాస సంబంధిత సమస్యలు, జీర్ణకోశ సమస్యలు, మలబద్ధకం, దీర్ఘకాలిక రుగ్మతలు, చర్మ సంబంధిత సమస్యలకు పరీక్షించి ఆయుర్వేద మందులు అందజేశారు. అలాగే మందులు వినియోగించే విధానాన్ని వివరించారు. 90 మందికి పైగా గ్రామస్థులు శిబిరాన్ని వినియో గించుకున్నారు. అనంతరం డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి మన దేశ ఆయుర్వేద వైద్య విధానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఎన్నో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, రుగ్మతలు ఆయుర్వేద వైద్యంతో సత్ఫలితాలు పొందాయని, అంతేకాక ఆయుర్వేదంతో రోగనిరోధకశక్తి బల పడి మెరుగైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని, మన పరిసరాల్లో కూడా ఆయుర్వేద ఔషధ గుణాలున్న మొక్కలు ఎన్నో ఉన్నాయని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన జెఏసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నిమ్మక. జయరాజ్, ఆయుష్ స్టాఫ్ శ్రీనివాసరావు, విజయ, పైడితల్లి, పద్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి వీడి వైసీపీలో చేరిన అజ్జాడ గ్రామం నాయకులు

**– ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) సమక్షంలో వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు**



**బలిజపేట(విజయనగరం) ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** మండలం, అజ్జాడ గ్రామానికి చెందిన అధికార టీడీపీ పార్టీకి చెందిన నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అక్కెన ఎల్లం నాయుడు, ఆజ్జాడ వైస్ సర్పంచ్ కాగాన అప్పలనాయుడు వీరు ఇరువురు పార్వతీపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగా రావు ఆధ్వర్యంలో ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీ పార్టీ వీడి వైసీపీలో చేరడం జరిగింది. వారికి జడ్పీ చైర్మన్ వైసిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు వారికి సాదర స్వాగతం పలుకుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం అందరితో కలిసి కష్టపడి పనిచేయాలని పార్టీలో అందరికీ తగిన గుర్తింపు లభిస్తుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులతో పాటు నియోజక వర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, సర్పంచ్ కురిటి మోహనరావు, యువజన విభాగం అధ్యక్షుడు రణదేవ్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నరసీపురం పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం



**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** మన్యం జిల్లా నర్సిపురం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయులు బోను సత్యనారాయణ అధ్యక్షతన విజ్ఞాన శాస్త్ర కృత్యాల ప్రదర్శన అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ ఉపాధ్యాయులు భోగి కాశీవిశ్వనాధం మాట్లాడుతూ, నరసీపురం విద్యార్థులు జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం గర్వకారణమని, ఇది పాఠశాల కీర్తిని పెంపొందించిందని కొనియాడారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి మరియు సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేందుకు కృషి చేస్తున్న కాశీవిశ్వనాధంను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ వేడుకల్లో సైన్స్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, రమేష్‌లతో పాటు ఈశ్వర్, పట్నాయక్, గోపి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరెస్ట్ అయిన విద్యార్థులను విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ




**చీపురుపల్లి ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** యూజీసీని యధావిధిగా అమలు చేయాలని, అరెస్ట్ అయిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో యు జి సి చట్టం అమలకై మరియు హెచ్సిసిఐ చట్టానికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో అరెస్టు అయిన విద్యార్థి సంఘ నాయకులను విడుదల చేయాలని కోరుతూ గవిడి వీధి నుంచి మూడు రోడ్ల జంక్షన్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి రమేష్ మాట్లాడుతూ విద్యావ్యవస్థను నాశనం చేసేలా కేంద్ర ప్రభుత్వం వారి విధానాలను పగడ్బందీగా అమలు చేస్తుందన్నారు. దీనిలో భాగంగానే 1956 సంవత్సరంలో విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు అనుకూలంగా ఉండేందుకు యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ యూజీసీని అమలుపరిచిందని, ఇది యూనివర్సిటీలో పరీక్షలు నిర్వహించుటకై ఆయా ఆర్థిక పరిస్థితులను సమతుల్చుటకై విద్యార్థులకు అనుకూలంగా యూనివర్సిటీల్లోనే నిర్ణయాలు తీసుకునే విధంగా ఈ యూజీసీని అమలు చేయడం జరిగిందన్నారు. దీనికి వ్యతిరేకంగా హెచ్ఈ సిఐ అనే యాక్ట్‌ని తెచ్చి విద్య మొత్తాన్ని కేంద్రీకరించే పరిస్థితికి ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆరోపించారు.

ఇది ఎంతవరకు సరైంది కాదన్నారు. అలాగే జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో హెచ్ఈసిఐకి వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన పోరాటంలో 14 మంది విద్యార్థి నాయకుల పై కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. వెంటనే న్యాయంగా పోరాటం చేసిన ఈ 14 మంది మీద కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యూజీసీని యధావిధిగా అమలు చేసి హెచ్ఇసిఐ ని రద్దు చేయాలని లేనియెడల విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని దీనికి ప్రభుత్వ యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చీపురుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు వై.నాని, డి.మధులత, సహాయ కార్యదర్శులు జగదీష్, తేజ, కమిటీ నాయకులు దివాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో ప్రాణాంతకంగా మారిన పాలు, నీళ్లు : చిన్న శ్రీను ధ్వజం




**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆరోపించారు. శనివారం ధర్మపురిలోని సిరి సహస్ర రైసింగ్ ప్యాలెస్‌లో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజారోగ్య పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా మారాయని చిన్న శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. "ఎవరైనా బ్రతకడానికి పాలు, నీళ్లు తాగుతారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఆ రెండూ ప్రాణాంతకంగా మారుతున్నాయి. కల్తీ పాలు, కలుషిత నీటి కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు తరచుగా వెలుగు చూస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, సీఎం నారా చంద్రబాబు నాయుడు పాలనలో డయేరియా, ఫుడ్ పాయిజన్ ఘటనలు అధికమయ్యాయని చిన్న శ్రీను విమర్శించారు. ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని, పరిపాలనపై ప్రభుత్వం తన పట్టు కోల్పోయిందని ఆయన తెలిపారు. కురుపాం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో ఇటీవల 16 మంది విద్యార్థినులు డయేరియాతో అస్వస్థతకు గురై, వారిలో ఐదుగురిని ఆస్పత్రికి తరలించారని చిన్న శ్రీను ప్రస్తావించారు. గతంలో కూడా ఇదే పాఠశాలలో కలుషిత నీటి కారణంగా ఇద్దరు బాలికలు మృతి చెందగా, దాదాపు 100 మంది విద్యార్థినులు ఆస్పత్రి పాలయ్యారని ఆయన గుర్తుచేశారు. ఇంతటి దారుణ ఘటనల అనంతరం కూడా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 14 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లు, విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్, కలుషిత నీరు, అపరిశుభ్రత కారణంగా దాదాపు 25 ఘటనలు చోటుచేసుకున్నాయని చిన్న శ్రీను తెలిపారు. 15 జిల్లాల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, ఈ అంశాన్ని జాతీయ మీడియా కూడా ప్రధానంగా ప్రస్తావించిందని ఆయన పేర్కొన్నారు. గత 18 నెలల్లో చేబ్రోలు, విజయవాడ, గుంటూరు, గుర్ల, శ్రీకాకుళం, తురకపాలెం ప్రాంతాల్లో డయేరియా ప్రబలిందని చిన్న శ్రీను తెలిపారు. వందలాది మంది అస్వస్థతకు గురై, డజన్ల కొద్దీ మరణాలు సంభవించాయని, ముఖ్యంగా కలుషిత నీరు, అపరిశుభ్రతే ప్రధాన కారణాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయి, దాదాపు 200 మంది ఆస్పత్రుల పాలయ్యారని చిన్న శ్రీను తెలిపారు. రాజమహేంద్రవరం నగరంలో కల్తీ పాలు తాగి ఏడుగురు మరణించగా, మరికొందరు వెంటిలేటర్లపై చికిత్స పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. పోషణ ఇవ్వాల్సిన పాలు మరణానికి కారణమవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని చిన్న శ్రీను అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పరిస్థితిని సమీక్షించి, సురక్షిత నీటి సరఫరా, ఆహార భద్రత పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలని చిన్న శ్రీను డిమాండ్ చేశారు. పరిశుభ్రత ప్రమాణాలను కఠినంగా అమలు చేసి, మరిన్ని ప్రాణనష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు ప్రభుత్వం నుంచి అద్భుతాలు ఆశించడం లేదని, కనీసం ప్రాణ రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మాత్రమే కోరుకుంటున్నారని చిన్న శ్రీను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కెవి సూర్యనారాయణ రాజు, నెక్కల నాయుడు బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్ కుమార్ పాల్గొన్నారు.

## రేగ గ్రామంలో వైభవంగా శ్రీచింతాలమ్మతల్లి దేవాలయం ప్రారంభోత్సవం



**లక్క వరపు కోట ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని రేగ గ్రామం లో దివంగత గ్రామ సర్పంచ్ రావాడ నీలకంఠం నిర్మించిన శ్రీ చింతాలమ్మ తల్లి ఆలయ ప్రంభోత్సవము శనివారం అత్యంత వైభవం గా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ (సింగపూర్) స్థానిక ఎంపీటీసీ బొడ్డు గణపతి, సర్పంచ్ కర్రీ దేవుళ్ళు దుంగా వెంకట రమణ భూమిరెడ్డి స్వామి నాయుడు, భూమిరెడ్డి రామారావు, తూర్పాటి అప్పలరాజు, బోజంకి రవి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ




**లక్క వరపు కోట ఫిబ్రవరి (మేజర్ న్యూస్) :** మండలంలో శనివారం వివిధ గ్రామాలలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ సచివాలయ సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి వీడు గ్రామంలో అలాగే కొత్త పాలెం గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ అలాగే ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరును ఎంపీడీఓ అల్లు భాస్కరరావు పరిశీలించి సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఒమ్మి పాఠశాల ఎంఇఓ సందర్శన




**నెల్లిమర్ల, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** మండలంలోని ఒమ్మి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఓ యు సూర్యనారాయణ మూర్తి శనివారం సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థుల స్థాయిలను ఆయన పరిశీలించారు. అలాగే జిఎఫ్ఎల్ స్కై, మౌంటెన్, స్ట్రీమ్ లలో ఉన్న విద్యార్థులను గుర్తించారు. పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులు తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్లును పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సిఆర్ పిఎం అచ్చంనాయుడు, బి.వెంకటరమణ, వి.ఈశ్వరరావు, జి.లక్ష్మణరావు, వి.రమేష్ ఎం.రేవతి పాల్గొన్నారు.

## ఘనంగా కొట్యాడ జడ్పీ హైస్కూల్‌లో సైన్స్ డే



**లక్క వరపు కోట, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో శనివారం సర్ సివి రామాన్ పుట్టిన రోజు పురస్కరించుకొని నిర్వహించే జాతీయ సైన్స్ డేను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాలలో గల సివి రమన్ విగ్రహంకి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సివి రామన్ యొక్క గొప్ప ధనాన్ని విద్యార్థులకు తెలిపారు సివి రామన్ చేసిన ప్రయోగాలను అలాగే రామన్ ఎఫెక్ట్ 1928 లో కనుగొనడం ద్వారా అయనకి 1930లో లభించిన నోబెల్ ప్రైజ్ కోసం విద్యార్థుల కు వివరించారు ఈ ఆవిష్కరణ చేసిన రోజు ను స్మరించు కుంటూ ప్రతి ఏడాది ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ డే జరుగుతుంది అని అయన తెలిపారు ఈ కార్యక్రమం లో సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు.

## చంద్రగ్రహణం సందర్భంగా తోటపల్లి ఆలయాలు మూసివేత





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 28 (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయముతో పాటు శ్రీకోదండరామ స్వామి ఆలయాల ను సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మూసి వేయడం జరుగు తోందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు ఈనెల 3వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి మరియు కోదండరామస్వామి ఆలయాలకు దర్శనం నిమిత్తం భక్తులు రావద్దని ఈసందర్భంగా ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈనెల మూడవ తేదీ మంగళ వారం ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ గ్రస్తోదయ చంద్ర గ్రహణం పురస్కరించుకుని ఉదయం ఉభయ దేవాలయాలలో నిత్య కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉదయం 10 గంటలకు తలుపులు మూసి వేయడం జరుగుతుందన్నారు. మరుసటి రోజు 4వ తేదీన బుధవారం ఉదయం గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమాల అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులకు యధా విధిగా సర్వదర్శనం కార్యక్రమానికి అను మతించడం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడించారు. భక్తులు ఈవిషయం గమనించాలని ఈ ఓ.శ్రీనివాస్ తెలియజేశారు.

# 4న అరకులోయకు మాజీ సీఎం జగన్ రాక

- మాజీ మంత్రి అమర్ నాథ్ వెల్లడి



**అరకులోయ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మార్చి నెల 4వ తేదీన అరకులోయకు విచ్చేస్తున్నట్టు మాజీ మంత్రి,చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ. అమర్నాథ్ వెల్లడించారు. మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన తురాయిగుడ-కరాయిగుడ గ్రామాలకు చేరువలో ఉన్న హెలిప్యాడ్ ను ఆయన ఎంపీ, మాజీ మంత్రి,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ,జెడ్పీ చైర్ పర్సన్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో మాజీ మంత్రి పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించి దిశ నిర్దేశం చేసి మాట్లాడారు.అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం రెండో తనయుడు,వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం.చాణక్య వివాహ మహోత్సవానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.తమ పార్టీ అధినేత అరకులోయ ప్రాంతానికి విచ్చేస్తున్న శుభ తరుణంలో నియోజకవర్గంలో గల ఆరు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ ఘనంగా స్వాగతం పలకాలని ఆయన కోరారు.ఆదివాసి బిడ్డ వివాహ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి పాల్గొంటుండడం పట్ల పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా ఉన్న టీటీడీ కళ్యాణ మండపాన్ని మాజీ మంత్రి గుడివాడ.అమర్నాథ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా. తనూజారాణి, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి. సుభద్ర,అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ.ప్రసాద్, అరకులోయ, పాడేరు నియోజకవర్గాల పార్టీ పరిశీలకులు ఏరువాక సత్య రావు,మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు కొట్టగుల్లి. భాగ్యలక్ష్మి, శోభా హైమావతి, చింతలపూడి వెంకట్రామయ్య,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి అశోక్, శెట్టి.అప్పాలు, నరసింహమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు వైస్ ఎంపీపీలు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లీ ఫార్మా అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

-ఎముకల దృఢత్వానికి నాణ్యమైన ఆహారం తీసుకోవాలి

- లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** నేటి అధునిక ప్రపంచంలో ఆహారం తీసుకోవడంలో చాల మంది శ్రద్ధ వహించడం లేదని, మనిషి జీవన విధానంలో నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంపై దృష్టి పెట్టాలని, తద్వారానే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరం లీ ఫార్మా లిమిటెడ్ మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా విశాఖపట్నంలోని గాజువాకలో ఉన్న భాస్కర్ విద్యానికేతన్ స్కూల్‌లో , శనివారం కౌమారదశలో ఉన్న విద్యార్థుల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో సుమారు 150 మంది విద్యార్థులు హాజరైయ్యారు. వారికి ఈ వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించి, నిపుణులైన వైద్యులు మరియు పోషకాహార నిపుణులచే సలహాలు అందించారు. ప్రధానంగా ఎత్తు మరియు బరువు, నడుము మరియు తుంటి కొలతలు, చేతి పట్టు బలం, పై చేయి చుట్టుకొలత, ట్రైసెప్స్ స్కిన్‌ఫోల్డ్ మందం, హిమోగ్లోబిన్ పరీక్ష, ఫ్లెమింగో బ్యాలెన్స్ టెస్ట్ మరియు ట్యాపింగ్ టెస్ట్ , డాక్టర్ మరియు న్యూట్రిషనిస్ట్ సంప్రదింపులు తదితర పరీక్షలు నిర్వహించారు.

# పింఛన్లు పంపిణీ



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పోతంగి పంచాయతీ బీజుమరవలస, అమలగుడ గ్రామాల్లో ఇంటింటికి పింఛన్లను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. పింఛన్ల పెంపుతోపాటు ప్రతినెల నెలకు ముందే పంపిణీ కార్యక్రమంతో గిరిజనుల మదిలో కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. సొవ్వా దేముడువలస అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, టీఎన్టీయుసీ ప్రధాన కార్యదర్శి స్వామి పింఛన్లను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ దన్నేరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు భాస్కరరావు, పంచాయతీ అధ్యక్షుడు బీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో 15 మంది ఉద్యోగుల ఉద్యోగ విరమణ

- ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

- జీవీఎంసీ ఏడీసీ డి.వి రమణమూర్తి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి ఉద్యోగి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న పర్యవేక్షకులు ఎన్.రాజ్యలక్ష్మి తో పాటు ఒక జూనియర్ అసిస్టెంట్, టాక్స్ కలెక్టర్, మజ్దూర్, ఫిట్టర్ హెల్పర్, డ్రైవర్, ఏడుగురు పి.హెచ్.వర్కర్లు, ఒక ఎమ్.టి.ఎస్, ఒక అవుట్ సోర్సింగ్ వాచ్ మేన్ మొత్తం 15 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారందరి శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే నగర పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎనలేనిదని, వారి వల్లనే నగరం పరిశుభ్రత చెందుతుందని తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ చేతుల మీదుగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.1 కోటి 44 లక్షల 11 వేల 350 లు అందించి పూలమాలలతో సత్కరించి, నూతన వస్త్రాలను, జ్ఞాపికలను అందించి అభినందనలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసరు పద్మజ, సూపరింటెండెంట్ లు రియాజ్, సన్యాసిరావు, శ్రీనివాసరావు, జెమ్సు యూనియన్ నాయకులు, జివిఎంసి ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు ఘనంగా సన్మానం



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** స్థానిక మండల ఎంపీడీవో అధికారిగా పనిచేస్తున్న ప్రేమ్ సాగర్ శనివారం పదవి విరమణ చేపట్టారు ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ జడ్పిటిసి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ జడ్పిటిసి మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతోనే గుర్తింపు ఉంటుందని ఎంపీపీ ఈశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ అన్నారు. మండల అభివృద్ధికి అంకితభావంతో కూడి ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. పదవి విరమణ కేవలం విశ్రాంతికే కాదని, ఆప్యాయత అనురాగాలకు తోడుగా ఉండి, గిరిజనుల అభివృద్ధికి తగిన సలహాలు, సూచనలు ఇస్తుండాలని వారు కోరారు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఆ దంపతులతో పాటు కుటుంబీకుల సమక్షంలో ఘనంగా సత్కారించారు.

# ఇన్ చార్జ్ ఎంపీడీఓగా విశ్వనాథ్



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్తు ఇన్చార్జి ఎంపీడీఓగా విశ్వనాథ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన ప్రేమసాగర్ పదవి విరమణ చేశారు. మండల పరిషత్తు కార్యాలయంలోనే పరిపాలన విభాగ అధికారి(ఏవో)గా విధులు పదుతున్న ఆయనకు ఇన్చార్జి ఎంపీడీఓగా సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజనుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

# కాంట్రాక్టర్ల అవతారమెత్తిన వర్క్ ఇన్‌స్పెక్టర్లు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** పలు వార్డుల్లో వర్క్ ఇన్‌స్పెకర్లు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఒకే చోట ఏళ్ల తరబడి తిష్టవేశారని తెలిపారు. వార్డుల్లో పనులకు వారే బినామీల పేరుతో టెండర్లు వేసి కాంట్రాక్టు పనులు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ వీరిపై దృష్టి సారించి బదిలీలు చేయాలని సూచించారు. అలాగే ఉత్తర నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతోందని 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు చెప్పగా.. దానికి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ.. ఇదే విషయమై తానుకూడా పలుమార్లు పరిశీలించానని చెప్పారు. ఇటీవల ఐఎఫ్ఆర్ నేపథ్యంలో పోలీసుల బిజీ కారణంగా తహసీల్దార్ రక్షణ కల్పించలేకపోయారన్నారు. ఇల్లు లేని పేదలకు గృహాలు కేటాయింపు, నగరాభివృద్ధిపై మేయర్, కమిషనర్ మరింత దృష్టి సారించాలని సూచించారు. ఎండాడలోని సర్వే నంబర్ 27/1ఈలో స్థలం కబ్జా అవుతోందని, 590గజాల స్థలం విషయంలో అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. కార్పొరేటర్లకు గౌరవ వేతనం పెంచాలన్నారు. వార్డులో వర్క్ ఇన్‌స్పెకర్లు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తారని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఒకే చోట ఏళ్ల తరబడి తిష్టవేశారని తెలిపారు. వార్డుల్లో పనులకు వారే బినామీల పేరుతో టెండర్లు వేసి కాంట్రాక్టు పనులు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ వీరిపై దృష్టి సారించి బదిలీలు చేయాలని సూచించారు. అలాగే ఉత్తర నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతోందని 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు చెప్పగా.. దానికి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ.. ఇదే విషయమై తానుకూడా పలుమార్లు పరిశీలించానని చెప్పారు. ఇటీవల ఐఎఫ్ఆర్ నేపథ్యంలో పోలీసుల బిజీ కారణంగా తహసీల్దార్ రక్షణ కల్పించలేకపోయారన్నారు. ఇల్లు లేని పేదలకు గృహాలు కేటాయింపు, నగరాభివృద్ధిపై మేయర్, కమిషనర్ మరింత దృష్టి సారించాలని సూచించారు. ఎండాడలోని సర్వే నంబర్ 27/1ఈలో స్థలం కబ్జా అవుతోందని, 590గజాల స్థలం విషయంలో అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. కార్పొరేటర్లకు గౌరవ వేతనం పెంచాలన్నారు.



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** సమాజ శ్రేయస్సుకు శాస్త్రవిజ్ఞానం దోహదపడుతుందని ఐఐటి కాన్పూర్ పూర్వ ఆచార్యులు ఎస్. అనంత రామకృష్ణ అన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ సైన్స్ డే వేడుకలలో రెండవ రోజు కార్యక్రమాలను ఆయన ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తో కలిసి జెండాఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీగా సైన్స్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కార్యాలయం వద్ద బెలూను ఎగురవేసారు. ఏయూ భౌతిక శాస్త్ర విభాగం వద్దకు వెళ్లారు. అక్కడ నోబెల్ బహుమతి గ్రహీత సి.వి రామన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్వెన్షన్ సెంటర్ సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఆచార్య ఎస్. అనంత రామకృష్ణ డీప్ టెక్ కమర్షియలైజేషన్ ఫ్రం లాబ్ టు మార్కెట్ అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.వి. రామన్ తాను స్థాపించిన ల్యాబరేటరీని నిర్వహించడానికి సొంతంగా సబ్బుల తయారీ, పరిశ్రమను నడిపారని వివరించారు. సి.వి రామన్ ప్రభుత్వం నుంచి ఎన్నడూ సహాయాన్ని ఆశించలేదని సొంతంగా పారిశ్రామిక వేత్తగా మారి తన సొంత నిధులతో సంస్థను నడిపించారన్నారు. ఆయన శాస్త్రవేత్తగా ప్రపంచానికి తెలుసని, అదే సమయంలో ఆయన పారిశ్రామిక వేత్త అనే విషయం మనం తెలుసుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానంతో సంపదను సృష్టించవ్చునని, దీనికి సి.వి రామన్ జీవితం ఒక ఉదాహరణగా నిలుస్తుందన్నారు. మనస్తత్వాన్ని, ఆలోచన విధానాన్ని మార్చే శక్తి సైన్స్ కి ఉందన్నారు. సమాజ శ్రేయస్సుకు శాస్త్ర విజ్ఞానం దోహదపడుతుందని, నేడు మనం వినియోగిస్తున్న టెలికమ్యూనికేషన్ వ్యవస్థ, ట్రాన్స్పోర్ట్ విదానాలు, వైద్య శాస్త్ర పురోగతి శాస్త్ర విజ్ఞాన ఆవిష్కరణలు, వికాసంతో సాధ్యపడ్డాయన్నారు. శాస్త్ర విజ్ఞానం వ్యక్తిని, వ్యవస్థను ఆర్థికంగా పరిపుష్టి చేసే శక్తిని కలిగి ఉందన్నారు. తన జీవితంతో చేసిన మూడు పరిశోధనలు, వాటిని ప్రయోగశాల నుంచి ఉత్పత్తులుగా మలచిన విధానం వివరించారు. ఈ ప్రక్రియలో అనేక వైఫల్యాలు, సవాళ్లు ఎదురవుతాయన్నారు. వైఫల్యాలను బేరీజు వేసుకుంటూ భవిష్యత్ ను సుస్థిరం చేసుకోవాలని సూచించారు. ప్రయోగశాల నుంచి పారిశ్రామిక ఉత్పత్తిగా తయారు చేయడంలో ఉండే దశలను వివరించారు. సమాజంలో మనచుట్టూ అనేక అవకాశాలు ఉంటాయని, వీటిని తెలుసుకోవడం మెదటి దశ అని, వీటినుంచి మనకు అనువైన అంశాన్ని, అవకాశాన్ని ఎంపిక చేసుకోవడం రెండవ అడుగుగా నిలుస్తుందన్నారు. అనంతరం దానికి అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేయడం, ప్రయోగశాలలలో శాస్త్రీయంగా పరిశీలన చేయడం మూడవ దశ అని, నాల్గవ దశలో ఉత్పత్తిని తయారు చేసి, మార్కెట్లోకి విడుదల చేయాలన్నారు. సైన్సు విస్తృత స్థాయిలో అవగాహన చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. రామన్ ఎఫెక్టను కనుగొన్న సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. శాస్త్రీయ ఆవిష్కరణలు విస్తృతంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహనతో అవకాశాలు లభిస్తాయని, విద్యార్థులు ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. ఐఐటి ఖర్గపూర్కి చెందిన జియాలజీ విభాగం ఆచార్యులు అభిజిత్ ముఖర్జీ దక్షిణాసియాలో భూగర్భ జల సమస్యలు అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా భూగర్భ జలాల వినియోగం, అమెరికా, చైనాతో సమానంగా భూగర్భవినియోగిస్తోందన్నారు. జలాలను భారత్ అనంతరం ఐజర్ తిరుపతి గణితశాస్త్ర విభాగం ఆచార్యులు కె.శ్రీనివాస్, ఐఐటి మద్రాస్ నుంచి ఆచార్య వీటూరి శ్రీనివాసు ప్రసంగించారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన, పోస్టర్ ప్రిపరేషన్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, విభాగాధిపతులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన నేషనల్ సైన్స్ డే వేడుకలు విశ్వవిద్యాలయ విద్యార్థులకు, పరిశోధకులను శాస్త్రీయ పరిశోధనలు, ఆవిష్కరణలపై నూతన దిశానిర్దేశం చేసాయి. ఆవిష్కరణల నుంచి పారిశ్రామిక వేత్తలుగా నిలవడానికి, సమాజ ఉపయుక్త పరిశోధనలు జరపడానికి అవసరమైన ప్రేరణను అందించాయి. రెండు రోజుల ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.

# గీతం హైదరాబాద్ క్యాంపస్‌లో నాలుగేళ్ల బిఇడి కోర్సులు

## – నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆధారంగా ప్రవేశాలు




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం, హైదరాబాద్ బెంగళూరులలో క్యాంపస్‌లను కలిగి భారత ప్రభుత్వ విద్యాశాఖ నుంచి ఎ గ్రేడ్ గుర్తింపు పొందిన ప్రముఖ దక్షిణ భారత విశ్వవిద్యాలయం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, తాజాగా తన హైదరాబాద్ ప్రాంగణంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి బిఇడి కోర్సులను ప్రారంభించనుందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. జాతీయ విద్యా విధానం లక్ష్యాలకు అనుగుణంగా, భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉండే ఉపాధ్యాయులను తీర్చిదిద్దే క్రమంలో గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ఏర్పాటు చేసి 2026--27 విద్యా సంవత్సరం నుండి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లను ఐ టీ ఈ పి అందించనున్నామని ఆయన పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా బి ఎస్ ఈ బి బి ఏడ్, బి.ఏ.బి.ఎడ్ నిర్వహిస్తామని, ప్రతి ప్రోగ్రామ్‌లో 50 సీట్లు అందుబాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ 4 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లో ఐ టీ ఈ పి చేరాలనుకునే విద్యార్థులు తప్పనిసరిగా నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించాలని, ఈ పరీక్షను నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ ఎన్ సి టీ ఈ తరపున నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్ టీ ఏ నిర్వహిస్తుందని గీతం రిజిస్ట్రార్ తెలిపారు. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు సైన్స్, మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్ లేదా సోషల్ సైన్సెస్‌లో స్పెషలైజేషన్ చేస్తూనే, ఆధునిక తరగతి గదులకు అవసరమైన బోధనా నైపుణ్యాలను పెంచుకునేలా పాఠ్యప్రణాళికను విద్యార్థుల మానసిక, సామాజిక మరియు తాత్విక పునాదులను బలపరిచేలా రూపొందించినట్లు తెలిపారు. దీనిలో ఎడ్యుకేషనల్ పాలసీ, స్కూల్ ఎకోసిస్టమ్ మరియు అసెస్‌మెంట్ ప్రాక్టీసెస్‌పై ప్రత్యేక మాడ్యూల్స్ ఉంటాయన్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు కూడా అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం విద్యార్థులు గీతం వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని సూచించారు.

# కంటి క్యాన్సర్ నివారణకు ముందస్తు గుర్తింపు కీలకం

## – ఎల్.వి ప్రసాద్ వైద్య నిపుణురాలు లావణ్య



**ఆరిలోవ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** నేత్ర సంరక్షణ పట్ల నిరంతర కృషి చేస్తూ నేత్ర సేవలకు అంకితమైన సంస్థ ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య శాల. ముందస్తుగా గుర్తించగలిగితే కంటి క్యాన్సర్ ను ఆధునిక చికిత్స ద్వారా నివారించి కాంతిని, దృష్టిని మరియు ప్రాణాలు కాపాడవచ్చునని కంటి క్యాన్సర్ పైన శనివారం ఏర్పాటుచేసిన సదస్సులో ఎల్ వి పి ఈ ఐ వైద్యులు వివరించారు. అసలు కళ్ళకు కూడ క్యాన్సర్ వస్తుందనే విషయం చాలామందికి తెలియదు. క్యాన్సర్ కణాలు కంటి గుడ్డుగుడ్డు లోపల లేదా గుడ్డు వెనుక భాగంలో లేదా కనురెప్పలు పైన కూడ వృద్ధిచెందుతాయి. ఇది అరుదుగా సంభవించి నప్పటికీ సకాలంలో గుర్తించి చికిత్స అందించకపోతే ప్రాణాంతకంగా మారవచ్చును. ప్రధానంగా మనదేశంలో చిన్నపిల్లలలో రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ అధికంగా ఉన్నాది. ఇది సాధారణంగా 3 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలలో సంభవిస్తుంది. సకాలంలో చికిత్స అందించకపోతే ప్రాణాంతకం కావచ్చు. ఈ సందర్భంగా జిఎంఆర్ వరలక్ష్మి క్యాంపస్ విశాఖపట్నంలోని కన్సల్టెంట్ నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ లావణ్య మద్ది మాట్లాడుతూ "వ్యాధి ముందస్తు గుర్తింపు ఎంత కీలకమో గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు.

# కళ్యాణ వెంకన్నను దర్శించుకున్న గంటా



**భీమిలి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** భీమిలి కృష్ణా కాలనీలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. వైదిక సంప్రదాయాన్ని అనుసరించి పర్యవేష్టం చుట్టి.. మేళ తాళాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ 4 వ వార్షికోత్సవాల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రశాంత వాతావరణంలో నిర్మించిన వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గంటా చెప్పారు. కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జడ్పీటీసీ వెంకటప్పడు, గొరపల్లి సన్యాసిరావు, గొలగాని నరేంద్ర, కంటుభుక్త రామానాయుడు, యశ్వంత్, పొట్నూరు రాము, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జె కె హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం



**ఆరిలోవ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భముగా డాక్టర్ జె. చంద్రశేఖర్,సమగ్ర శిక్షా,అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ఎం.వి.పి కోలనీ జె.కె.హైస్కూల్ సెక్టార్ -7 పాఠశాల ఆవరణంలో జ్యోతి ప్రజ్వలన చేసి నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ సి. వి. రామన్ పటము నకు పూలమాలను వేసి తదుపరి సైన్స్ ప్రదర్శన ప్రారంభించారు.డాక్టర్. చంద్రశేఖర్ ప్రదర్శనలో ప్రతీ నమూనాలను పరిశీలించి విద్యార్థులను వివరముగా అడిగి తెలుసుకుని తగు సూచన లిచ్చారు.విద్యార్థుల యొక్క నమూనాలు ఆలోచనను కలుగ చేసే విధముగా తయారు చేసారని సంతృప్తి చెందారు. విద్యార్థులు సుమారు 40 నమూనాలను ప్రదర్శించినారు. పాఠశాల విద్యార్థులు గుడ్ హాబిట్స్, సేవ్ వాటర్,ఋతువులు, మొక్కలు - వాటి భాగములు గురించి చాలా బాగా వివరించారు. సోలార్ సిస్టమ్ సెట్ ఆఫ్ టీత్, బ్రెయిన్ మరియు పదార్థ స్థితులు,వాటర్ సైకిల్ -వాటర్ హార్వెస్టింగ్,కన్వెక్సలెన్స్ ప్రాజెక్టర్, సెన్స్ ఆర్గాన్స్, వేలాడే కీలు , హైడ్రో ఎలక్ట్రిసిటీ వర్కింగ్ మోడల్, బయో డైవర్సిటీ,జైగోట్ తయారీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి.జయకుమార్ మాట్లాడుతూ ఫిజిక్స్ రంగములో రామన్ ఎఫెక్ట్ ను 1928,ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలియచేస్తూ ,సైన్స్ పట్ల అవగాహన , శాస్త్రీయ విజ్ఞానం , సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతాయిని మరియు ఆలోచనను కలుగజేసే విధానం దై నందిన జీవితములో ఎట్లా వినియోగించు కోవాలో ఈ ప్రదర్శన వల్ల తెలుసు కోవచ్చునని తెలియ జేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. రవికుమార్,పాఠశాల ఉపాధ్యాయులు కె.అనిల్ కుమార్ , ఎన్.కృష్ణకుమారి, టి.సాయికుమార్ , సెల్వి , ఎస్. పద్మ , దనజ్యోతి మరియు విద్యార్థులు తల్లితండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## జిల్లాలో మాతృ మరణాల నివారణ ఎం డి ఎస్ ఆర్ పై వైద్య అధికారులతో సమీక్ష

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్




**పాడేరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాతృ మరణాల రేటును సున్నాకు తీసుకురావడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్వో కార్యాలయంలో అయినా నిర్వహించిన మాతృ మరణాల నిఘా మరియు ప్రతిస్పందన మెటర్ నాల్ డెత్ సర్వేశ్నల్. మరియు రెస్పాన్స్. ఎం డి ఏ ఎస్ ఆర్ పైఆయన సమీక్షా సమావేశంలో నిర్వహించారు క్షేత్రస్థాయి పర్యవేక్షణ,గర్భిణీ స్త్రీల నమోదు నుండి ప్రసవం అయ్యే వరకు ప్రతి దశలోనూ ఏఎన్ఎం ఏ ఎన్ ఎం.లు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు ఉంటాయని సూచించారు. అధిక ముప్పు ఉన్న గర్భిణీలు అనగా రక్తహీనత, రక్తపోటు వంటి సమస్యలున్న గర్భిణీలను గుర్తించి, వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. మాతృ మరణాలపై జిల్లాలో ఇటీవల నమోదైన మాతృ మరణాలకు గల కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అవగాహన కార్యక్రమాలు, మాతృత్వ ఆరోగ్యంపై గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ఆసుపత్రి ప్రసవాల (ఇంక్యుటేషన్నెలివరీ.ప్రాముఖ్యతను వివరిస్తున్న మరి, సమావేశంలో పాల్గొన్న డాక్టర్లు తెలిపారు. జిల్లాలో మాతృ మరణాల నివారణకు ప్రతి వైద్య అధికారి బాధ్యత తీసుకోవాలి. మారుమూల ప్రాంతాల్లో ఉన్న గర్భిణీలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చూడటం మన ప్రాథమిక విధి, మనందరి బాధ్యతని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో గైనకాలజిస్ట్ డాక్టర్ నర్సింగరావు, జిల్లా ప్రోగ్రాం అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్ కుటుంబం

– తిరుమలలో వాసుపల్లి సాకేత్, శ్రావణి నూతన దంపతులు



**అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రెండవ కుమారుడు వాసుపల్లి సాకేత్, శ్రావణి వివాహ వేడుకలు ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ మేరకు నవ దంపతులతో వాసుపల్లి గణేష్ కుమార్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వారి వివాహ దాంపత్య జీవితం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఇష్ట దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయాన్నీ సందర్శించారు. స్వామివారి దర్శనం అనంతరం విశాఖకు బయలుదేరి రానున్నారు. తన కుమారుని వివాహ వేడుకలు హాజరైన పెద్దలకు, నేతలకు, కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు కుటుంబ సభ్యులకి మరొకసారి వాసుపల్లి గణేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## అజ్మీర్ నుండి దేశవ్యాప్త హెచ్ పి వి.వ్యాక్సినేషన్‌ను ప్రారంభించిన గౌరవ భారత ప్రధాని

– అల్లురి జిల్లా నుండి వర్చువల్ విధానం ద్వారా వీ.సి లో పాల్గొన్నా డిఎంహెచ్ఓ – డా. కృష్ణమూర్తి నాయక్



పాడేరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: రాజస్థాన్ అజ్మీర్, (వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా)భారత ప్రభుత్వం మహిళా ఆరోగ్య సంరక్షణలో మరో కీలక అడుగు వేయబోతోందని, ప్రాణాంతకమైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (కెర్వికల్నివారణకు ఉద్దేశించిన హెచ్ పి వి.వ్యాక్సినేషన్ టీకా ను గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వారు రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ నుండి శనివారం ఉదయం 11.30 గంటలకు ప్రారంభించారు. దేశంలోని కౌమార దశలో ఉన్న బాలికలకు (9–14 ఏళ్లు) ఉచితంగా హెచ్ పి వి. టీకాలు అందించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పును తగ్గించడం జరుగుతుంది వివరించారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులోకి రానుందని ప్రధాని మోదీ అజ్మీర్ వేదికగా దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆరోగ్య మంత్రులు, లబ్ధిదారులతో వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, ఈ బృహత్తర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిచారు. గర్భాశయ క్యాన్సర్ – అవగాహన,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనేది భారతదేశంలో మహిళలను వేధిస్తున్నదాని, ప్రధాన ఆరోగ్య సమస్యలలో ఇది ఒకటని, సరైన సమయంలో వేయించుకునే ఈ హెచ్ పి వి టీకా దాదాపు 90% పైగా క్యాన్సర్ కారక వైరస్‌ల నుండి రక్షణ కల్పిస్తుందని తెలియజేసారు. ఆరోగ్యవంతమైన నారీమణి సగర్వ భారతావని" అనే నినాదంతో ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని చేపట్టింది. అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ హెచ్‌ఐవి.టీకా వాక్సిన్ విజయనగరం జిల్లా చీపురుపల్లి లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంచనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అల్లూరు జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్, ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ నర్సింగ్ రావు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది పాడేరు జిల్లా ప్రధాన కార్యాలయం నుండి వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాల బాలికలకు విధిగా వ్యాక్సినేషన్ చేయాలని కోరారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం

– తర్లువాడలో యన్టిఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమం



**ఆనందపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ లో భీమిలి నియోజకవర్గం ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో పంచాయతీ సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు గడప గడప కు వెళ్ళి లబ్దిదారులకు యన్టిఆర్ భరోసా పించన్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు గా చేసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1న పెన్షన్ పంపిణీ పై కీలకం నిర్ణయం తీసుకున్న తరుణంలో కొత్త సంవత్సరం ప్రారంభం వేళ లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే నగదు అందించాలనే నిర్ణయం మేరకు ఈరోజు పేదల వద్దకే ప్రభుత్వం అనే నినాదంతో వారి వద్దకే నేరుగా వెళ్ళి పంపిణీ చేయడం వలన ప్రతీ పేదవాడి కళ్ళలో ఆనందం వెల్లువిరిసిందని అన్నారు.కొత్త పెన్షన్ లు పైన చంద్రబాబు నాయుడు దృష్టి సారించి కసరత్తు మొదలుపెట్టారని అన్నారు.ఈ పెన్షన్ లు ఠంచన్ గా అందేలా గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులు తో పంపిణీ కొనసాగించడం జరుగుతుంది అని బి.ఆర్.బి నాయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హబ్ గా విశాఖ

– కొమ్మాదిలో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, దివ్యాంగుల స్టేడియం – తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీల ప్రారంభోత్సవంలో గంటా



**మధురవాడ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కు విశేషమైన ప్రాధాన్యాన్ని ఇస్తోందని.. విశాఖను స్పోర్ట్స్ హబ్ గా తీర్చి దిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మధురవాడ ఏసీఏ – వీడీసీఏ స్టేడియంలో తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ను శనివారం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థులు, క్రీడాకారులకు ఇవ్వాలన్న నిర్వాహకుల ఆలోచనను అభినందించారు. మ్యాచ్ లు వీక్షించడానికి ఎలాంటి టికెట్ లేకుండా ఉచిత పాసులను ఇస్తున్నారన్నారు. సినీ, టీవీ నటుల టీంలు నాలుగు.. పోలీస్, బ్యూరోక్రాట్స్, ప్రజా ప్రతినిధుల టీంలు ఒక్కొక్కటి మొత్తం 7 టీంలు లీగ్ లో పాల్గొంటున్నాయని చెప్పారు. విశాఖ స్టేడియం మ్యాచ్ తర్వాతే ధోనీకి పాపులారిటీ పెరిగిందన్నారు. ప్రతిభ చూపించిన క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగం, ఇంటి స్థలం, నగదు ప్రోత్సాహకాలు అందజేయడంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని పేర్కొన్నారు. కొమ్మాదిలో 25 ఎకరాల్లో హైదరాబాద్ గచ్చిబౌలి వంటి ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ రానుందని.. దివ్యాంగుల ప్రత్యేక స్టేడియం కూడా ఆ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వివరించారు. ఆటగాళ్లను గంటా పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. క్రికెట్ ట్రోఫీని.. ఆటగాళ్ల జెర్సీ లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, శాప్ చైర్మన్ రవినాయుడు, సినీ హీరో శ్రీకాంత్, సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ, నిర్వాహకులు రాంబాబు, కాశీ, ఏసీపీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

### - కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ కౌన్సిల్ సందర్భంగా 13వ వార్డులో సమస్యలపై వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ వార్డు పరిధిలో 10 రింగ్ పోల్స్, స్కిల్ డెవలప్మెంట్ జంక్షన్ నుండి అరిలోవ కాలనీ వరకు గల డివైడర్ పోల్స్ 35 మంజూరు చేసి వాటి పనులు తొందరగా ప్రారంభించాలని, జై భీమ్ నగర్ ప్రాంతంలో చిల్డ్రన్ పార్క్ నిర్మాణం కొరకు గతంలో 23 లక్షల రూపాయలు నిధులు మంజూరైన పనులు ప్రారంభం కాలేదని తొందరలో పనులు ప్రారంభించాలని, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ (శ్రీకాంత్ నగర్), జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ (పైనాపిల్ కాలనీ) హుద్ హుద్ కాలనీలో తాగునీటి కోసం స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారికి బోర్లు మంజూరు చేయాలని, ఆర్ఓ ప్లాంట్లు ప్రారంభించాలని ముడసర్లోవ రిజర్వాయర్ వెనుక భాగంలో బిల్డింగ్ వ్యర్ధాలు విపరీతంగా రోడ్లపై భారీ వాహనాలతో వేయడం జరుగుతుందనీ, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి, దీన దయాలపురంలో కాలువలు సిసి రోడ్లు కొన్ని శిధిలావస్థకు చేరుకున్నాయని వార్డు పర్యటనలో భాగంగా చూడడం జరిగింది. తొందరలో శిథిలవస్థకు చేరుకున్న సిసి రోడ్లు కాలువలు పనులను ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు. సమస్యలపై కౌన్సిల్లో మాట్లాడి అనంతరం జీవీఎంసీ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.

## విద్యా విభాగం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛభారత్




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు పర్యవేక్షణలో ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, విద్యార్థులు పాల్గొని శ్రమదానం నిర్వహించి, వ్యర్థాలను తొలగించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర నారా చంద్రబాబు నాయుడు పిలుపును స్వాగతిస్తూ ఈ స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆచార్య టి. షారోన్ రాజు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ ఆదేశాలతో ప్రతినెల నాలుగవ శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆచార్య టి. షారోన్ రాజు చెప్పారు. ముందుగా తరగతి గదులను శుభ్రం చేయడం, ఆర్ట్స్ కళాశాల భవనం చుట్టూ ఉన్న వ్యర్థాలను తొలగించి, మొక్కలకు నీళ్లు పోయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో విద్యార్థులు, ఆచార్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావిభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు, డాక్టర్ ప్రకాష్ రావు, డాక్టర్ అలీ, డాక్టర్ సాల్మన్ రాజు, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ హేమలత, బి.ఈ.డి ఎం.ఈ.డి విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్

### - జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే పింఛను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరు మండలం మొదపల్లి గ్రామంలో శనివారం ఉదయం స్వయంగా వచ్చి జిల్లా కలెక్టరే పెన్షన్ పంపిణీ చేస్తారని మేం అనుకోలేదని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మోదుపల్లి గ్రామంలోని పలువురు వృద్ధులు, వితంతువులకు గ్రామంలో డిప్పల అప్పారావు , కొర్ర లక్ష్మణరావు,డిప్పల అప్పలరాజు,డిప్పల లక్ష్మి లకు వారు నివాసముంటున్న ఇంటి వద్దకే కలెక్టర్ వెళ్లి నేరుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పింఛనుదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ పింఛను మీకు, మీకుటుంబానికి ఒక ఆర్థిక భరోసాను ఇస్తుందని అన్నారు. మీ అవసరాలతో పాటు ఇతర ఖర్చులను చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ వంద శాతం పూర్తి కావాలని సిబ్బందికి ఆదేశించామని అన్నారు. ఒకటవ తేదీ సెలవు అయినందున ముందు రోజునే ప్రభుత్వం పింఛన్లను అందిస్తున్న సంగతిని కలెక్టర్ ఈ సందర్బంగా గ్రామస్తులకు, పింఛన్ ధరలకు గుర్తుచేశారు. సామాజిక భద్రత కింద లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నేరుగా వారి చేతుల్లోనే నగదు పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ అందుకోవడంలో ఎవరికైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది సేవా దృక్పథంతో పనిచేయాలని, ముఖ్యంగా నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇచ్చి ఉదయమే వారి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులు హర్షం కలెక్టర్ వారు స్వయంగా మా ఇంటికి వచ్చి ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందించడం పట్ల మొదపల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సాయం తమకు ఆసరాగా నిలుస్తోందని ఈ సందర్భంగా గ్రామస్తులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడీ వి.మురళి, గ్రామ సర్పంచ్ కొర్ర రాంబాబు, పాడేరు ఎంపీడీవో తేజశ్రీ, విఆర్ఓ కొండమ్మ, మాజీ సర్పంచ్ డిప్పల అరుణకుమారి, కన్వీనర్ డిప్పల్ రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కంఠ రాజరత్నం, ఆ ఆయిల్ పోదామా డిపిఎం మార్టిన్, ఏటీఎం చిన్నారావు సిసి రామకృష్ణ రావు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగణన పై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలి

### - అల్లూరి జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెండో రోజు శిక్షణ తరగతులు



**పాడేరు, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జనాభా లెక్కల సేకరణ-2027 పై శనివారం అల్లూరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండో రోజు నిర్వహించిన శిక్షణా తరగతులులో జనగణన కార్యక్రమం జిల్లాలో ప్రణాళికా బద్ధంగా ఏ విధముగా చేపట్టాలో అధికారులకు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మాస్టర్ ట్రైనీస్ శిక్షణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రక్రియపై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వాటిని తూచా తప్పక పాటించి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని అన్నారు. జనాభా లెక్కల సేకరణ నేపథ్యాన్ని వివరిస్తూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16 వది కాగా స్వాతంత్ర్యానంతరం నిర్వహించే 8వ జనాభా లెక్కల సేకరణ అని తెలిపారు. భారతదేశంలో జనాభా గణన ( సెన్సస్ ) అనేది ప్రతి 10 ఏళ్లకు ఒకసారి జరిగే అతిపెద్ద సామాజిక-ఆర్థిక సర్వే. ఇది ప్రభుత్వ విధానాలు బడ్జెట్ కేటాయింపు లు నియోజకవర్గాల పునర్విభజనవిద్యా/ఉపాధి ప్రణాళికలకు ప్రాథమిక డేటాను అందిస్తుందని, 2027 నాటికి కొత్త జనాభా గణన మరియు కులగణనను కేంద్ర ప్రభుత్వం చేపట్టనుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ఓటర్ల సంఖ్యను బట్టి లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల సరిహద్దులను నిర్ణయించడానికి ఈ లెక్కలు అవసరమని, నిధుల కేటాయింపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నిధులను జనాభా నిష్పత్తి ఆధారంగా పంపిణీ చేస్తుందన్నారు. 2027లో రాబోయే జనాభా గణనలో కులగణనను కూడా చేర్చారని, ఇది సామాజిక వర్గాల వారీగా వారి స్థితిని అంచనా వేయడానికి సహాయపడుతుందని, పరిశోధన శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు మరియు వ్యాపారవేత్తలు జనాభా సరళిని అర్థం చేసుకోవడానికి మార్కెట్ అంచనాలను రూపొందించడానికి ఈ డేటాను ఉపయోగిస్తారని వివరించారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణ ప్రత్యేకతల గురించి వివరిస్తూ పోర్టల్స్ మరియు యాప్స్ ద్వారా నిర్వహించే డిజిటల్ సెన్సస్ అని, డిజిటల్ సెన్సస్ అనగా డేటా సేకరణ,నిర్వహణ, మానిటరింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే సెల్ఫ్ ఎన్యుమరేషన్,కుల గణన,జియో రిఫరెన్సు మ్యాపులు,కృత్రిమ మేధను ఉపయోగించి వేగవంతంగా డేటా డెస్సిమినేషన్ వంటి చర్యలు తీసుకుంటారని వివరించారు. డిజిటల్ సెన్సస్ కు సంబంధించి మొబైల్ యాప్స్, వెబ్ పోర్టళ్ళను 16 ప్రాంతీయ భాషల్లో రూపొందించండం, తొలిదశలో ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) సర్వేలో భాగంగా ఇల్లు, ఇతర నిర్మాణాలను గుర్తిస్తారన్నారు. 150 (700-800 జనాభా )నివాస సముదాయాలను ఎన్యుమరేటర్‌కు కేటాయిస్తారని, మే 1వ తేదీనుంచి ఈ ప్రక్రియను ప్రారంభించి, నెలాఖరుకు పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. 33 అంశాలతో ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లుకు ఆయా కుటుంబాలకు సంబంధించి 33 అంశాల సమాచారం సేకరిస్తారన్నారు. కుటుంబంలో వ్యక్తులు, యజమాని వివరాలు, కులం, నివాస భవన స్థితి, సామాజిక మాధ్యమాల వినియోగం, తాగునీరు, వంటగది, మరుగుదొడ్డి, ఇల్లు ఏ తరహా నిర్మాణం, ఇంట్లో ఏయే పరికరాలు ఉన్నాయో తదితర వివరాలతో మొత్తం 33 అంశాలను నమోదు చేస్తారన్నారని వారికీ సహకరించాలని అన్నారు. కొత్త జిల్లాల ప్రకారమే గ్రామాలు, పట్టణాల్లో జనాభాలెక్కలు చేపట్టనున్నారని, ఈసారి జనగణన ప్రక్రియ మొబైల్ యాప్, ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ విధానంలో జరగనుందని తెలిపారు. మే 1వ తేదీనుంచి నెలాఖరులోగా ఎన్యుమరేటర్లు వారి పరిధిలో ఇంటింటా తిరిగి పూర్తివివరాలు సేకరించనున్నారని, అదే సమయంలో వ్యక్తిగత యాప్‌లో నమోదు చేసుకున్న వారి వివరాలను కూడా మరోసారి పునఃపరిశీలన చేయనున్నారు. ఇదే సమయంలో ప్రతి ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉంటున్నారో నమోదు చేస్తారన్నారు. రెండో దశ కింద 2027 ఫిబ్రవరిలో 21 రోజులపాటు ఇంటింటికీ వెళ్లి జనగణన చేపట్టనున్నారని, తొలిదశలో నమోదుచేసిన కుటుంబసభ్యుల సంఖ్య స్థానంలో వారి పేర్లను నమోదు చేస్తారని, దీనిని రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. తొలి విడత హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ (ఇళ్ల జాబితా నమోదు). రెండవ విడత అసలైన జనగణన (వ్యక్తుల వివరాల సేకరణ). జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్,జిల్లా ఇంచార్జ్ డిఆర్వో అంబేద్కర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి కె.పి.చంద్ర శేఖర్, జిల్లా విద్యా శాఖ అధికారి కె. రామకృష్ణా రావు, పాడేరు ఇంచార్జ్ డి ఎఫ్ వో ఉమా మహేశ్వరి, కలెక్టరేట్ పరిపాలనా అధికారి ప్రసాద రావు, ఎన్నికల మాస్టర్ ట్రైనర్లు డాక్టర్ వై. జగన్నాథం, త్రినాధరావు, అనిల్ కుమార్, శివరామ్ కుమార్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, పలు మండలాల రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు మండలం నూతన ఎంఈఓ వన్ పాటి సింహాచలం



**నర్సీపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, నూతన ఎంఈఓ 1 గా పాటి సింహాచలం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు నాయకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు కొయ్యూరు మండలం అధ్యక్షులు వేంపాటి తలుపులు , జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ కుమార్ , సంఘ సభ్యులు శరభ కుమార్ సునీత శ్రీదేవి తదితర ఉపాధ్యాయులు. నూతన ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో గల ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరి యొక్క సహకారంతో విద్య వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**అరకులోయ,ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలో తురాయిగుడ-కరాయిగుడ వాలీబాల్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. తురాయిగుడ,కరాయిగుడ అలేక్ మహిమ జాతరను పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నారు. ఈపోటీలను మండలంలోని చినలబుడు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుడు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మొశ్య.రాజ్ కుమార్ ఉత్సాహంగా ప్రారంభించారు. అరకులోయ మండలం, చినలబుడు గ్రామ పంచాయతీకి చెందిన తురాయిగుడ,కరాయిగుడ గ్రామాల్లో మార్చి నెల రెండోవ తేదీన అలేక్ మహిమ జాతర జరగనుంది.విశ్వశాంతి అలేక్ మహిమ బాల లీల ఉత్సవాన్ని పురస్కరించుకొని గిరిజన క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించేందుకు మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులతో కలిసి ఆయన పూజ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని యువకులు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు.ఈవాలీబాల్ పోటీల్లో 28 జట్లు పాల్గొంటున్నట్టు మొష్య. రాజ్ కుమార్ విలేకరులకు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొర్రా.ధర్మ, గరం. కుంబో, బోండా ధర్మ,పాంగి. రఘునాథ్,లోక్కోయి. సహదేవ్, గొల్లోరి. గోవర్ధన్, పొట్టంగి.దోన్ను,పీసా కమిటీ సభ్యులు పొట్టంగి జగబంధు, గొల్లోరి. నరసింగరావు, శెట్టి. నాగేష్, తాంగుల. మోహన్, గొల్లోరి. కృష్ణ దాస్, కిల్లో. సహదేవ్, పొట్టంగి. రాము, కరిబోయి. గోవింద్, కొర్రా. బలరాం, పాంగి. నాగేష్,కొర్రా. కృష్ణ, పంగ్డీ మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాది రామాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అరుకు ఎంపీ గుమ్మ తనూజా రాణి దంపతులు



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలోని వడ్డాది కొత్తూరు లో శనివారం పద్మనాభ సీతారామాలయం విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది.తిమిరాం మామిడిపల్లి కి చెందిన బ్రహ్మశ్రీ పాకల కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి హోమాదికాలు పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం శాస్త్రోక్తంగా పూజలు జరిపించి ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ట చేసి ఆలయాన్ని ప్రారంభించారు. విజయ గణపతి, మహా లక్ష్మీదేవి, సీతారామచంద్రమూర్తి విగ్రహాలను ప్రతిష్టించారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శిఖర యంత్రం ప్రారంభం సందర్భంగా భక్తులు గోపురం పైకి బూరెలు విసిరి పట్టుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. భక్తులకు అన్నదానం చేశారు.పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. అరకు ఎంపీ గుమ్మ తనూజా రాణి దంపతులు, చోడవరం ఎమ్మెల్యే రాజు, మాజీ మంత్రి,జిల్లా వైసీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, దేవరాపల్లి జడ్పిటిసి కర్రి సత్యం, స్టేట్ వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఈర్లె శ్రీరామ్మూర్తి, జడ్పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి, పలువురు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# డి ఎల్ పి ఓ మూర్తికి ఆత్మీయ సత్కారం



**నర్సీపట్నం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** పదవి విరమణ చివరి రోజు వరకు తన ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చిన ఘనత డి ఎల్ పి ఓ మూర్తికి దక్కుతుందని జిల్లా గ్రామపంచాయతీ అధికారి ఈ సందీప్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక డి ఎల్ డి ఓ కార్యాలయం వద్ద డిఎల్పిఓ మూర్తి పదవీ విరమణ సత్కార సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డీజిపిఓ సందీప్ మాట్లాడుతూ డిఎల్పి ఓ మూర్తి 36 సంవత్సరాలుగా బాధ్యతలు నెరవేర్చి నేడు పదవి విరమణ చేశారని ఆయన శేష జీవితం సంతోషకరంగా సాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. డి ఎల్ పి ఓ మూర్తి విశాఖ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ఏవో గా ఉంటూ కార్యాలయంలో ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగం నియామక పత్రాలు అందించారు . నేడు ఆయన వద్ద ఉద్యోగం పొందిన పలువురు ఆయన సేవలను ప్రశంసించారు. డిఎల్పి ఓ మూర్తి పదవీ విరమణ సత్కార సమావేశంలో అనకాపల్లి జిల్లా, విశాఖపట్నం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రామపంచాయతీ అధికారుల కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది జిల్లాలో వివిధ మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు కరుణాకర్, రాము, చలపతి, మల్లికార్జున్, వర్మ,, రాజా, సుభాష్, నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి సీతారామరాజు,.మాడుగుల ఎండిఓ కొంకి అప్పారావు, తదితరులతో పాటు నర్సీపట్నం డివిజన్ పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, విజయనగరం ఏవో సోమేశ్, పాడేరు ఏవో సుందర్ తదితరులు పాల్గొన్నారు. డీఎల్ పిఓ పదవి విరమణ సత్కార సభను నర్సీపట్నం డిఎల్పిఓ కార్యాలయ సిబ్బంది నాగలక్ష్మి ,రాజు.నరేష్,అరుణ,తదితరులు ఘనంగా నిర్వహించారు.

## వడ్డాది వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 153వ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు, చోడవరం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ మరియు గాజువాక మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ధర్మకర్త శ్రీరామ్ మరియు పండితులు వేదమంత్రాలతో స్వామివారి స్వామి వారి దీవెనలు అందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త తో కలిసి స్థానిక వైసిపి నాయకులు అమర్నాథ్ ని సాలువ తో సత్కరించి స్వామి వారి ఫోటో జ్ఞాపకార్థం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు స్థానిక నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పిటిసిల పోరం అధ్యక్షులు, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు, బుచ్చయ్యపేట మండల వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి, మాజీ డిసిసిబి డైరెక్టర్ కోవేల జనార్ధన, మరియు వడ్డాది వైసిపి నాయకులు, కార్యకర్తలు, బుచ్చయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, వైస్ ఎంపీపీ గొంప చినబాబు, చోడవరం మండల వైసీపీ నాయకులు, అలాగే బుచ్చయ్యపేట మండలంలో ఉన్న పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, వైసిపి యూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పై తప్పుడు అభియోగాలు సరికాదు

- వాస్తవాలు గుర్తించండి - రోడ్డేక్కిన రెవెన్యూశాఖ



**అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ విజయ కిష్టన్ పై తప్పుడు అభియోగాలు సరికాదని, వాస్తవాలను గుర్తించాలని అనకాపల్లి జిల్లా రెవెన్యూశాఖ ఉద్యోగులు శనివారం రోడ్డేక్కారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి మెయిన్ రోడ్డులో నిర్వహించారు. అనంతరం రెవెన్యూ జిల్లా అధికారులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పై తప్పుడు అభియోగాలు చేయడం సరికాదని, వాస్తవాలను గ్రహించాలన్నారు. నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కోనసాగుతున్నాయని, కోట్ల రూపాయలతో ఇండస్ట్రీల ద్వారా పెట్టుబడులు పడుతున్నారన్నారు. కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూములు పరిశ్రమల కోసం రెవెన్యూశాఖ ద్వారా కేటాయింపు జరుగుతోందని, పని వేళలకు మించి రెవెన్యూ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. వాస్తవంగా ఏదైనా తప్పిదం జరిగితే సంబంధిత అధికారులను వివరణ కోరినపిదక అభియోగాలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఒక్క సెంటు భూమి కూడా నార్త్ -2 లోని 1539/5లో పోలేదని, కేవలం బెల్లం మార్కెట్ భూములను మాత్రమే నిషేదిత జాబితాలో చేర్చడమైందని రెవెన్యూశాఖ ఉద్యోగులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సర్వే డిపార్ట్మెంట్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చోడవరం ఎంపీడీవోకు ఘనంగా వీడ్కోలు



**చోడవరం (రావికమతం), ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** చోడవరం ఎంపీడీవో ఎన్. సీతారామస్వామి కి మండల పరిషత్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం మల్ల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. చోడవరం ఎండిఓ ఆంజనేయులు సెలవు పై వెళ్లడంతో రావికమతం మండల పరిషత్ ఏవో సీతారామస్వామి జనవరి 1న చోడవరం ఎంపీడీవో గా విశాఖపట్నం సీఈవో నియమించారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మండలంలో అన్ని పంచాయతీలలో పారిశుద్ధ్యం మెరుగుకు, ఇంటి పన్నులు వేగవంతనికి, యూనిఫైడ్ సర్వే ముందంజలో ఉండేందుకు తీవ్రంగా కృషి చేశారు. ఎంపీడీవో గా పదవి చేపట్టిన నాడు చోడవరం మండలంలో 18 శాతం ఉన్న ఇంటి పన్నుల వసూలు శనివారం నాటికి 54 శాతానికి చేరుకున్నాయి. అలాగే ఉపాధి హామీ పథకం పనులు , పల్లె పిలుపు అభివృద్ధి పనులు 71 శాతాన్ని నిర్మాణాలు పూర్తి చేసి బిల్లులు అప్లోడ్ చేయించారు. తక్కువ కాలంలోనే చోడవరం మండలం ముందంజలో ఉండేందుకు కృషి చేసినందుకు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## జాతీయ విజ్ఞాన దినోత్సవం -- 2026

– భవాని విద్యా నికేతన్




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** భవాని విద్యా నికేతన్ (సి బి ఎస్ సి ఽ స్టేట్ స్కూలు శ్రీ)లో 28/02/2026న జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత మహానీయ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ స్మారకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఎస్.కె. శర్మ , బి ఏ ఆర్ సి డైరెక్టర్ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఆయన తన ప్రసంగంలో శాస్త్రీయ ఆలోచనా విధానం, పరిశోధన ప్రాముఖ్యత మరియు దేశాభివృద్ధిలో విజ్ఞానశాస్త్ర పాత్రను వివరించారు. విద్యార్థులు సృజనాత్మకతతో కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు. విశిష్ట అతిథిగా శ్రీ ఫిరోజ్ ఖాన్ గారు పాల్గొని యువత విజ్ఞానశాస్త్రంలో ముందుకు రావాలని ప్రోత్సహించారు. కార్యక్రమం దీపప్రజ్వలనతో ప్రారంభమై, ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్ స్వాగత ప్రసంగం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ కె. సంతోష్ మరియు డైరెక్టర్ మూర్తి ప్రసాద్ కార్యక్రమానికి మార్గదర్శకత్వం వహించారు. విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్, వర్కింగ్ మోడల్స్, శాస్త్రీయ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి, అంతరిక్ష విజ్ఞానం, రోబోటిక్స్ వంటి అంశాలపై వినూత్న నమూనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించి, విజేతలకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమం కృతజ్ఞతా సభతో విజయవంతంగా ముగిసింది.

## ఎం కోడూరు లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



మేజర్ న్యూస్ విమాడుగుల మండలంలో ఎం కోడూరు గ్రామంలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు స్థానిక సర్పంచ్ గొల్ల వెల్లి సంజీవరావు బిజెపి నాయకులు గొల్లవెల్లి రాజేష్ అధికారులు నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 3న శ్రీవారి ఆలయం మూసివేత

సాగర్ నగర్: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయశీ 3వ తేదీన చంద్రగ్రహణం కారణంగా పూర్తిగా మూసివేయబడునని ఆలయ ఏఈఓ జగన్మోహనాచార్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 5 గం.ల నుండి 9 గం.ల వరకు కోయల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించి శ్రీవారికి సుప్రభాత సేవ చేసి అలయం వ రీసివేస్తామని, ఆ రోజు భక్తులు ఎవరికి అనుమతి లేదని తెలిపారు. సంప్రోక్షణ. పుణ్యాహవచనం అనంతరం 4వ తేదీ నుండి యదావిధిగా దర్శనాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## జిల్లా అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు తో సమావేశమైన కలెక్టర్ విజయ్ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు పై కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర , ఎంపీ సీఎం రమేష్. , జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ , శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి , పంచకర్ల రమేష్ బాబు , కె.ఎస్.న్ రాజు , సుందరపు విజయ్ కుమార్ , కార్పొరేషన్ చైర్మన్ లు బత్తుల తాతయ్య బాబు , గండి బాబ్జీ గారు, మళ్ళ సురేంద్ర , ప్రగడ నాగేశ్వరావు , డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జాలంపల్లిలో శ్రీ మోదకొండమ్మ ఆలయంలో అమ్మవారి పాదాల ప్రతిష్ట



మేజర్ న్యూస్ వి మాడుగుల జాలంపల్లిలో శివారా తుమ్మలపాలెం లో మోదకొండమ్మ ఆలయంలో అమ్మవారి పాదాల ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు ప్రాణ ప్రతిష్ట దాతలు గం డెం నరేష్ నాగమణి దంపతులు ఆలయ నిర్మాణ ప్రధాన దాతలు బేతి కోటేశ్వరరావు వెంకటలక్ష్మి దంపతులు ఆలయం ప్రారంభికులు వెంద్ర శ్రీనివాసరావు భాగ్యలక్ష్మి దంపతులు ఆర్థిక సహాయంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉదయం నుండి జాలంపల్లి పంచాయతీ మలుమూలల నుండి వేలాది భక్తులు తరలి వచ్చి పాలాభిషేకంతో ధూప నైవేద్యాలతో అమ్మవారి పాదాలకి పూజలు నైవేద్యాలు అభిషేకాలు అమ్మవారికి సమర్పించారు మధ్యాహ్నం భారీ. అన్న సమారాదన నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల సంఘం అధ్యక్షులు గండెం రాజారావు వార్డు మెంబర్ గొర్లి అప్పలనాయుడు గండెం వెంకటరమణ గండెం దొరబాబు దాడి గిరిరాజు గండెం గణేష్ రాముడు హనుమంతు రావు ఉమా. శంకర్ చల్లా సత్యనారాయణ అమిరెడ్డి దొరబాబు నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు

## భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులుగా శ్రీరంగం రమేష్



**పాయకరావుపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులుగా శ్రీ రంగం రమేష్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీరంగం రమేష్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాదవ్,అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్,జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు అడారి ఆనంద్,రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీరంగం రమేష్ గతం లో జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర బీజేవై ఎం కార్యవర్గ సభ్యులు రాష్ట్ర బీజేవై ఎం స్పెషల్ ఇన్వైటీ ప్రస్తుతం పాయకరావుపేట అసెంబ్లీ కన్వీనర్ ఉన్నారు.

## అనకాపల్లి జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల వినతులు...



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

## విభజన చట్టంలో ఉత్తరాంధ్ర రాయలసీమ వెనుకబడి ప్రాంతాలుగా గుర్తించిన నిధులు మంజూరు చేయలేదు

– ఇరిగేషన్ పెండింగ్ ప్రాజెక్టు అన్నీ పూర్తి చేస్తే సాగులోకి 15 లక్షల ఎకరాలు కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ విభజన చట్టంలో ఉత్తరాంధ్ర, రాయలసీమ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించి నిధులు కేటాయించడం జరగలేదని, వీటితోపాటు ఇరిగేషన్ ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని అతి తక్కువ ఖర్చుతో సుమారు 6 లక్షలు ఎకరాలు సాగులోకి తీసుకు రావచ్చని సూచన చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాకుండా ఉత్తరాంధ్రలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులకు 2,600 కోట్ల రూపాయలు పెట్టుబడి పెడితే సుమారు 6 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని, అంతేకాకుండా తోటపల్లి బ్యారేజ్, తారక రామ తీర్థకాన్ని వంశాధార ఫేస్ 2, ఎర్ర మండలం, మహేంద్ర తనియ, గజపతినగరం ద్రాక్షారం, వంశధార, నాగవల్లి లింక్, మద్దువలస ఫేస్ 2, నాగవల్లి చెంప, గంజావతి వీటితోపాటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి తో అన్నీ కలుపుకొని సుమారు 5000 కోట్ల రూపాయలతో 2 సంవత్సరాల్లో ఈ పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తే సుమారు 15 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది కాబట్టి సంవత్సరానికి 2000 కోట్లు రూపాయలు చొప్పున కేటాయించి ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తారని ప్రభుత్వానికి వివరించి సూచన చేశారు.

# నునపర్తి సచివాలయ సెక్రెటరీ ని నిర్బంధించిన గ్రామస్తులు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** హైకోర్టు నిబంధనల మేరకే గ్రామ సభ మరియు పాలక వర్గ సమావేశం నిర్వహించాము అని సచివాలయ సెక్రటరీ అడగర్ల మధు, అన్నారు. అచ్చుతాపురం మండలం నునపర్తి గ్రామ పంచాయతీ గ్రామ సభ మరియు బోర్డు మీటింగ్ గ్రామంలో. ఇరువర్గాల మధ్య గొడవలకి దారి తీసింది. దీనికి సంబంధించి నునపర్తి గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రటరీని గ్రామ–స్తులు అడ్డుకున్నారు. గ్రామ పంచాయతీ సంబంధించిన స్థలంలో అక్రమ కట్టడాన్నీ చేపట్టారని గ్రామస్తుల పంచాయతీ ఎదుట ఆందోళన నిర్వహించారు. దీనికి సంబంధించి గ్రామ సర్పంచ్ చుక్క అనురాధ మాట్లాడుతూ హై కోర్టు ఆదేశాల మేరకే గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులతో పాలకవర్గ సమావేశం మరియు గ్రామ సభను సచివాలయ సెక్రెటరీ నిర్వహించారని తెలిపారు. గ్రామ సభనిర్వహిస్తుంటే గ్రామానికి చెందిన నగేష్ అతని అనుచరులు వచ్చి తనను సచివాలయ సెక్రెటరీని అడ్డుకోవడం జరిగిందని, హైకోర్టు నిబంధనల ప్రకారం గ్రామసభ మరియు పాలకవర్గ సమావేశం పెట్టడం జరిగిందని నచివాలయ నెక్రెటరీ వారికి వివరించినప్పటికీ వారు వినకుండా నన్ను నచివాలయ సెక్రటరీని దుర్భాషలు ఆడారు అన్నారు. సచివాలయ సెక్రటరీ ఎంత వివరించి చెప్పినా వినకుండా మహిళల చేత సెక్రటరీని నన్ను దుర్భాషలాడిం చారని దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం మీటింగును రద్దు చేయాలని పంచాయతీ సెక్రెటరీ పై నగేష్ మరియు అతని అనుచరులు ఒత్తిడి చేశారన్నారు. ఒకానొక సమయంలో మమ్మల్ని నిర్భందించే ప్రయత్నం చేశాడని అన్నారు. సమాచారం తెలుసుకున్న అచ్చుతాపురం సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ వచ్చి ఇరు వర్గాల వారికి సర్ది చెప్పారు. ప్రభుత్వ అధికారులను అడ్డుకోవడం తగదని ప్రభుత్వ అధికారులు విధులకు ఆటంకం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ ఐ సుధాకర్ తెలిపారు.

# భూ తగాదాల ప్రక్షాళనే ఎంఎల్సీసీ లక్ష్యం

– ప్రతి శనివారం మండల కేంద్రంలో నిర్వహణ

– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి




**అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో భూ తగాదాలు లేకుండా సంపూర్ణ ప్రక్షాళనే లక్ష్యంగా మండల లెవిల్ కో–ఆర్డినేషన్ కమిటీ (ఎంఎల్సీసీ)ను నిర్వహిస్తున్నామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి అన్నారు. మండల సమావేశ మందిరంలో శనివారం తహశీల్దార్ ఆనందరావు, ఎంపీడీఓ ఆశాజ్యోతితో కలిసి ఎంఎల్సీసీను నిర్వహించారు. ఈ సందర్భంగా మాకవరం, మారేడుపూడి, తుమ్మపాల, పిసినికాడ, సౌత్–1 తదితర ప్రాంతాల నుంచి ఐదు ఫిర్యాదులను పరిశీలించారు. మాకవరం కడుగుట్ల సాయికుమార్, మారేడుపూడి బొగ్గు అప్పారావు తదితర రైతుల రీసర్వే కేసు, తుమ్మపాల బుదిరెడ్డి గంగా గోవిందరావు ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయన్నారు. అలాగే పిసినికాడ, సౌత్–1 ఫిర్యాదులను తదుపరి వారానికి వాయిదావేయడమైందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సిద్దేశ్వరరావు, ఫిర్యాదీలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పాటపల్లి మోడల్ స్కూల్ లో సైన్స్ దినోత్సవం



**మునగపాక, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో శనివారం సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను చైర్మన్ భీశెట్టి జోగి నాయుడు, ప్రిన్సిపాల్ పి పి ఎస్ శ్రీలక్ష్మి, సైన్సు ఉపాధ్యాయులు పరిశీలించి, బాగా తయారు చేసిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ లో ఉన్న వాటిని గుర్తించి విద్యార్థులు స్వయం కృపారాధంతో తయారుచేసిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి

# వాడ్రాపల్లి శ్రీ పారిపెల్లమ్మ పండుగ గోడ పత్రిక ఆవిష్కరణ



**మునగపాక, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలం లో వాడ్రాపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పారిపల్లెమ్మ అమ్మవారి జాతర గోడ పత్రికను నియోజకవర్గ శాసన సభ్యులు సుందరపు విజయకుమార్‌బి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ జాతరకు విచ్చేయు భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అలాగే జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ మల్ల సంజీవరావు జనసేన నాయకులు సూరిశెట్టి శివాజి,జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహనర్సింగ రావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాండ్రేగుల నూకప్పారావు, గొల్లలపాలెం సర్పంచ్ మొల్లి వెంకునాయుడు,మల్ల ప్రకాష్, మల్ల తులసి తదితరులు పాల్గొన్నారు.

# మరిడిమాంబ అమ్మవారి ఉత్సవానికి ఎం.వి.ఆర్ భారీ విరాళాలు అందజేత

– ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక సహాయం అందించిన ఎం వి ఆర్



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** పట్టణంలోని విజయరామరాజుపేట గ్రామంలో ఘనంగా నిర్వహించబడిన మరిడిమాంబ ఆలయ వార్షిక ఉత్సవం సందర్భంగా ప్రముఖ సామాజిక సేవకుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ఉత్సవ కమిటీ ప్రతినిధులకు, గ్రామక మిటీ ప్రతినిధులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని నరసింగరావుపేటలో గల ఎంవిఆర్ ప్రధాన కార్యాలయంలో ఎం వి ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్ల కోసం మీరు అందించిన విరాళం కమిటీ సభ్యులకు ఎంతో తోడ్పడిందని వారు తెలిపారు. ఆయన సహకారంతో ఆలయ ప్రాంగణం విద్యుత్ అలంకరణలు, భక్తులకు అన్నప్రసాదం, సాంస్కృతిక కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించగలిగామని కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. పండుగ ఘనంగా ముగిసిన సందర్భంగా ఎం.వి.ఆర్ సేవాభావాన్ని పలువురు ప్రశంసించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా మారుతున్న ఎం.వి.ఆర్ ను పలువురు ప్రతినిధులు, ఎం వి ఆర్ అభిమానులు అభినందించారు. దీనిలో భాగంగా ఎం వి ఆర్ తో పాటు తనయుడు సంజయ్ కు శాలువా కప్పి జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు... గ్రామ కమిటీ సభ్యులకు 1,25,000 రూపాయలు పోలారపు బ్రదర్స్ (లోకేష్ రాము) లకు 40000 రూపాయలు, ఎల్లంకి సత్తిబాబు కు 50 వేల రూపాయలు, నాని కు పాతికవేల రూపాయలను ఎం వి ఆర్ విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివ రామ సత్యనారాయణ, కార్యదర్శి పలక రాము కోశాధికారి పిట్ల బుద్దే శ్వర రావు, వైస్ చైర్మన్ బొబ్బిలి అప్పారావు మరియు పలు కుల ప్రతినిధులు తోపాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు గైపూరి రాజు, ఏపూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామకంఠం భూమిని కాపాడాలని వినతి

**అచ్యుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** పంచాయతీ ప్రజ లు సామాజిక అవసరాలకు ఉపయోగించుకొనే గ్రామకంఠాన్ని కా పాడాలని నునపర్తి టీడీపీ నాయకులు పంచాయతీ కార్యదర్శి మ ధుసూదనరావుకి శు క్రవారం వినతిపత్రాన్నిచ్చారు. పంచాయతీ ప రిధిలోని సర్వే నంబరు 93లో గల రెండున్నర సెంట్ల భూమిపై వి వాదంలో కోర్టు పరిధిలో ఉందని, దీనిని పంచాయతీ పాలకమండ లిలో చర్చించాలని అజెండాలో పెట్టారన్నారు. కోర్టు పరిధిలో ఉన్న స్థలాన్ని పంచాయతీ అజెండాలో ఎలా పెడతారని, ఈ స్థలాన్ని కాపాడాలని వారు కోరారు. టీడీపీ నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, రెడీ నగేష్, తదితరులు వినతిపత్రం ఇచ్చారు.

# మునగపాకలో చెరుకు తోట దగ్ధం



**మునగపాక, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పురిటిగడ్డ మూల సంఘానికి చెందిన వేగి నాగ సుర అప్పారావు కు చెందిన సుమారు 70 సెంట్లు విస్తీర్ణం గల చెరుకు తోట శనివారం అగ్నికి కాలి బూడిదయింది, ఈ చెరుకు తోటలో నుంచి నీరు తోడుటకు పైపులు వేసి ఉండడంతో అవి కూడా కాలిపోయాయని బాధిత రైతు వాపోయాడు, అప్పులు చేసి వ్యవసాయంపై పెట్టుబడి పెట్టి జీవనం సాగిస్తున్న తరుణంలో చెరుకు తోట పైపులు కాలిపోవడం నాకు చాలా నష్టం వాటిలిందని నన్ను ప్రభుత్వం ఆదుకొని సహాయం అందిస్తారని, మండల తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారులు, ప్రభుత్వ శాఖ అధికారులకు తెలియజేసి ఆదుకోవాలని బాధిత రైతు వేగి నాగ సూర్య అప్పారావు తెలిపారు.

# పంచదార్ల దళితుల డీపట్టా భూములకు మద్దతుగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు మద్దతు

– మార్చ్ 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జూపూడి ప్రభాకర్ రావు మద్దతు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** దళిత ఉద్యమ నాయకులు దళిత ప్రజాబంధు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామానికి మార్చి 2 వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు దళిత ఎస్సైన్డ్ భూములు నిర్వాసితులకు అండగా నిలిచేందుకు విచ్చేయుచున్నారు ప్రభాకర్ తో పాటు ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐడి బాబు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలశెట్టి సురేష్ రాజ్ జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు దళిత సంఘాల నాయకులు భారీ స్థాయిలో పాల్గొంటున్నారు కూటమి నాయకులు భూదందాలు పంచదార్ల దళిత అసైన్డ్ భూములు కబ్జా పైనా వారికి వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ అధికారులు పనితీరును ఎండగట్టి పంచదారల పేద దళిత రైతులకు న్యాయం చేసేందుకు అందరు కలిసి రావాలని పిడికిలి బిగించి పోరాటం చేయాలని పిస్తున్నాము

## రవీంద్ర భారతిలో ఘనంగా సైన్స్ ఎక్స్పో..



**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:** నరసన్నపేట పెద్ద పేట వీధిలోని రవీంద్రభారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్పో సంబరాలు అంబరాన్ని తాకిన రీతిలో యాజమాన్యం నిర్వహించింది. విజ్ఞాన శాస్త్రంలోని వివిధ అంశాలను నమూనాల, నివేదికల రూపంలో ప్రదర్శించడానికి ఒక వేదికను రవీంద్ర భారతి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వాక్పటిమను పరిశోధనలోని పదార్థాలు,సాధనాలు నమూనాల,నేపథ్యంలో ద్వారా విజ్ఞాన శాస్త్ర పరిధిని అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందని ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్.గొలివి మోహన్ అన్నారు. ప్రాజెక్టుల పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరిగి తద్వారా మిగిలిన విద్యార్థులకు కూడా భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని అన్నారు. శోధన,ప్రయోగాలు, ప్రతి ఆకృతీకరణ విశ్లేషణ ద్వారా మరింతగా విజ్ఞాన శాస్త్రములోని మెళకువలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల అభివృద్ధి జరుగుతుందని, భవిషత్ కాలములో విజ్ఞానశాస్రముదే అంతిమవిజయముగా ఉండే తరుణములో విద్యార్థులు మరింతగా రాణించి దేశ ప్రఖ్యాతిని ఇనుమ డింపజేయాలనీ, విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నానని పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రంలోని మెలకువలను తెలుసుకుని రాణించడం ద్వారా భవిష్యత్తు అద్భుతంగా, అమోఘముగా ఉంటుందని తద్వారా దేశానికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని నార్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎన్ వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ధర్మాన . వాసుదేవ రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, నమూనాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

## జనం కోసం జనసేన - జనంలో జనసేన



**టెక్కలి మేజర్ న్యూస్:28**నియోజకవర్గంజనసేన పార్టీ "ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉద్యమి సభ్యత్వ పార్లమెంటరీ ఇంచార్జ్ కొరికన రవి కుమార్ మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని.చంద్ర మోహన్ హాజరైనారు.ముందుగా కాకరాపల్లి థర్మల్ పవర్ ప్లాంట్ లో జరిగిన కాల్పులలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.తరువాత సుడా చైర్మన్, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ ఆశయాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లే ఈ సభ్యత్వ కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పార్టీకి చేర్చి మరింత బలోపేతం చేసేవిధంగా ముందుకు సాగమని దిశనిర్దేశం చేసారు.అనంతరం కణితి కిరణ్ తో టెక్కలి పట్టణంలో పర్యటించి దుకాణదారులు, చిరు వ్యాపారులను కలుసుకొని జనసేన పార్టీ సిద్ధాంతాలు, సభ్యత్వం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. పలువురు వ్యాపారులు, యువత, కార్యకర్తలకు స్వయంగా సభ్యత్వం నమోదు చేసి అభినందనలు తెలియజేశారు. అలాగే జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబం జనసేన కుటుంబంలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు నియోజకవర్గం నాయకులు ఉద్యమి సాధక్ లు పార్టీ సీనియర్ నాయకులకు తదితరులు పాల్గొన్నారు...

## మన పరిసరాలు మనమే శుభ్రపరుచుకోవాలి



**టెక్కలి మేజర్ న్యూస్:28** మన పరిసరాలను మనమే శుభ్రపరుచుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాలి ఏఎంసీ డైరెక్టర్ జర్జాన రాంజీ అన్నారు. మండలంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ కాలనీలో 1,2,3 వీధుల్లో మార్నింగ్ వాక్ పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ పారబోయకుండా చెత్త నిల్వ బుట్టలో ఉంచుకోవాలని అన్నారు. డ్రైనేజీలో చెత్త పారబోయడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో డయేరియా వ్యాధి భయాందోళన కలిగిస్తుందని, దీనిని ప్రజలందరూ గమనించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం వీధివాసులు మాట్లాడుతూ చెత్త సేకరణ కార్మికులు ఈ వీధులకు రావడంలేదని, విద్యుత్తు లైట్లు సరిగ్గా వెలగడం లేదని, మరికొన్ని సమస్యలను బిజెపి నాయకులు వద్ద ప్రస్తావించగా.. వెంటనే నాయకులు పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీనివాసరావుతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీ ఉన్న సమస్యల గురించి చెత్త స్వీకరణ, డ్రైనేజీలు పరిశుభ్రం, విద్యుత్తు లైట్లు తదితరుల సమస్యల గురించి తెలియపరచగా.. ఈవో స్పందిస్తూ చెత్త సేకరణ కార్మికులను పంపిస్తానని తెలిపారు. డయేరియా పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్, ఒడిసి బాబూరావు, ఫోటోజ నాగేంద్ర, లవన్ కుమార్, డోకు మురళి, శ్యామ్, వీధి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు పార్టీకి మరింత బలం




**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** :నరసన్నపేట నియోజకవర్గంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ అన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు, జిల్లా నాయకత్వం అప్పగించిన బాధ్యతలను ముందుకు తీసుకెళ్లేందుకు ఉత్సాహంతో పని చేస్తామని, ప్రజలతో మమేకం అయ్యేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ప్రవీణ్ కుమార్ అన్నారు. జనసేన సభ్యత్వం ప్రతి కార్యకర్తకు గర్వకారణం అన్నారు. సభ్యత్వ నమోదులో మరింత ఉత్సాహాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు.నరసన్నపేట నియోజకవర్గంలో ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియను తామరపల్లి గ్రామంలో శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాకుళం పార్లమెంట్ సమన్వయకర్త, సూడా చైర్మన్ కోరికాన రవికుమార్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు పార్టీకి మరింత బలాన్ని ఇస్తుందని, జన సైనికులు వీర మహిళలు పార్టీ సభ్యత్వ నమోదులో క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రతి కార్యకర్త గ్రామీణ ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను తెలియజేసి సభ్యత్వ నమోదు ప్రక్రియను పెంచాలని సూచించారు. అన్ని నియోజకవర్గాల కంటే నరసన్నపేట నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, పాతపట్నం నియోజకవర్గ సమన్వయకర్త కోరికాన భవాని కూడా పాల్గొని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ అన్ని నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాథక్‌లు, తామరపల్లి గ్రామ జనసైనికులు, వీర మహిళలు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంకల్పించారు.

## తెలుగు ఉపాధ్యాయులు అప్పారావు సేవలు ఎనలేనివి



**ఆమదాలవలస, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :**సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆముదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు అప్పారావు పదవి విరమణ సందర్భంగా పాఠశాలలో శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగు ఉపాధ్యాయులుగా అప్పారావు చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన ఘనత అప్పారావు మాస్టారుకు దక్కుతుందన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందని, అలాంట వృత్తికి వన్నెతెచ్చిన అప్పారావు మాస్టర్ పదవీ విరమణ చేయడం విద్యార్థులకు తీరని లోటుగా భావించారు. ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, పదవి విరమణ చేసిన వృత్తిలో నీతి, నిజాయితీ, సమయపాలన వంటివి చిరస్థాయిగా నిలుస్తాయి అన్నారు. ఉద్యోగిగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శిల్ప కలలకు నిలయం శ్రీ రాధా గోవిందస్వామి ఆలయం



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 28. మేజర్ న్యూస్**:శ్రీకాకుళం జిల్లాలోని మెలియాపుట్టిలో శ్రీ రాధా గోవిందస్వామి ఆలయం అత్యంత ప్రాచీనమైనది మరియు చారిత్రక ప్రాముఖ్యత కలిగినది. ఈ ఆలయాన్ని సుమారు 200 ఏళ్ల క్రితం పర్లాకిమిడి రాజులు నిర్మించారు. ఒరిస్సాలోని పూరీ జగన్నాథ ఆలయ నిర్మాణ శైలిని (కళింగ శైలి) పోలి ఉండటం ఇక్కడి ప్రధాన ఆకర్షణ. ఆలయ గోడలపై చెక్కిన శిల్పాలు అత్యంత మనోహరంగా ఉంటాయి. రాతి పై చెక్కిన దశావతారాలు, వివిధ పురాణ ఘట్టాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తాయి.ఇక్కడ శ్రీకృష్ణుడు (గోవిందస్వామి) మరియు రాధాదేవి కొలువై ఉన్నారు. సాధారణంగా దక్షిణ భారత దేశంలో కనిపించే విగ్రహాల కంటే ఇక్కడి విగ్రహాల రూపం, అలంకరణ కొంచెం భిన్నంగా, అత్యంత సుందరంగా ఉంటాయి. ఈ ఆలయం వీరేంద్ర ప్రతాపరుద్రుడు తన భార్య విష్ణు ప్రియ పేరిట పసుపు కుంకమల నిమిత్తం ఇచ్చిన లక్ష రూపాయలు తోపాటు ఆమె ఆబరణాలతో ఈ ఆలయం నిర్మించారు.ఈ ఆలయ నిర్మాణంలో ప్రత్యేకమైన నల్ల రాతిని (కృష్ణ శిల) ఉపయోగించారు. దీని వల్ల ఆలయం ఎంతో గంభీరంగా, పవిత్రంగా కనిపిస్తుంది. ఇక్కడ కృష్ణాష్టమి వేడుకలు చాలా వైభవంగా జరుగుతాయి. చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రమైన ఒడిశా నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. అలాగే డోలోత్సవం (హోలీ) సందర్భంగాస్వామివారికి గ్రామంలో తిరువీధి నిర్వహించి, అనంతరం మగా (కామ దహన) కార్యక్రమం అర్చకులునిర్వహిస్తారు.వసంత కాలంలో జరిగే డోలోత్సవం ఇక్కడ చాలా ప్రసిద్ధి. రాధా గోవిందులను ఊయల ఊగించే ఈ దృశ్యం భక్తులకు కనువిందు చేస్తుంది. తొమ్మిది రోజులు పాటు డోలోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.ఈ ఆలయ ప్రాంగణం చాలా విశాలంగా, ప్రశాంతమైన వాతావరణంలో ఉంటుంది. ఆధ్యాత్మిక చింతన అలవడటానికి ఇది ఒక గొప్ప ప్రదేశం. అయితే నాడు 40 మంది అర్చకులతో పూజలందుకున్న రాధా గోవిందస్వామి నేడు ఒక అర్చకుడుతో పూజలు అందుకుంటున్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఆలయం స్వాధీనం చేసుకున్నప్పటికీ ఆలయ అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

# శ్రీకాకుళం నియోజకవర్గంలో డీసిలిటేషన్ మిషన్ ప్రారంభం



**శ్రీకాకుళం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:**ఒకటవ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు పాల్గొని తమ పెన్షన్లను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారుల వివరాలు వెంటనే నమోదు అవడంతో పాటు, ఎటువంటి పొరపాట్లు లేకుండా అర్హులైన వారికి నేరుగా పెన్షన్ అందజేయడం సులభమవుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా ఈ సాంకేతిక పరిజ్ఞానం ఎంతోఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, విధవలు వంటి బలహీన వర్గాల ఆర్థిక భద్రత కోసం పెన్షన్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే గొండు శంకర్ డీసిలిటేషన్ మిషన్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డీసిలిటేషన్ మిషన్ అనేది కాలువలు, చెరువులు, డ్రైనేజీలు మరియు పైప్‌లైన్‌లలో పేరుకుపోయిన పూడికమట్టి, చెత్తను తొలగించడానికి ఉపయోగపడే ఆధునిక యంత్రం అని వివరించారు. ఈ మిషన్ వినియోగం ద్వారా నీటి పారుదల వ్యవస్థలు శుభ్రంగా ఉండడంతో పాటు, వరదల సమస్యలు తగ్గుతాయని తెలిపారు. అలాగే చెరువులు, కాలువల నిల్వ సామర్థ్యం పెరిగి రైతులకు మరియు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం మరియు నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఆధునిక యంత్రాల వినియోగంతో పారిశుధ్యం మెరుగుపడి ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సంతోషం వ్యక్తం చేస్తూ, ముందస్తుగా పెన్షన్ అందించడం తమకు ఎంతో ఉపయుక్తమని తెలిపారు.

# జీవితంలో సైన్స్ పాత్ర కీలకం



**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:** ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేము. జీవితంలో సైన్స్ పాత్ర కీలకం. ఈ ప్రపంచాన్ని శాసిస్తుంది, నడిపిస్తున్నది సైన్స్ మాత్రమే అన్న విషయం అందరికీ తెలుసు. కొత్త పరిశోధనలు ప్రగతికి బాటలు వేస్తాయని గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ ఆర్ . శ్రీనివాస రావుఅన్నారు . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కె.వి శివప్రసాద్ , ప్రిన్సిపల్ కె . కోటి బాబు ,మేనేజ్మెంట్ సభ్యులు ఎ. మల్లికార్జున శాస్త్రి సమక్షంలో సివి రామన్ చిత్రపటానికి కరస్పాండెంట్ పూలమాలలు వేసి ఈ ప్రదర్శనను ప్రారంభించారు . విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించి విద్యార్థులందరినీ అభినందించారు.రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన శాస్త్రవేత్త, ప్రతిష్టాత్మక నోబెల్ ప్రైజ్ విజేత చంద్రశేఖర్ వెంకటరామన్ భౌతిక శాస్త్రంలో చేసిన అపార సేవలకు గుర్తుగా ప్రతియేటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గీతాంజలి స్కూల్ నందు విద్యార్థులకు శనివారం సైన్స్ పట్ల అవగాహన పెంపొందించేందుకు విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ను నిర్వహించారు. జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత, దాని ఉపయోగాలు పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంద స్కూల్ ప్రిన్సిపల్ కోటిబాబు అన్నారు. సైన్స్ కి సంబంధించి సుమారు 100 ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వాటర్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్, డ్రిప్ ఇరిగేషన్, సింపుల్ సర్క్యూట్, ఆమ్ల వర్షాలు, వేస్ట్ వాటర్ మేనేజ్మెంట్, గ్లోబల్ వార్మింగ్, హైడ్రో ఎలక్ట్రిక్ బ్రిడ్జ్ నేచురల్ డిజాస్టర్, నీటి అలారం, ఆకట్టుకున్నాయి.

## ఘనంగా భజనమండలి ప్రమాణ స్వీకారం



**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:** స్థానిక కలివరపుపేట షిర్డీ సాయి మందిరంలో శనివారం భజన సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాన స్వీకారం మందిర ప్రాంగణంలో ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షులు గా గొండు స్వామిబాబు, ప్రధాన కార్యదర్శిగా బోయిన ఆనంద్, కోశాధికారిగా ఐ. రంగారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమ గౌరవ అతిధి సదాశివుని క్రిష్ణ ఎన్నికయిన వారితో ప్రమాన స్వీకారం చేయించారు. కార్యక్రమం లో న్యాయ సలహాదారు గొలివి గణేష్ నాయిడు, పొట్నూరు నీలం, అంపలాం వసంత కుమార్, కె, పాపారావు, వి. నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు. సమావేశం లో నరసన్నపేట లో 16 అడుగుల షిర్డీ సాయి విగ్రహం నిర్మాణానికి, వేసవి లో సోమవారం సంత ప్రాంగాణంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీకి నిర్ణయం తీసుకున్నారు.

## స్పౌజ్ కోటా పెన్షన్ల పం



**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా ఒక్క రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నరసన్నపేటలో శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసన్నపేట పట్టణంలో గల సచివాలయం -4 పరిధిలో స్పౌజ్ కేటగిరిలో నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్ పంపిణిని ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు , పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు షేక్ మదిన్, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.

# నిత్యజీవితంలో సైన్స్ భాగస్వామ్యం కావాలి



**ఆమదాలవలస, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్** :నిత్యజీవితంలో సైన్స్ భాగస్వామ్యం అయితే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సత్యనారాయణ రావు అన్నారు. ఆమదాలవలస మండలం తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశేష పురోగతి సాధిస్తుందని, ఇస్రో వంటి సంస్థలు ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చిపెడుతున్నాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ పి. రామారావు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ఔషధ మొక్కలతో ఏ రకంగా వ్యాధి నివారణ మందు తయారు చేసుకొని నివారించవచ్చోనని పి పి టి ద్వారా వివరించారు. తయారుచేసిన మందును అందరికీ పంచిపెట్టారు. ఐ క్యూ ఎ సి సమన్వయకర్త డి.పైడితల్లి మాట్లాడుతూ మూఢ నమ్మకాలు, మత విశ్వాసాల ముందు శాస్త్ర విజ్ఞానం, గొప్ప శాస్త్రవేత్తలు బలైపోయారనటానికి బ్రూనో, సోక్రటీస్, ఆర్కిమెడిస్, గెలీలియో వంటి వారి మరణాలు ఉదాహరణగా తెలియజేశారు. గొప్ప శాస్త్రీయ ఆవిష్కరణను స్మరించుకునే మనమందరం శాస్త్రవేత్తల నుండి ప్రేరణ పొంది ప్రశ్నించడం, పరిశోధించడం, కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి తో అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లో సమన్వయం చేయడం ద్వారా శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కంప్యూటర్ అధ్యాపకులు బి.శ్రీనివాసరావు తెలిపారు. రామన్ ఎఫెక్ట్ ను నిత్యజీవితంలో భద్రతా దళాలు, ఆరోగ్య పరికరాలలో విరివిగా వాడుతున్నారు అని కెమిస్ట్రీ అధ్యాపకులు ఆర్. చంద్రశేఖర్ పేర్కొన్నారు. వావిలపల్లి అచ్యుత రామారావు వందనసమర్పన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్ర ప్రదర్శనలు, నమూనాల ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ప్రసంగ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి .సీతారామ్, పి.శ్రీనివాస్, వై. రమణమూర్తి, బి.రవిబాబు, ఆర్.చంద్రశేఖర్, పి. క్రిష్ణ , అప్పలనాయుడు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం




**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** :నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గణితము, సైన్స్ విభాగమా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని కల్పించడం, 'కారణం - ఫలితం' పట్ల సహ సంబంధాన్ని తెలియజేయడమే ఈరోజు ప్రత్యేకత అని అన్నారు. సివి రామన్ కాంతి కిరణాలు పరిక్షేపణతో రంగులు కనిపించడం, పారదర్శక పదార్థాల గుండా కాంతి ప్రయాణించినప్పుడు ఏర్పడే వైవిధ్యమైన రంగులకు కారణాలను రామన్ ఈ దినము కనుగొనడంతో 1986 నుండి ఈ దినాన్ని జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలియజేశారు. సైన్స్ అభివృద్ధితో మానవాళి ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభించిందని భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఢిల్లేశ్వరరావు అన్నారు. మానవుని వైజ్ఞానిక శాస్త్ర జ్ఞానం ప్రకృతిని, పరిసరాలను పరిరక్షించేదిగా ఉండాలని అధ్యాపకులు అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ లేనిదే మానవ మనుగడ లేదు




**మెలియాపుట్టి. ఫిబ్రవరి 28. మేజర్ న్యూస్:**మెలియాపుట్టి మండలంలోని చిన్న హంస గ్రామములో సాయి శేషాద్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం శివకుమార్, డైరెక్టర్ దుక్క నారాయణరావు, సివిరామన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంచారు. అనంతరం మాట్లాడుతూ సైన్స్ లేనిదే మానవ మనుగడ లేదన్నారు. ప్రస్తుతం సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. భారతదేశం కూడా శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుందన్నారు. సివిరామన్ తన పరిశోధన రామన్ ఎఫెక్ట్ను ఫిబ్రవరి 28న ధృవీకరించుకొని ప్రపంచ దేశాలకు భారత దేశ కీర్తీ ప్రతిష్టలను రెపరెపలాడించారన్నారు. భౌతికశాస్త్రంలో భారతదేశం తరపున మొట్టమొదటి నోబెల్ బహుమతి అందుకున్నారని గుర్తుచేశారు. అదేవిదంగా భారతదేశం భారతరత్న ఇచ్చి గౌరవించిందన్నారు. నేటి యువత పరిశోధనలుపైన దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్ తయారుచేసి వాటికోసం వివరించారు. విద్యుత్ తో పాటు చిన్నతనము నుండే సృజనాత్మకత పెంపొందించుకుంటే మానసిక ఉల్లాసంతో పాటు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి చంద్రబాబు



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 28. మేజర్ న్యూస్:**పేదల పెన్నిది ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అని టిడిపి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి) అనుపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటిం టికి వెళ్లి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల అన్నారు.ఒకటో తేదీ సెలవు కాబట్టి ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం పేదల కళ్ళల్లో ఆనందం వెల్లువిరిసిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శిస్టు కిషోర్ కుమార్ , వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్ కృష్ణ,యూనిట్ కో కన్వీనర్ దుక్క. శంకర్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో రాగుల సాగు




**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్** : ప్రస్తుత రబీ పంటకాలంలో సంతబొమ్మాళి మండలంలో 3000ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో రాగి పంటను మండలంలోని వివిధ రైతుసేవాకేంద్రాల పరిధిలోని రైతులు సాగుచేస్తున్నారని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు తెలిపారు. గతంలో ఉన్న సుమారు 600ఎకరాల రాగి విస్తీర్ణంతో పోలిస్తే రాగి విస్తీర్ణం ఈ ఏడాది గణనీయంగా 3000 ఎకరాల పైచిలుకుకు పెరగడం శుభసూచకం అన్నారు. పంటల మార్పిడి ప్రక్రియలో భాగంగా లాభదాయకమైన పంటల సాగు విస్తీర్ణం పెంచాలన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు పొలంపిలుస్తోంది కార్యక్రమం ద్వారా పంట మార్పిడి అంశంపై విస్తృతంగా చేసిన అవగాహన కార్యక్రమాలకు రైతులనుండి చక్కని స్పందన వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ప్రస్తుత సీజన్లో రాగులకు క్వింటాలుకు రూ.. 4900లు చొప్పున్న కనీస మద్దతుధర కల్పించడం వలన మరియు మార్కెట్ లో నాణ్యమైన రాగుల కు చక్కని డిమాండ్ ఉండడం వలన ఈ ఏడాది రాగి సాగు రైతులకు ఖచ్చితంగా లాభదాయకం కాబోతోందని తెలిపారు.

# పాలనాయుడుపేటలో అక్రమ లేఅవుట్



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :రియల్ ఎస్టేట్ వ్యాపారులు బరితెగిస్తున్నారు. కోర్టు పరిధిలో ఉన్నదని ,గ్రామకంతం భూమి ఆక్రమించాలని వేరువేరుగా ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెట్రేగి పోతున్నారు. వివరాల్లోకి వెళితే నౌపడ పంచాయితీ పాలనాయుడుపేటలో ఎల్ పి నెంబర్ 324,325లో 80 సెంట్లు లో లేఅవుట్ ను వేశారు. ఈ లేఅవుట్ కు ఎటువంటి పంచాయతీ, రెవెన్యూ అధికారుల అనుమతులు లేకపోయినా దర్జాగా రోడ్డులు వేసి పాట్లుగా విభజించి సరిహద్దు రాళ్లను పాతారు. ఈ సర్వే నెంబర్ పై డిస్ప్యూట్ ఉండడంతో కోర్టులో కేసును వేశారు. కోర్టు కాపీ తో పాటు భూపత్రాలను స్పందనలో తాసిల్దార్ హేమ సుందర్ రావుకు కె. కుసుమ రెడ్డి ఫిర్యాదు చేశారు. మరోపక్క గ్రామకంతం భూమి ఆక్రమించి లేఅవుట్ వేశారని గ్రామానికి చెందిన మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు పిన్నింటి. ఎండయ్య రెడ్డి గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సర్వే నెంబర్ పై ఇన్ని ఫిర్యాదులు ఉన్న మూలపేట పోర్టును బూచిగా చూపించి లే అవుట్ ను ఫ్లాట్లుగా విభజించి అమ్మకాలను చేపడుతున్నారు. ఒక్కొక్క ఫ్లాట్ ను లక్షల రూపాయలకు అమ్మి ప్రభుత్వానికి గండి కొడుతున్నన్నారు. ఈ తతంగం అంతా అధికారులకు తెలిసిన ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, తదితరులు కోరుతున్నారు.ఫిర్యాదు చేశాను:-మా గ్రామంలో వేసిన లే అవుట్ లో గ్రామకంతం భూమిని ఆక్రమించారు. అమ్మకాలు కూడా చేపడుతున్నారు. దీనిపై గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేశాను.-పిన్నింటి ఎండయ్య రెడ్డి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు, సంతబొమ్మాళి. చర్యలు తీసుకుంటాం:-పాల నాయుడుపేటలో వేసిన లేఅవుట్ లో గ్రామకంతం భూమి ఆక్రమించారని ఫిర్యాదు అందింది. రికార్డులు పరిశీలించి సర్వే చేసి చర్యలు తీసుకుంటాం. ఉప్పాడ ఉమాపతి పంచాయతీ కార్యదర్శి, నౌపడ గ్రామసచివాలయం.పరిశీలిస్తాం:-వేసిన లేఅవుట్ ను పరిశీలిస్తాం. దీనికి సంబంధించి కోర్టులో కేసు వేసిన పత్రాలతో పీజేఆర్ఎస్ లో ఫిర్యాదు కూడా చేశారు.హేమ సుందర్ రావు, తాసిల్దార్, సంతబొమ్మాళి.

# అమరవీరుల త్యాగాలు



**- థర్మల్ అమరవీరులకు ఘన నివాళులు**

**- అమరవీరుల 15 వ వర్ధంతి**

**- థర్మల్ దీక్షలకు నేటికి 15ఏళ్లు పూర్తి.**

**- మత్స్యకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి.**

సంతబొమ్మాళి, ఫిబ్రవరి28, మేజర్ న్యూస్ : మండలంలో కాకరపల్లి థర్మల్ ప్లాంట్ కు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో అమరులైన వారి త్యాగాలు మరువలేనివని పలువురు అన్నారు. కాకరపల్లి అమరవీరుల 15వ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలో హనుమంతునాయుడుపేట లో అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ పోరాటంలో జీరు నాగేశ్వరరావు, సీరపు ఎర్రయ్య, బత్తిన బారికయ్యకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు . 1108 జీవో రద్దు చేయడంతోపాటు ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఈ సందర్భంగా కోరారు. తంపర భూములను నమ్ముకున్న మత్స్యకారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్సు డే వేడుకలు



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి28,మేజర్ న్యూస్** :మండలంలో నౌపడ, సీతానగరం, దండుగోపాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్ర, కొల్లిపాడు, మేఘవరం పలు గ్రామాలలో పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా శనివారం ఆయా పాఠశాల ఆవరణలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించుకోవాలని, విజ్ఞానాభివృద్ధికోసం శాస్త్రజ్ఞుల కృషిని అవగాహన చేసుకుని వారి స్ఫూర్తి పొందాలన్నారు. సైన్స్ అనేది నిత్య జీవితంలో భాగమని, మనం నేర్చుకున్న శాస్త్రీయ జ్ఞానాన్ని సందర్భానుసారం వినియోగించుకోవాలని సూచించారు. భావితరం విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువ కలిగేలా సైన్స్ టీచర్ బోధన చేయాలన్నారు. స్మార్ట్ఫోన్ల ద్వారా కంప్యూటర్ల ద్వారా పొందే జ్ఞానాన్ని అభివృద్ధిపరుచుకొని శాస్త్రవేత్తలు కావాలని సూచించారు. జాతీయ సైన్సు దినోత్సవాలు జరుపుకోవడం ద్వారా ఎనలేని కృషి చేసిన శాస్త్రవేత్తల ఔన్నత్యం విద్యార్థులకు తెలుస్తుందన్నారు. పలు పాఠశాలలో "సి.వి.రామన్", సైన్స్ ఆకృతిలో మానవహారం అందర్నీ ఆకట్టుకుంది. పలు పాఠశాలలో సైన్స్ పై క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాలల కమిటీ చైర్మన్ లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాధా గోవిందస్వామి డోలోత్సవాలు పై ఆరా



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 28. మేజర్ న్యూస్:**మెలియాపుట్టి శ్రీ రాధా గోవిందస్వామి డోలోత్సవాలు భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని పాతపట్నం సీఐ సన్యాసినాయుడు, ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ అన్నారు. శనివారం రాధాస్వామి ఆలయాన్ని పరిశీలించారు. మార్చి నెల 2 నుండి రాధా గోవిందస్వామి డోలోత్సవల ప్రారంభం అవుతున్న సందర్భంగా డోలోత్సవాలు ఏ విధముగా నిర్వహిస్తారు, తదితర వివరాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారు డోలో మండపం, కామ దహనం, చక్కర తీర్థ స్నానం స్థలాలను పరిశీలించారు. ప్రతిరోజు స్వామివారిని దర్శించుకునేందుకు ఎంత మంది హాజరవుతారు, బందోబస్తు ఏర్పాట్లు పై చర్చించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్వామివారి దర్శనం ఏర్పాటు చేయాలన్నారు. అర్చకులకు సీఐ పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోకుల కృష్ణ రథో,సత్యనారాయణ రథో, ఏరుసు శ్రీనివాసరెడ్డి, అనపాన నాగిరెడ్డి, తామాడ భాస్కరరావు, శ్రీరామ్ చాణుక్య, ఉలాస రామిరెడ్డి, మణికంత, వెంకట్రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో ఘనంగా 'టైలర్స్ డే' వేడుకలు.



**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 28:**పాతపట్నం పట్టణంలోని ఆల్ ఆంధ్ర రోడ్డు జంక్షన్ వద్ద శనివారం టైలర్స్ డే (కుట్టు కళాకారుల దినోత్సవం) వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ప్రభాకరరావు టైలర్ల జెండాను ఆవిష్కరించి. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రభాకరరావు మాట్లాడుతూ, రాత్రింబవళ్లు కష్టపడి సమాజానికి అందాన్నిచ్చే టైలర్ల జీవితాల్లో చీకట్లు నిండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం టైలర్ల కష్టాలను గుర్తించాలని ఆయన కోరారు. వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న టైలర్లకు ప్రత్యేక పెన్షన్ సౌకర్యం కల్పించాలి.ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆదుకునేందుకు ప్రత్యేక హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.టైలర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖ టైలర్లు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో నల్ల నాగేశ్వరరావు, భద్రయ్య, బోడ నందేస్, అలంకార్ టైలర్, క్లాసిక్ టైలర్, యువర్ టైలర్, డీసెంట్ టైలర్, టైలర్ గురుమూర్తి, ఫ్రెండ్స్ టైలర్, విశ్వనాథం మరియు తదితర టైలర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే శిరీష ఉక్కుపాదం



**- వేసవిలో నీటి ఎద్దడి,డయేరియా నివారణపై ముందస్తు సమీక్ష.**

**పలాస, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని,పలాస నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఎమ్మెల్యే గౌతు శిరీష ముందస్తు చర్యలు చేపట్టారు.నియోజకవర్గంలో తాగునీటి సరఫరా,రోడ్ల నిర్మాణం మరియు ప్రజారోగ్యం వంటి కీలకమైన అంశాలపై సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం శనివారం పలాస లో గల తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించారు.ప్రజా సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని చాటుతూ, సమస్యలు తలెత్తక ముందే వాటిని పరిష్కరించే దిశగా అధికారులను పరుగులు పెట్టించారు.పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మరియు గ్రామీణ నీటి సరఫరా (ఆర్ డబ్ల్యు ఎస్) విభాగాల అధికారులతో ఎమ్మెల్యే శిరీష సమావేశమయ్యారు.రాబోయే ఎండాకాలంలో నియోజకవర్గంలో ఒక్క గ్రామంలో కూడా తాగునీటి సమస్య తలెత్తకూడదని ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం నీటి సరఫరా ఎలా ఉంది,ఎక్కడైనా సమస్యలు ఉన్నాయా ఉంటే తక్షణమే ఎందుకు పరిష్కరించలేదు అని అధికారులను నిలదీశారు.సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి,యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేసి,ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆమె గట్టిగా ఆదేశించారు.నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో డయేరియా ప్రబలుతోందన్న వార్తలపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు.ఇది ఆందోళన కలిగించే విషయమని,ప్రజారోగ్యం విషయంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా సహించేది లేదని హెచ్చరించారు.తక్షణమే ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి,పరిశుభ్రమైన తాగునీటిని అందించాలని,వ్యాధి వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్ ఈ జిఎస్)నిధుల ద్వారా మంజూరైన రోడ్ల పనుల పురోగతిపై కూడా ఎమ్మెల్యే సమీక్షించారు.పనులు ఎంతవరకు వచ్చాయి,ఇంకా ఎందుకు జాప్యం జరుగుతోందని ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ అధికారులను ప్రశ్నించారు.నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ,పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ డీఈ సూర్యనారాయణ,ఆర్ అండ్ బి జేఈ విక్రమ్ మరియు జగదీష్, పంచాయతీ రాజ్ డీఈ జి. రవిబాబు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అందరూ సహకరించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం మండలంలోని పట్టుపురం పంచాయతీ పరిధి మణినాగేశ్వరపురం, పట్టుపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు ఆయన చేశారు. దీనిలో భాగంగా పట్టుపురం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ పించన్లు అందజేశారు. పట్టుపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ సమావేశం వేదికగా ఏర్పాటు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశంలో 20 నెలల్లోనే సంక్షేమ పథకాలకు 55 వేల కోట్లు



ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు డ్రైనేజీ ఉండాలని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 2వేల కోట్లు తీసుకురాగా, టెక్కలి నియోజకవర్గానికి 25 కోట్లు ఇచ్చారని, అందులో భాగంగా ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు నిర్మించాలని కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. 13 సంవత్సరాల కిందట్ట గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించే ఘనత దివంగత నేత ఎర్రన్నాయుడుకు దక్కుతుందని, ఆ విషయం మీ గ్రామాల్లో ఉండే పెద్దలకు తెలుసని అన్నారు. ఇప్పటిక్ష 99 శాతం హామీలు నెరవేర్చుమని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు 2029నాటికి 18 లక్షల ఇల్లు నిర్మాణం చేయాలని లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తీసుకుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల గ్రామానికి సాకేతికత అందుబాటులోకి తెచ్చేందుకు ఆరువేల సెల్‌టవర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జలజీవన్ మిషన్ కింద నియోజకవర్గనికి రూ. 600 కోట్లు మంజూరు అయ్యాయని తొలవిడతగా రూ. 100 కోట్లు మంజూరు చేయటం ప్రజలకు ఇచ్చిన హామీలో భాగమే అన్నారు. నియోజకవర్గంలో కొండపేట, మధనగోపాల సాగర్ ఎత్తిపోతల పథకాలు వినియోగం తీసుకురావడానికి రూ. 9.40కోట్లు అవసరం ఉందని,



వాటిని పునః ప్రారంభించి ప్రతి ఎకరాకు నీరందించే విధంగా రైతులకు ప్రయోజనం చేయనున్నాదన్నారు. 2014-19 లో నిలిచిపోయిన హౌసింగ్ బిల్లులను త్వరలోనే మంజూరు చేస్తాం. స్త్రీ శక్తి విజయవంతంగా జరుగుతుంన్నందు రాష్ట్రంలో విడతలవారిగా 100 బస్సులు ప్రవేశపెట్టినున్నామని ఆయన తెలిపారు. పాడి రైతులు ఆర్థిక స్వాలంబన సాధించేవిధంగా ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని మండలంలోని మణినాగేశవపురంలో కొండాల రాజారావు చెందిన గోకులంను రూ. 2.30వేలు అంచన వ్యయంతోనిర్మించిన గోకులంను ఆయన ప్రారంభించానన్నారు. అలాగే గ్రామాల్లో కార్యకర్తలు ఒకే తాటిపై నడిచి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగవైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, పీఏసీఎస్ అద్యక్షులు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు,టెక్కలి ఆర్‌డీవో ఎన్. కృష్ణమూర్తి, డీఆర్‌డీఏ పీడీ ఎన్. కిరణ్‌కుమార్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ లవరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, తహసీల్ధార్ అప్పలరాజు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు జగన్మోహన్‌రావు, దేశం నేతలు బోయిన రమేష్, పూజారి శైలజ, దేవాది సింహాద్రమ్మ, ఏపీవో జి. హరిప్రసాద్, గ్రామానికి చెందిన చిట్టి సింహాచలం, శ్రీనివాస్, బొడ్డాపు రాంబాబు, సంతోష్, జీఎస్. బాబు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా"జాతీయ సైన్స్ దినోత్సవం"



**ఎల్ ఎన్ పేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:**లక్ష్మీ నర్సు పేట గ్రామంలో గల మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం ను లయన్స్ క్లబ్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక,సక్షం గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ మరియు మోడల్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. వక్తలు సర్.సి.వి. రామన్ జీవిత విశేషాలు మరియు సాంకేతిక శాస్త్ర రంగాల్లో రామన్ ఎఫెక్ట్ ప్రాధాన్యత గూర్చి వివరించారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థి -విద్యార్థినీలు కు సైన్స్ కు సంబంధించి క్విజ్ పరీక్షలు మరియు ప్రాజెక్టులు తయారీ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు ఎం.వి.అంబి డపి.నిర్మల లను దుశ్శాలువ మరియు జ్ఞాపిక లతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి -విద్యార్థినీలు సైన్స్ దినోత్సవం గురించి ఆంగ్లండ తెలుగు భాష ల్లో ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్,బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి, సక్షం జిల్లా కన్వీనర్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి; సంఘ సేవకులు లయన్.డా.ఎం.కె.మిశ్రో, మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంఎస్.ఓ. ఎం.వి.అంబికా, సి.ఆర్.పి.ఎస్.అచ్యుతరావు, ఉపాధ్యాయులు పి.లక్ష్మణరావు,టి.ఉపేంద్ర,పి.నిర్మల,అంగన్వాడీ టీచర్లు ఆరుద్ర, సంగీత మరియు విద్యార్థి -విద్యార్థినీలు పాల్గోన్నారు.

## వేరుశనగ దిగుబడికి యాజమాన్య పద్ధతులు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** రబీలో రైతులు సాగుచేస్తున్న వేరుశనగ పంటలో అధిక దిగుబడికి యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయశాఖ టెక్కలి ఏడీఏ కె. జగన్మోహన్‌రావు తెలిపారు. ఆయన శనివారం మండలంలోగల లఖందిడ్డి గ్రామంలో వేరుశనగ సాగు పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశెనగ పంటకు రెండవ గొప్పు పెట్టేముందు ఒక ఎకరాకి 200 కేజీల జిప్పం జల్లుకోవాలని, దీంతో అధిక దిగుబడి సాధించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, నీటి సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల సంక్షేమానికి పునాది




**పలాస, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల సంక్షేమానికి పునాది వంటిది అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. శనివారం పలాసలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలో గల నలుగురు లబ్ధిదారులకు 4,21,190 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే శిరీష చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ సీఎం చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ నిధులతో ఆదుకుంటున్నారని, ఇది అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ఒక వరం వంటిదని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రతి ఒక్క అర్హుడికి సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఇది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని మానవతా దృక్పథంతో అందించే భరోసా అని ఎమ్మెల్యే శిరీష తెలిపారు. కార్యక్రమంలో ఆయా అవార్డులు, పంచాయితీలకు చెందిన ముఖ్య నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మేనేజ్మెంట్ మీట్ లో పద్మావతి విద్యార్థుల ప్రతిభ



**నరసన్నపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు టెక్కలి ఐతం కళాశాలలో నిర్వహించిన చతుర మేనేజ్మెంట్ మీట్ లో ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ మీట్ లో ఫన్ ఇన్ఫినిటీ విభాగంలో రన్నర్స్ గా నిలిచారు. ఐతం కళాశాల మేనేజ్మెంట్ విభాగం డీన్ ప్రొఫెసర్ విష్ణుమూర్తి , పద్మావతి కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థి దశ నుండి శాస్త్రీయ వైఖరి

### అలవరచుకోవాలి విద్యార్థి దశ నుండి శాస్త్రీయ వైఖరి అలవరచుకోవాలి



**కోడూరు హైస్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు పోలాకి:** విద్యార్థి దశ నుండియే ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ వైఖరిని అలవరచుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు ప్రధానోపాధ్యాయులు జి. శాంతి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్ సి.వి.రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైన్స్ ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు, ఎమ్.శాంతి, జి.నారాయణ రావు, పి.శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు మూడ నమ్మకాలకు దూరంగా ఉంటూ సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన అద్భుత సైన్స్ ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. హత్యా? భ్రమా? అంటూ మాంత్రికుల తాంత్రిక విన్యాసాలు మీద చేసిన ప్రదర్శన మూడ నమ్మకాల ను పటాపంచలు చేసింది .గ్లోబల్ వార్మింగ్, అగ్ని ప్రమాదాల,భూకంపాల ముందస్తు హెచ్చరికల ప్రయోగాలు బుల్లి శాస్త్రవేత్తల మేధస్సుకు నిదర్శనంగా నిలిచాయి. పాఠశాల లో అంకిత భావం తో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు, ఎమ్.శాంతి, జి.నారాయణ రావు, పి.శ్రీహరి లను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు జి.మోహిని, వెంకట రమణ, నారాయణ రావు, శ్రీహరి,శాంతి,హేమలత, జగన్, బాడాన రాజు, మూల వేణుగోపాల రావు, రాజేశ్వర రావు, రఫీ, కళావతి, వసంత రావు, రాంబాబు, సూర్యకుమారి, గణేష్, రమణమ్మ,చంద్రయ్య, రాధ, ధర్మేంద్ర పాల్గొన్నారు.

## విక్టరీ లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం .



**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 28:** నేడు రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి తెలిపిన అద్భుత భారత వైజ్ఞానిక శాస్త్రవేత్త,మేధావి సర్ సి వి రామన్ ఘనతను గుర్తిస్తూ, జాతీయ వైజ్ఞానిక దినోత్సవం విక్టరీ పాఠశాలలో సందడిగా జరిగింది. రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ శంకర నారాయణ, డైరెక్టర్ తారకేశ్వర రావు నివాళులు అర్పించి కార్యక్రమం ప్రారంభించారు. ఏ వో శ్రీనివాస్ పర్యవేక్షణ లో విద్యార్థులు పలు ఆసక్తి దాయక సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్లాస్టిక్ వాడకం కేన్సర్ కారకమని, పంచ భూతాలను కలుషితం చేస్తే మనిషి మనుగడ కష్టమని, వెయ్యింతలు పెరిగిన విజ్ఞానం మనిషి మనుగడకు ఉపయోగపడాలని, ×ా× ఓ మాయ ప్రపంచం అని, దాని వలలో పడరాదని, మనిషి మేధస్సే ఎప్పటికీ గొప్పని విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా తెలిపారు. ఏ పరికరాలు లేని రోజుల్లో భారతీయ విజ్ఞానం ప్రపంచానికి ఆదర్శం అయిందని,సి వి రామన్ స్ఫూర్తి తో ప్రతి తరంలో శాస్త్రవేత్తలు పుట్టాలని డైరెక్టర్ అప్పారావు గారు తెలిపారు. ఇందులో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొట్లాటలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు





**నందిగాం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** నందిగామ మండలం దిమ్మిడి జోల గ్రామంలో శనివారం మధ్యాహ్నం కొట్లాట జరిగింది. ఈ కొట్లాటలో సలానా మన్మధరావు (65 సశీ) మరియు అతని భార్య ఫలానా రూపవతి (61సం) తీవ్రంగా అదే గ్రామానికి చెందిన గొర్రె వాసుదేవరావు, భార్య పార్వతి చేతిలో గాయపడ్డారు.. హుటాహుటిన గాయపడిన మన్మధరావు మరియు రూపావతికి టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మన్మధరావు కు గాయాలు తీవ్రంగా తగలడం వల్ల శ్రీకాకుళం రిమ్స్ కి రిఫర్ చేశారు. నందిగాం ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## అమరజ్యోతిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### - చిన్నారుల మేధస్సుకు నిదర్శనం

### - అలరించిన 80 వైజ్ఞానిక ప్రదర్శనలు.



**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 28:** సమాజంలోని అజ్ఞానపు చీకటిని పారద్రోలి, విజ్ఞాన వెలుగులను నింపే శక్తి కేవలం సైన్స్‌కు మాత్రమే ఉందని అమరజ్యోతి ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక మండల కేంద్రంలోని అమరజ్యోతి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ తిరుమల్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి మహానుభావుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన సుమారు 80 ప్రాజెక్టులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నారులు తమ ప్రదర్శనల ద్వారా పర్యావరణ పరిరక్షణ, సౌర శక్తి వినియోగం, రోబోటిక్స్ మరియు వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై చూపిన ప్రతిభను చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంఈఓ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సైన్స్ అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాదని, అది మన నిత్య జీవితంలో ఒక భాగమని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ గతిని మార్చగలరని ఆకాంక్షించారు. ప్రతి విషయాన్ని తర్కంతో ఆలోచించాలని, కొత్త విషయాలను కనుగొనాలనే జిజ్ఞాసను పెంచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో దోహదపడతాయని ఎంఈఓ తిరుమల్ రావు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను, వారికి వెన్నంటి ఉండి ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు తాము చేసిన ప్రయోగాలను వివరిస్తుంటే సందర్శకులు ఆసక్తిగా తిలకించి వారిని ప్రోత్సహించారు.






## ముందస్తుగా ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 28:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా,01/03/2026 ఆదివారం సెలవుదినం కావడంతో ముందస్తుగా అనగా 28/02/2026 శనివారం పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశానుసారం నియోజకవర్గ కేంద్రంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ త్రినాథ్ , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పైల బాబ్జి, శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ ఆలయ చైర్మన్ అక్కంద్ర సన్యాసి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు,పంచాయితీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సమయానికి చేరేలా చర్యలు తీసుకుంటూ ప్రజల పక్షాన కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు.

# గడ్డి వాము దగ్ధం



**నందిగాం: ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** :మండలం కొత్త అగ్రహారం గ్రామానికి చెందిన బంగారు హేమసుందర్ తాలూకా రెండెకరాల గడ్డి వాము శుక్రవారం ప్రమాద వశాత్తు కాలి బూడిదయ్యింది. పశువుల మేతకు గ్రామంలో ఉన్న రామకృష్ణ మందిరంకి సమీపంలో గడ్డిని భద్రపరుచుకోగా ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాదానికి కారణం తెలియరాలేదు.

# పింఛన్లతో నిరుపేదలకు ఆర్థిక భద్రత



**సారవకోట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** సారవకోట మండలం పరిధిలో "పేదల సేవలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ" కార్యక్రమంలో పాల్గొన్న సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ శనివారం నాడు సారవకోట మండలం పరిధిలో గుమ్మపాడు, అక్కివలస, భద్రి, గోపాలపురం చీడిపూడి తదితర గ్రామాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా కత్తిరి మాట్లాడుతూ సమాజంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు ఇతర బలహీన వర్గాల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం పింఛన్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పింఛన్ రూపంలో అందిస్తున్న ఆర్థిక సహాయం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చి, వారి దైనందిన అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవడం, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం మరియు సంక్షేమ పథకాలను చేరవేయడం కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఎల్లప్పుడూ కృషి చేస్తారని మండల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు అభిమానులు, అధికారులు , ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముందుగా పెన్షన్ పంపిణీ



**నందిగాం: ఫిబ్రవరి 28: మేజర్ న్యూస్** :ఎన్.టీ. ర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒక్కరోజు ముందుగానే జరగడంతో పెన్షన్ దారుల కలలో ఆనందం కనిపిస్తుందని . నీటి సంఘం అధ్యక్షులు కమిటీ విశ్వనాథం అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీని కణితివూరు గ్రామపంచాయతీలో పంపిణీ కార్య క్రమం జ రిగింది. ఈ కార్యక్రమంలో నీటిసంఘము అధ్యక్షులు కవిటి విశ్వనాథం అలానే నీటిసంఘము అన్నెపు జనార్ధన . రోనంకి భాస్కరరావు టీడీపీనాయకులు,పంచాయతీ అధికారుల చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు

# పాస్‌పోర్టు సహా ముఖ్య పత్రాలు పోగొట్టు దొరికితే అప్పగించండి



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 28**:మండల పరిధిలో ఎస్.రాయవరం గ్రామానికి చెందిన నక్కన బోయిన వీర వరహానాగేశ్వరరావు తనకు చెందిన ముఖ్యమైన పత్రాలు పోగొట్టుకున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా చోడపల్లిలోని హనీ గ్రూప్ ఫ్లాట్స్‌లో నివసిస్తున్న ఆయన, ఈ నెల 18న చోడపల్లి నుంచి అచ్యుతాపురం జెరాక్స్ పనిమీద వెళ్తుండగా మధ్య మార్గంలో పత్రాలు పడిపోయినట్లు పేర్కొన్నారు. పోగొట్టుకున్న పత్రాలలో పాస్‌పోర్ట్, ఆధార్ కార్డు మరియు ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్లు ఉన్నాయని చెప్పారు. చోడపల్లి--అచ్యుతాపురం మార్గంలో ఎవరికైనా ఈ పత్రాలు దొరికినట్లయితే వెంటనే సమాచారం అందించాలని కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9866626200 ఈ సమాచారాన్ని ఎక్కువ మందికి చేరేలా పంచి, ఒక కుటుంబానికి కీలకమైన పత్రాలు తిరిగి అందేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్ లేఔట్‌కు సీసీ రోడ్డు కాలనీల్లో మట్టి చెరువులు

## ఎర్రవరం గ్రామంలో నిధుల వినియోగంపై వివాదం



**అచ్యుతాపురం, 28 మేజర్ న్యూస్ :** అచ్యుతాపురం మండలం పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ప్రభుత్వ నిధుల వినియోగంపై తీవ్ర చర్చ జరుగుతోంది. గ్రామంలోని పలు కాలనీలు వర్షం పడితే పూర్తిగా మట్టి చెరువుల్లా మారుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీల్లో రోడ్లు దెబ్బతిన్న కారణంగా



చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావడమే కష్టమైందని, నీరు నిల్వ ఉండటంతో అత్యవసర సేవలు కూడా చేరలేని పరిస్థితి నెలకొన్నదని వారు చెబుతున్నారు. డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం సమస్యను మరింత తీవ్రమవం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామంలోని ఒక ప్రైవేట్ లేఔట్‌కు సీసీ రోడ్డు వేయడం వివాదాస్పదమైంది. ప్రజా అవసరాలను పక్కనబెట్టి ప్రైవేట్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తులు ముందుగా కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించాలని, శాశ్వత డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, నిధుల వినియోగంపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు. గ్రామాభివృద్ధి అంటే అందరికీ సమాన న్యాయం జరగాలని, ప్రజా నిధులు ప్రజల సమస్యల పరిష్కారానికే వినియోగించాలనే డిమాండ్ ఎర్రవరం గ్రామంలో మరింత బలపడుతోంది.

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్



**దేవరాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా కింద కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తుందని కూటమి నాయకులు అన్నారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం ఉదయం నుంచి వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి కూటమి నాయకులు లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, పంచాయతీ వార్డు మెంబర్లు తామరపల్లి కళావతి, కొల్లి ఈశ్వరరావు, నీటి సంఘం ఉయ్యాల చింతగడ్డ చైర్మన్ గుల్లిపల్లి మురళీకృష్ణ, ఎంపీపీ స్కూల్ చైర్మన్ వంజంగి సూర్యనారాయణ, అల్లు అబద్దం, జామి చిన్నం నాయుడు,తామరపల్లి సన్యాసిరావు, సబ్బవరపు మాలిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు



**దేవరాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కూమిరెడ్డి చిన్నమ్ములు టీ దుకాణం నుంచి బంగారమ్మ పాలెం వెళ్లే దారి ఆంజనేయస్వామి విగ్రహం వరకు రూ.20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుల్లిపల్లి మురళీకృష్ణ, కొల్లి ఈశ్వరరావు, సిమ్మ అప్పన్న, అల్లు అబద్దం, గవిరెడ్డి దేముడు నాయుడు (సింహ), బండారు అప్పలనాయుడు, సబ్బవరపు శంకర్, జామి చిన్నం నాయుడు, సబ్బవరపు మాలిబాబు, అల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి



**దేవరాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ఇంటి పన్నుల వసూళ్ల విషయంలో పంచాయతీ కార్యదర్శులు వేగం పెంచాలని మండల ప్రత్యేక అధికారిని ఎస్. మంజులవాణి అన్నారు. శనివారం దేవరాపల్లి పంచాయతీకి సంబంధించి ఇంటి పన్నుల వసూళ్ల విషయంలో జాప్యం జరుగుతుందని గుర్తించారు. సచివాలయంలో పంచాయతీ రికార్డులను పరిశీలించి హైస్కూల్ వద్ద కాయగూరలు మార్కెట్ బజార్ కి సంబంధించి వేలం పాడిన వేలందారుడు డిసెంబర్ నెలాఖరునాటికి పాడిన పాట సొమ్ము కట్టాల్సి ఉండగా, నేటి వరకు ఎందుకు కట్టించుకోలేదని, కొన్ని ప్రైవేట్ స్కూల్స్, షాపులు, నుండి వసూళ్లు చేయాల్సిన సొమ్ము ఇంతవరకు ఎందుకు జమ కాలేదని ఇంచార్జ్ ఈవో బి. అనంత ఉమాదేవిని ప్రశ్నించారు. త్వరలోనే వారి వద్ద నుండి పన్నుల వసూళ్లు చేసి, ఇంటి పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని ఆమెకు సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి మంజులవాణి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటి పన్ను ప్రతి ఒక్కరు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆమె అన్నారు. ఆమె వెంట ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు, మండల స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ విపివి త్రినాథ్ ఉన్నారు.

# పంచాయతీ ఆమోదం లేకుండానే రోడ్లు నిర్మాణం



**దేవరాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్** :మండలంలోని ఎం.అలమండ గ్రామంలో పంచాయతీ తీర్మానం, కార్యదర్శి ఆమోదం లేకుండానే అడ్డగోలుగా ఇష్టానుసారంగా సిసి రోడ్లులు నిర్మాణ పనులు చేపట్టడం విడ్డూరంగా ఉందని గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సిరపరపు గంగాధరరావు (అబ్బి) ఆరోపించారు. గ్రామంలో శనివారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పోతుల జానకమ్మ కళ్ళం వరకు సిసి రోడ్డు, దండు అచ్యుతరావు ఇంటి వద్ద నుంచి దోగ్గ ఎర్నినాయుడు కళ్ళం వద్ద వరకు సిసి రోడ్డుల నిర్మాణ పనులు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని అబ్బి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయితీ పాలకవర్గం ఎక్కడైనా, ఎప్పుడైనా తీర్మానం చేసిందో లేదో అన్న విషయంపై ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి నుంచి ఆర్టిఐ ద్వారా నివేదిక తీసుకోవడం జరిగిందని, ఎక్కడా ఎటువంటి పంచాయతీ అనుమతులు ఇచ్చినట్టు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ అడ్డగోలు పనులపై హైకోర్టును ఆశ్రయించి త్వరలోనే తగు గుణపాఠం చెప్పనున్నామని ఆయన స్థానిక నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి అప్పలరాజును ప్రశ్నించగా గతంలో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పనులు గుర్తింపు కోసం గ్రామ సభ నిర్వహించడం జరిగింది తప్ప ప్రస్తుతం ఏ పనులు చేపట్టడానికి పంచాయతీ పాలకవర్గం తీర్మానం ఇవ్వడం జరగలేదని ఆయన స్పష్టంచేశారన్నారు.

# జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు.

**గొలుగొండ పిబ్రవరి 28:**మేజర్ న్యుస్అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జోగుంపేట ఉన్నత పాఠశాలలో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులంతా సివి రామన్ గారి చిత్రపటానికి పుష్పాంజలతో నివాళులు అర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులను ఉపాధ్యాయులను మరియు విద్యార్థుల



తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన వీజూా 2 అయిన +.కృష్ణ ప్రసాద్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి, సాంకేతిక విజ్ఞానం పెరుగుతుందని అభివర్ణించడం జరిగింది.అదేవిధంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను, వ్యాసరచన పోటీలను, సైన్స్ పాఠ్యాంశాలకు సంబంధించిన రంగవల్లుల పోటీ, ఫుడ్ ఫెస్ట్ పోటీలను నిర్వహించడం జరిగింది..అనంతరం విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినా వి. నాగభూషణం మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు అత్యద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. విద్యార్థులు నిరంతరం సృజనాత్మకంగా ఆలోచించడానికి కావలసిన ఏర్పాట్లన్ని పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేస్తూ సైన్స్ ఉపాధ్యాయులందరని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఐ ా వరప్రసాద్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులైన డి ఎస్ వరప్రసాద్ ,బి సుబ్బారావు , జీఎ రమణ గారు, కె.నారాయణరావు మిగతా ఉపాధ్యాయ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది..

# దూపుతురులో సిసి రోడ్లకు శంకుస్థాపన



**అచ్చుతాపురం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** : మండలంలో దుప్పుతురు గ్రామంలో దుప్పుతూరులో శెట్టి నందికేష్ తండ్రి దేవుడు ఇంటి వద్ద నుండి ప్రగడ ప్రసాద్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి పది లక్షలతో శంకుస్థాపన చేసామని ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రగడ రాజు చేతుల మీదగా గ్రామ పెద్దలు అందరు కలిసి కొబ్బరికాయ కొట్టారు వారు వీధికి వెళ్లే మార్గంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు యలమంచిలి నియోజకవర్గం కూటమి నాయకులు ఆశీస్సులు ఆదేశాలు తో అచ్చుతాపురం మండలం దుప్పుతురు పంచాయతీ లో సెట్టి వారి వీధికి వెళ్ళు మార్గం లో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇంకా కొన్ని రోడ్లకు సుమారు 10 లక్షలు రూపాయలు నిధులు తో సిమెంట్ రోడ్డు పని ప్రారంభించడంజరిగింది. అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశం సెట్టి శంకర్రావు డి. ఈశ్వర్ రావు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి వి నాయుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, ప్రగడ చిన్న నాగేశ్వరరావు, డి. కాసుబాబు, డి. తాతఅబ్బాయి, ఎస్. మాజీ బ్యాంక్ చైర్మన్ నాగేశ్వరరావు, ఎన్ నాగేశ్వరరావు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దూపుతురులో సిసి రోడ్లకు శంకుస్థాపన



**అచ్చుతాపురం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** :మండలంలో దుప్పుతురు గ్రామంలో దుప్పుతూరులో శెట్టి నందికేష్ తండ్రి దేవుడు ఇంటి వద్ద నుండి ప్రగడ ప్రసాద్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి పది లక్షలతో శంకుస్థాపన చేసామని ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రగడ రాజు చేతుల మీదగా గ్రామ పెద్దలు అందరు కలిసి కొబ్బరికాయ కొట్టారు వారు వీధికి వెళ్లే మార్గంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు యలమంచిలి నియోజకవర్గం కూటమి నాయకులు ఆశీస్సులు ఆదేశాలు తో అచ్చుతాపురం మండలం దుప్పుతురు పంచాయతీ లో సెట్టి వారి వీధికి వెళ్ళు మార్గం లో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇంకా కొన్ని రోడ్లకు సుమారు 10 లక్షలు రూపాయలు నిధులు తో సిమెంట్ రోడ్డు పని ప్రారంభించడంజరిగింది. అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశం సెట్టి శంకర్రావు డి. ఈశ్వర్ రావు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి వి నాయుడు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, ప్రగడ చిన్న నాగేశ్వరరావు, డి. కాసుబాబు, డి. తాతఅబ్బాయి, ఎస్. మాజీ బ్యాంక్ చైర్మన్ నాగేశ్వరరావు, ఎన్ నాగేశ్వరరావు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెగ్యులర్ ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన ఈశ్వరరావు



దేవరాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ : మండలానికి ఎట్టకేలకు రెగ్యులర్ మండల విద్యాశాఖ అధికారిని నియమించారు. ఈ మేరకు అనంతగిరి మండలం పినకోట గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ (పి హెచ్ ఎం)లో పనిచేస్తున్న వి.వి ఈశ్వరరావు శనివారం నూతన మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎఫ్ ఏ సి గా పనిచేస్తున్న సిహెచ్ ఉమా నుంచి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో మండల విద్యాశాఖను అభివృద్ధి పథంలో నడిపిస్తానని రానున్న పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఈశ్వరరావును మండల ఉపాధ్యాయ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నౌడు అప్పారావు, సుభాష్, దొర, కొటాన రాంబాబు, చిరికి సింహాచలం నాయుడు, శ్రీను తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలి



**నర్సీపట్నం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్** :నర్సీపట్నం శ్రీ చైతన్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశాఖపట్నం డిస్ట్రిక్ట్ లైన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ అధికారి గోపాలరావు జ్యోతి ప్రజ్వలనం చేసి సివి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు రిటైర్డ్ జీవశాస్త్ర ఉపాధ్యాయులు చిటికెల ఆనందరావు మరియు కోటవురట్ల ఎస్ఐ ఎస్. రమేష్ సభలో మాట్లాడుతూ భారతీయ శాస్త్రజ్ఞుల గొప్పతనాన్ని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ చిటికెల శ్రీను కాంతి పాఠ్యాంశానికి సంబంధించిన రామన్ ఫలితం గురించి వివరించారు. విద్యార్థులచే ఏర్పరిచిన సైన్స్ ఎక్స్పో-2026ను ముఖ్యఅతిథి ప్రారంభించి స్టాల్స్ ను సందర్శించారు. విద్యార్థులు తయారు చేసిన శాస్త్రీయ వ్యవసాయం, పేదవాని ఫ్రిజ్, పర్యావరణ కాలుష్య నిర్మూలన, ఓజోన్ ఫలితం, ముఖ్యంగా సోలార్ సిస్టం మొదలగు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు సంస్థ ఏజిఎం సురేష్, ప్రాంతీయ సంచాలకులు ఆర్ ఐ గోపీనాథ్, జోనల్ ఎగ్జిక్యూటివ్ అకాడమిక్ కోఆర్డినేటర్ లెంక రాజేష్, కోఆర్డినేటర్ పట్నాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన ప్రదర్శనలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వానపల్లి నాగేశ్వరరావు, ఇన్చార్జులు గోవిందరావు, మైథిలి, ప్రమీల, ఏవో నాయుడు, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్వరలో రూ. 185 కోట్లతో సమగ్ర మంచినీటి పథకం పనులు



**- వేసవికి ముందే మంచినీటి కి చర్యలు... - సీఎం, స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ పద్మావతి**

**నర్సీపట్నం ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** శనివారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ చింతకాయల పద్మావతి మీడియాతో మాట్లాడారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకున్నందుకు కమిషనర్‌కు, సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. అలాగే పట్టణంలో 150 ఎలక్ట్రికల్ పోల్స్ వేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ ప్రజలకు శుభవార్త తెలుపుతూ, రూ. 185 కోట్లతో సమగ్ర మంచినీటి పథకం పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఆమె వెల్లడించారు. వీఎంఆర్డీఏ (ఎవీ=ణూా) నుంచి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ. 8 కోట్లు మంజూరు చేశారని, కొద్ది రోజుల్లోనే ఈ పనులకు టెండర్లు పిలిచి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కోనేటి రామకృష్ణ చేసిన వ్యాఖ్యలకు పద్మావతి గారు బదులిచ్చారు. గత ప్రభుత్వం రూ. 6 కోట్లతో మెయిన్ రోడ్డు వేసి అభివృద్ధి చేశామని చెబుతోందని, కానీ ఆ రోడ్డు వేసిన కాంట్రాక్టర్లు బిల్లుల కోసం ఇంకా తిరుగుతూనే ఉన్నారని ఆమె విమర్శించారు. గత సీఎం రాష్ట్రవ్యాప్తంగా రూ. 16 కోట్లు ఇస్తానని బటన్ నొక్కి నిధులు విడుదల చేయలేదని, ఆ భారం ఇప్పుడు మున్సిపాలిటీపై పడిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కేవలం 20 నెలల వ్యవధిలోనే మొత్తం రూ. 32 కోట్ల రూపాయలను అందించారని ఆమె స్పష్టం చేశారు.

# సెజ్‌లో మరో మెగా పెట్టుబడి

# మంత్రి లోకేష్ ‘బ్లూ జెట్’కు శంకుస్థాపన

**- రూ.2,300 కోట్లతో ఫార్మా యూనిట్.**

**-1,750 మందికి ఉపాధి...**

**- మంత్రి నారా లోకేష్ పర్యటనతో పరిశ్రమల రంగానికి నూతన ఊపు**



**అచ్యుతాపురం,ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:** అచ్యుతాపురం అంతర్జాతీయ పరిశ్రమల కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రత్యేక ఆర్థిక మండలి సెజ్ ఎస్ఈజెడ్ సీతపాలెం సమీపం మరో భారీ పరిశ్రమకు శ్రీకారం



చుట్టారు. రూ. 2,300 కోట్ల పెట్టుబడితో స్థాపించనున్న ‘బ్లూ జెట్’ ఫార్మా యూనిట్‌కు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం ప్రాంతీయ పారిశ్రామిక అభివృద్ధికి నూతన దిశగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం అనుకూలంగా మారిందని, పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతులే పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 1,750 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది. ఆధునిక సాంకేతికతతో ఫార్మా ఉత్పత్తులను తయారు చేయనున్న ఈ యూనిట్ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రూపుదిద్దుకోనుంది. రాంబిల్లి మండలంలో 102.48 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఎకరానికి రూ. 40 లక్షల చొప్పున భూమి కేటాయింపు జరిగినట్లు సమాచారం. ప్రాజెక్టు నిర్మాణ పనులు దశలవారీగా సాగి 2028-29 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయిలో ఉత్పత్తి ప్రారంభం కానున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. స్థానికులకు ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.




ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు భారీ బందోబస్తు నిర్వహించారు. సెజ్‌లో వరుసగా వస్తున్న పెట్టుబడులు ఉత్తరాంధ్ర పారిశ్రామికాభివృద్ధికి బలాన్నిస్తున్నాయి. ‘బ్లూ జెట్’ ప్రాజెక్టు అమలులోకి వస్తే ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మంత్రి కొల్లి రవీంద్ర,ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు, రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ, జిల్లా కలెక్టర్, పీలా గోవింద్ సత్యనారాయణ, బుద్ధ నాగజగదీశ్వరరావు బ్లూ జెట్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మెడికల్ మాఫియాని అరికట్టాలి

**అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** ప్రజలను నిట్ట నిలువునా దోపిడీ చేస్తున్న డ్రగ్స్ అండ్ మెడికల్ మాఫియాను అరికట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన జరిపి అనకాపల్లి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ కమిషన్ అధికారి కార్యాలయానికి వినతిపత్రం సీపీఐ నాయకులు శనివారం అందజేసారు. ఈ సందర్భంగా సీపీఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి తాకాసి వెంకటేశ్వరరావు, వై ఎన్ భద్రం, కొమ్మనాపల్లి వెంకటరమణ, ముక్కామల చిన్ని తదితరులు మాట్లాడుతూ ఈ దేశంలో, రాష్ట్రంలో నాణ్యత లేని నకిలీ మందులు, తయారుచేసి డ్రగ్స్ మాఫియా ప్రజల ప్రాణాలను తీస్తున్నా మాఫియాతో కుమ్మక్కైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ చర్యలు చేపట్టలేదని వారు విమర్శించారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫార్మా కంపెనీలు వారు తయారు చేస్తున్న నాణ్యతలేని నకిలీ మందులు విచ్చలవిడిగా మార్కెట్లో అమ్ముడు అవుతున్నా, వాటిని నియంత్రించడంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అద్దెకు తీసుకున్న ఫార్మా సర్టిఫికెట్ లతో ఏమాత్రం పరిజ్ఞానం లేని చిన్న పిల్లల చేత మందులు అమ్మకాలు సాగిస్తున్నారని, ఇవి తెలిసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కొంతమంది డాక్టర్లు తమ క్లినిక్ లోను, ఆసుపత్రిలోనూ వారే చౌకగా దొరికే జనరిక్ మందులను ఎక్కువ ధరలకు అమ్మి రోగులను దోచుకుంటున్నారని ఆరోపించారు. మరోపక్క అనుమతి లేని, తగిన పరికరాలు గాని, సౌకర్యాలు గాని లేని మెడికల్ ల్యాబులు విచ్చలవిడిగా తెరుస్తున్నా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు అన్నారు. నెలవారి




మామూళ్లకు అలవాటు పడిన అధికారులు, ల్యాబ్ లతోను, మందుల షాపులు యజమానులతోనూ కుమ్మక్కయి మాఫియాగా మారి ప్రజలని దోచేస్తున్నారని, దీనిని అరకట్టుకుంటే సిపిఐ పేద ప్రజల తరఫున ఆందోళన చేపడుతుందన్నారు. ప్రభుత్వం రంగంలోనే మెడికల్ కాలేజీలను నిర్మించాలని, పి పి పి విధానంలో మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఆందోళన తధ్యమన్నారు.

## రూ. 4.06 లక్షల ఆర్థిక సాయం అందజేసిన ఎస్పీ



**అనకాపల్లి, ఫిబ్రవరి 28,మేజర్ న్యూస్:** పోలీస్ శాఖలో నాలుగు దశాబ్దాల పాటు విశేష సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డుకు తోటి సిబ్బంది అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో, కమ్యూనికేషన్ విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వహించి ఇటీవల రిటైర్ అయిన ఉప్పలపు రాజారావుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం తన కార్యాలయంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.?అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని హోంగార్డులు తమ ఒకరోజు డ్యూటీ అలవెన్స్‌ను స్వచ్ఛందంగా విరాళంగా సేకరించారు. ఇలా సేకరించిన రూ. 4,06,410/- విలువైన చెక్కును ఎస్పీ తన కార్యాలయంలో శనివారం రాజారావుకు అందజేసి, ఆయన విశ్రాంత జీవనం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజారావు తన విధులను ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వహించారు. పదవీ విరమణ పొందిన సహోద్యోగికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో తోటి హోంగార్డులు చూపిన చొరవ, వారి సేవా స్ఫూర్తి అభినందనీయం” అని కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలన అధికారి సి. హెచ్. తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చింతలపాలెంలోఎన్టీఆర్ భరోసా

# సామాజిక పెన్షన్ పంపిణి.



**అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామకృష్ణ(రాంకీ), మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావుల సూచనల మేరకు కశింకోట మండలం చింతలపాలెం గ్రామంలోఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణి కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. సచివాలయం సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటల నుండి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తూ పేన్షన్ దారులతో మాట్లాడుతూ ఫిన్షన్ టైం ప్రకారం ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా అడగగా పెన్షన్ దారులు పెన్షన్ ఇంటికి తెచ్చిస్తున్నారని, కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం మన ప్రభుత్వాన్ని అని ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు కర్రి దురుగునాయుడు, మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకునాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ అనాల తాతీలునాయుడు, మండల తెలుగు రైతు సెక్రటరీ కోన రమణ, మండల ఎస్సి సెల్ కార్యదర్శి తెరపల్లి శీను, బూత్ ఇంచార్జ్ కాపుశెట్టి శివ, కోన అబ్బాయి నాయుడు, అధికారి అప్పలస్వామినాయుడు, కోన గోవింద, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.